# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

మంగళవారము, మార్చి 18, 2003

11వ శా. స. X స. వాల్యూం -- IV నంబరు --3

శక సంవత్సరము - 1924, ఫాల్గుణం - 27

**TUESDAY, THE 18th MARCH, 2003**

**11 L.A. X S. VOL-- IV No. - 3**

27 - PHALGUN , 1924 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**

**PUBLIC GARDENS**

**HYDERABAD**

**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

# ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | శ్రీ ఎస్. వెంకటేష్ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( పదవ సమావేశము )
## మంగళవారము, మార్చి 18, 2003
## సభ ఉ. గం. 8.30 ని.లకు సమావేశమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )

----------

### విషయ సూచిక

1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ

6. సభా సమక్షంలో ఉంచిన పత్రము

7. 2003-04 సం.నకు గాను వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్)

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. XXXI (31) – పంచాయత్‌రాజ్

అభ్యర్థన నెం. XXXII (32) – గ్రామీణాభివృద్ధి

అభ్యర్థన నెం. XVII (17) – మునిసిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి

(ప్రతిపాదించబడినవి)

8. సంతాప ప్రతిపాదన

ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ రాజా సాగి కృష్ణమూర్తి రాజుగారి మృతిపట్ల

9. స్పెషల్ మెన్షన్

10. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు

1. ప్రైవేటు వైద్య, దంతవైద్య కళాశాలలను ఏర్పాటు చేయడం గురించి
2. జాతీయ జల అభివృద్ధి ఏజన్సీ యొక్క ద్వీపకల్ప నదులకు చెందిన కృష్ణా-శ్రీశైలం, పెన్నారు అనుసంధాన ప్రాజెక్టు తుదిగా గంగా అనుసంధానంగా రూపొందే సాధ్యాసాధ్యాల నివేదికలపై ప్రభుత్వం తీసుకున్న చర్య గురించి

11. హోం శాఖామంత్రి స్టేట్‌మెంట్

రామజన్మభూమి సమస్యపై అనంతపురం మరియు కడప పట్టణాలలోనూ మరియు కర్నూలు నగరంలోను విహెచ్‌పి నిర్వహింపదలచిన బహిరంగ సభలకు అనుమతులను రద్దు చేయడం గురించి

-------

## సభా కార్యక్రమము

( సభ ప్రారంభం కాగానే కాంగ్రెస్, బి.జె.పి, ఎం.ఐ.ఎం., సి.పి.ఐ (ఎం) పార్టీలకు చెందిన సభ్యులు లేచి నిలబడి వారి వారి అడ్జర్న్‌మెంట్ మోషన్ నోటీసులను చర్చకు అనుమతించాలని కోరసాగారు.)

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి(మలక్‌పేట): అధ్యక్షా, రైతులకు ఇన్స్యూరెన్స్ ప్రిమియం చెల్లించాలి. రైతులు చాలా కష్టాలలో ఉన్నారు. పంటలు నష్టపోయారు కాబట్టి వారికి ప్రిమియం చెల్లించాలి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఇన్స్యూరెన్స్ స్కీముకు ప్రిమియం చెల్లించాలి. రైతులను ఆదుకోవాలి. వెంటనే చెయ్యాలి. రాష్ట్రంలో రైతులకు ఇన్స్యూరెన్స్ పథకం పెట్టింది మేము. రైతలకు క్రెడిట్ కార్డ్స్ ఇచ్చింది మేము. రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే చెయ్యాలి. రైతులను ఆదుకోవలసిన అవసరం ఉంది. ఆదుకోవాలి.

శ్రీ ఎన్. దివాకర రావు(లక్సెట్టిపేట): మేడమ్, ఢిల్లీలో ఎ.పి భవన్ మీద దాడి చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెడ్డపేరు. దాని గురించి మేము ప్రస్తావిస్తే, వారు మరొకటి పెట్టారు.

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి(నగరం): పబ్లిక్ సర్వీస్ కమిషన్ మీద యూత్ కాంగ్రెస్ వారు దాడి చేసినప్పుడు ఏమయింది?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: రైతులు ఇబ్బంది పడుతున్నారు . ఆదుకోవాలి. రైతులకు ప్రీమియం చెల్లించాలి.

శ్రీ ఎం. ధర్మారావు(హన్మకొండ): కరవు కాటకాలతో నష్టపడే రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలి. ప్రీమియం చెల్లించాలి.

శ్రీ ఎన్. దివాకర రావు: వేలాది ఎకరాలలో నష్టపోయినా, పంట నష్టం చెల్లించలేదు. ఇంతకు ముందు వారెందుకు అడగలేదు? ఇప్పుడే ఎందుకు అడుగుతున్నారు? మిత్రపక్షంగా ఏం ఆలోచించారు? ప్రభుత్వాన్ని వ్యతిరేకించండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: ఇన్స్యూరెన్స్ స్కీము తెచ్చింది మేము. క్రెడిట్ కార్డ్స్ రైతులకు పెట్టింది మేము.

MADAM SPEAKER: I have received certain Adjournment Motions today. First one given notice of by Dr. Y.S. Rajasekhara Reddy and others regarding attack on Andhra Bhavan New Delhi by Bajrang Dal workers on 17-03-2003, second one given notice of by Sri N. Indrasena Reddy and others regarding implementation of crop insurance scheme in the state, third one given notice of by Sri Akbaruddin Owaisi and others regarding failure to ban the entry of Togadia in A.P. to conduct public meetings at Ananthapur, Cuddapah and Kurnool leading to threat to the secularism, communal harmony and law and order in the State and fourth one given notice of by Sri Nomula Narasimhaiah and another regarding attack on Andhra Bhavan, New Delhi by Bajarang Dal workers have been disallowed.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: కరవులో రైతులు ఇబ్బంది పడుతున్నారు. ప్రీమియం చెల్లించాలి. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఇన్స్యూరెన్స్ స్కీము ప్రీమియం కట్టవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది.

మిస్టర్ స్పీకర్: నోటీసు ఇవ్వండి. ఎలవ్ చేస్తాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: వెంటనే ప్రీమియం చెల్లించవలసిన అవసరం ఉంది. చెల్లించాలి. పంటల బీమా పథకాన్ని ప్రవేశపెట్టింది బి.జె.పి ప్రభుత్వమే. చెల్లించవలసిన ప్రీమియం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలేదు. వెంటనే చెల్లించి రైతులను ఆదుకోవలసిన అవసరం ఉంది.

శ్రీ ఎన్. దివాకర రావు: రాష్ట్రానికి సంబంధించిన ఎ.పి. భవన్ మీద దాడి చేశారు. దాని మీద చర్చ కావాలి. దాని విషయం పక్కకు పెట్టి, వేరే చెబుతున్నారు. బజరంగ్‌దళ్ వారు ఆ రకంగా దౌర్జన్యం చేసి, ధ్వంసం చేసి, నష్టపరిస్తే, దాని మీద చర్చ లేకపోతే ఎట్లా?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః పంటల భీమా పథకం ప్రవేశపెట్టడం జరిగింది. వెంటనే రైతులకు చెల్లించాలి. ఆదుకోవాలి.

మేడమ్ స్పీకర్ః నోటీసివ్వండి. ఎలవ్ చేస్తాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః రైతుల గురించి కాంగ్రెస్‌కు పట్టదు. రైతులను ఆదుకోవాలి.

శ్రీ ఎన్. దివాకర రావుః ప్రజాప్రతినిధులను కొట్టారు. ఎ.పి భవన్ ధ్వంసం చేశారు.

శ్రీ ఎం. ధర్మారావుః రైతులను ఆదుకోవాలి. ప్రీమియం చెల్లించాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః రైతుల గురించి కాంగ్రెస్‌కు పట్టదు. రైతులను ఆదుకోవాలి. పూర్తిగా చెయ్యాలి. నామినల్‌గా కాదు.

శ్రీ ఎన్. దివాకర రావుః ఎ.పి రాష్ట్ర ప్రజాప్రతినిధులం మనం అంతా. స్పీకర్ మేడమ్, మనకు సంబంధించిన ఎ.పి భవన్ మీద దాడి జరిగింది. ప్రజాప్రతినిధుల మీద దాడి జరిగింది. దాని గురించి కావాలి.

శ్రీ డి. నాగేందర్(ఆసెఫ్‌నగర్)ః రాష్ట్రంలో రక్షణ లేదు. ఢిల్లీలో కూడా లేదు.

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం)ః ఎ.పి భవన్ దాడి గురించి చెప్పాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః ప్రిమియం వెంటనే చెల్లించాలి.

శ్రీ ఎన్. దివాకర రావుః రైతుల గురించి ఒక్కనాడు మాట్లాడలేదు.
ఉ. 8.40

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః అధ్యక్షా, రైతులకు ఇన్‌స్యూరెన్స్ ప్రిమియం చెల్లించాలి. రైతులు చాలా కష్టాలలో ఉన్నారు. పంటలు నష్టపోయారు కాబట్టి వారికి ప్రిమియం చెల్లించాలి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఇన్‌స్యూరెన్స్ స్కీముకు ప్రిమియం చెల్లించాలి. రైతులను ఆదుకోవాలి. వెంటనే చెయ్యాలి. రాష్ట్రంలో రైతులకు ఇన్‌స్యూరెన్స్ పథకం పెట్టింది మేము. రైతలకు క్రెడిట్ కార్డ్స్ ఇచ్చింది మేము. రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే చెయ్యాలి. రైతులను ఆదుకోవలసిన అవసరం ఉంది. ఆదుకోవాలి.

శ్రీ ఎన్. దివాకర రావుః మేడమ్, ఢిల్లీలో ఎ.పి భవన్ మీద దాడి చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెడ్డపేరు. దాని గురించి మేము ప్రస్తావిస్తే, వారు మరొకటి పెట్టారు.

శ్రీ ఎన్ . ఇంద్రసేనా రెడ్డిః రైతులు ఇబ్బంది పడుతున్నారు . ఆదుకోవాలి. రైతులకు ప్రిమియం చెల్లించాలి.

శ్రీ ఎం. ధర్మారావుః కరవు కాటకాలతో నష్టపడే రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలి. ప్రిమియం చెల్లించాలి.

శ్రీ ఎన్. దివాకర రావు: వేలాది ఎకరాలలో నష్టపోయినా, పంట నష్టం చెల్లించలేదు. ఇంతకు ముందు వారెందుకు అడగలేదు? ఇప్పుడే ఎందుకు అడుగుతున్నారు? మిత్రపక్షంగా ఏం ఆలోచించారు? ప్రభుత్వాన్ని వ్యతిరేకించండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: ఇన్స్యూరెన్స్ స్కీము తెచ్చింది మేము. క్రెడిట్ కార్డ్స్ రైతులకు పెట్టింది మేము.

శ్రీ ఎన్. దివాకర రావు : కరవులో రైతులు ఇబ్బంది పడుతున్నారు. ప్రిమియం చెల్లించాలి. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఇన్స్యూరెన్స్ స్కీము ప్రిమియం కట్టవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది.

మేడమ్ స్పీకర్: నోటీసు ఇవ్వండి. ఎలవ్ చేస్తాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: వెంటనే ప్రీమియం చెల్లించవలసిన అవసరం ఉంది. చెల్లించాలి. పంటల భీమా పథకాన్ని ప్రవేశపెట్టింది బి.జె.పి ప్రభుత్వమే. చెల్లించవలసిన ప్రీమియం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలేదు. వెంటనే చెల్లించి రైతులను ఆదుకోవలసిన అవసరం ఉంది.

శ్రీ ఎన్. దివాకర రావు: రాష్ట్రానికి సంబంధించిన ఎ.పి. భవన్ మీద దాడి చేశారు. దాని మీద చర్చ కావాలి. దాని విషయం పక్కకు పెట్టి, వేరే చెబుతున్నారు. భజరంగ్‌దళ్ వారు ఆ రకంగా దౌర్జన్యం చేసి, ధ్వంసం చేసి, నష్టపరిస్తే, దాని మీద చర్చ లేకపోతే ఎట్లా?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: పంటల బీమా పథకం ప్రవేశపెట్టడం జరిగింది. వెంటనే రైతులకు చెల్లించాలి. ఆదుకోవాలి.

మేడమ్ స్పీకర్: నోటీసివ్వండి. ఎలవ్ చేస్తాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: రైతుల గురించి కాంగ్రెస్‌కు పట్టదు. రైతులను ఆదుకోవాలి.

శ్రీ ఎన్. దివాకర రావు: ప్రజాప్రతినిధులను కొట్టారు. ఎ.పి భవన్ ధ్వంసం చేశారు.

శ్రీ ఎం. ధర్మారావు: రైతులను ఆదుకోవాలి. ప్రిమియం చెల్లించాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: రైతుల గురించి కాంగ్రెస్‌కు పట్టదు. రైతులను ఆదుకోవాలి. పూర్తిగా చెయ్యాలి. నామినల్‌గా కాదు.

శ్రీ ఎన్. దివాకర రావు: ఎ.పి రాష్ట్ర ప్రజాప్రతినిధులం మనం అంతా. స్పీకర్ మేడమ్, మనకు సంబంధించిన ఎ.పి భవన్ మీద దాడి జరిగింది. ప్రజాప్రతినిధుల మీద దాడి జరిగింది. దాని గురించి కావాలి.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ మరియు సీ.పి.ఎం వారు అటాక్ ఆన్ ఏ.పి. భవన్ ఇన్ ఢిల్లీ దాని పైన వారు వాయిదా తీర్మానం ఇచ్చారు. ( అంతరాయం )

అధ్యక్షా, అదే విధంగా ఒకసారి వాళ్లకు తెలుసో తెలియదో కాని లా అండ్ ఆరర్ సబ్జెక్ట్ ఢిల్లీ ఏ.పి. భవన్ మీద దాడి జరగగానే అక్కడి అధికారులు స్థానికంగా వున్నటువంటి పోలీస్ స్టేషన్లలో ఇమ్మీడియేట్‌గా కంప్లయింట్ ఇచ్చారు. అక్కడ కేస్

రిజిస్ట్రేషన్ అయినది. you pressurise them మేము వాళ్లకు కంప్లయింట్ ఇచ్చాము, ఖచ్చితంగా యాక్షన్ తీసుకోమన్నాము. వాళ్లు యాక్షన్ తీసుకున్నారు. దానికి ఇక్కడ ఏమి చేస్తాము? what they need? వాళ్లకు తెలియక అడుగుతున్నారో, తెలిసి అడుగుతున్నారో మాకు అర్థం కావడం లేదు. దీనిని ఒక సారి వాళ్లు ఆలోచన చేసుకోవాలి. ఏ.పి.భవన్ మీద అటాక్ చేస్తే అక్కడ వున్నటువంటి ప్రభుత్వం అక్కడ వుంది కాబట్టి వాళ్లు చర్యలు తీసుకుంటారు. అక్కడ ఇమ్మీడియేట్‌గా పోలీస్ కంప్లయింట్ ఇచ్చాము. వాళ్లు కేస్ రిజిస్టర్ చేశారు. దానికి ఈ రోజు వాయిదా తీర్మానం వేసి ఇక్కడ చర్చించవలసింది ఏముంది? They must understand. ఏదో ఒకటి మాట్లాడడం, ఏదో మాట్లాడి మా మీద అభాండాలు వేయడమే తప్ప ఏమి లేదు. This shows their ignorance. ఇంతకంటే నేను ఏమి చెప్పలేను.

శ్రీ ఎన్. దివాకర రావు: ఏ.పి రాష్ట్ర ప్రజాప్రతినిధులం మనం అంతా. స్పీకర్ మేడమ్, మనకు సంబంధించిన ఏ.పి భవన్ మీద దాడి జరిగింది. ప్రజాప్రతినిధుల మీద దాడి జరిగింది. దాని గురించి కావాలి.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ మరియు సీ.పి.ఎం వారు అటాక్ ఆన్ ఏ.పి. భవన్ ఇన్ ఢిల్లీ దాని పైన వారు వాయిదా తీర్మానం ఇచ్చారు. ( అంతరాయం )

అధ్యక్షా, అదే విధంగా ఒకసారి వాళ్లకు తెలుసో తెలియదో కాని లా అండ్ ఆరర్ సబ్జెక్ట్ ఢిల్లీ ఏ.పి. భవన్ మీద దాడి జరగగానే అక్కడి అధికారులు స్థానికంగా వున్నటువంటి పోలీస్ స్టేషన్లలో ఇమ్మీడియేట్‌గా కంప్లయింట్ ఇచ్చారు. అక్కడ కేస్ రిజిస్ట్రేషన్ అయినది. you pressurise them మేము వాళ్లకు కంప్లయింట్ ఇచ్చాము, ఖచ్చితంగా యాక్షన్ తీసుకోమన్నాము. వాళ్లు యాక్షన్ తీసుకున్నారు. దానికి ఇక్కడ ఏమి చేస్తాము? what they need? వాళ్లకు తెలియక అడుగుతున్నారో, తెలిసి అడుగుతున్నారో మాకు అర్థం కావడం లేదు. దీనిని ఒక సారి వాళ్లు ఆలోచన చేసుకోవాలి. ఏ.పి.భవన్ మీద అటాక్ చేస్తే అక్కడ వున్నటువంటి ప్రభుత్వం అక్కడ వుంది కాబట్టి వాళ్లు చర్యలు తీసుకుంటారు. అక్కడ ఇమ్మీడియేట్‌గా పోలీస్ కంప్లయింట్ ఇచ్చాము. వాళ్లు కేస్ రిజిస్టర్ చేశారు. దానికి ఈ రోజు వాయిదా తీర్మానం వేసి ఇక్కడ చర్చించవలసింది ఏముంది? They must understand. ఏదో ఒకటి మాట్లాడడం, ఏదో మాట్లాడి మా మీద అభాండాలు వేయడమే తప్ప ఏమి లేదు. This shows their ignorance. ఇంతకంటే నేను ఏమి చెప్పలేను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ మరియు సీ.పి.ఎం వారు అటాక్ ఆన్ ఏ.పి. భవన్ ఇన్ ఢిల్లీ దాని పైన వారు వాయిదా తీర్మానం ఇచ్చారు. ( అంతరాయం )

అధ్యక్షా, అదే విధంగా ఒకసారి వాళ్లకు తెలుసో తెలియదో కాని లా అండ్ ఆరర్ సబ్జెక్ట్ ఢిల్లీ ఏ.పి. భవన్ మీద దాడి జరగగానే అక్కడి అధికారులు స్థానికంగా వున్నటువంటి పోలీస్ స్టేషన్లలో ఇమ్మీడియేట్‌గా కంప్లయింట్ ఇచ్చారు. అక్కడ కేస్ రిజిస్ట్రేషన్ అయినది. you pressurise them మేము వాళ్లకు కంప్లయింట్ ఇచ్చాము, ఖచ్చితంగా యాక్షన్ తీసుకోమన్నాము. వాళ్లు యాక్షన్ తీసుకున్నారు. దానికి ఇక్కడ ఏమి చేస్తాము? what they need? వాళ్లకు తెలియక అడుగుతున్నారో, తెలిసి అడుగుతున్నారో మాకు అర్థం కావడం లేదు. దీనిని ఒక సారి వాళ్లు ఆలోచన చేసుకోవాలి. ఏ.పి.భవన్ మీద అటాక్ చేస్తే అక్కడ వున్నటువంటి ప్రభుత్వం అక్కడ వుంది కాబట్టి వాళ్లు చర్యలు తీసుకుంటారు. అక్కడ ఇమ్మీడియేట్‌గా పోలీస్ కంప్లయింట్ ఇచ్చాము. వాళ్లు కేస్ రిజిస్టర్ చేశారు. దానికి ఈ రోజు వాయిదా తీర్మానం వేసి ఇక్కడ చర్చించవలసింది ఏముంది? They must understand. ఏదో ఒకటి మాట్లాడడం, ఏదో మాట్లాడి మా మీద అభాండాలు వేయడమే తప్ప ఏమి లేదు. This shows their ignorance. ఇంతకంటే నేను ఏమి చెప్పలేను.

( అంతరాయం )

అధ్యక్షా, అదే విధంగా ఒకసారి వాళ్లకు తెలుసో తెలియదో కాని లా అండ్ ఆరర్ సబ్జెక్ట్ ఢిల్లీ ఏ.పి. భవన్ మీద దాడి జరగగానే అక్కడి అధికారులు స్థానికంగా వున్నటువంటి పోలీస్ స్టేషన్లలో ఇమ్మీడియేట్‌గా కంప్లయింట్ ఇచ్చారు. అక్కడ కేస్ రిజిస్ట్రేషన్ అయినది. you pressurise them మేము వాళ్లకు కంప్లయింట్ ఇచ్చాము, ఖచ్చితంగా యాక్షన్ తీసుకోమన్నాము.

వాళ్లు యాక్షన్ తీసుకున్నారు. దానికి ఇక్కడ ఏమి చేస్తాము? what they need? వాళ్లకు తెలియక అడుగుతున్నారో, తెలిసి అడుగుతున్నారో మాకు అర్థం కావడం లేదు. దీనిని ఒక సారి వాళ్లు ఆలోచన చేసుకోవాలి. ఏ.పి.భవన్ మీద అటాక్ చేస్తే అక్కడ వున్నటువంటి ప్రభుత్వం అక్కడ వుంది కాబట్టి వాళ్లు చర్యలు తీసుకుంటారు. అక్కడ ఇమ్మీడియేట్‌గా పోలీస్ కంప్లయింట్ ఇచ్చాము. వాళ్ళు కేస్ రిజిస్టర్ చేశారు. దానికి ఈ రోజు వాయిదా తీర్మానం వేసి ఇక్కడ చర్చించవలసింది ఏముంది? They must understand. ఏదో ఒకటి మాట్లాడడం, ఏదో మాట్లాడి మా మీద అభాండాలు వేయడమే తప్ప ఏమి లేదు. This shows their ignorance. ఇంతకంటే నేను ఏమి చెప్పలేను.

అధ్యక్షా, అదే విధంగా ఒకసారి వాళ్లకు తెలుసో తెలియదో కాని లా అండ్ ఆరర్ సబ్జెక్ట్ ఢిల్లీ ఏ.పి. భవన్ మీద దాడి జరగగానే అక్కడి అధికారులు స్థానికంగా వున్నటువంటి పోలీస్ స్టేషన్లలో ఇమ్మీడియేట్‌గా కంప్లయింట్ ఇచ్చారు. అక్కడ కేస్ రిజిస్ట్రేషన్ అయినది. you pressurise them మేము వాళ్లకు కంప్లయింట్ ఇచ్చాము, ఖచ్చితంగా యాక్షన్ తీసుకోమన్నాము. వాళ్లు యాక్షన్ తీసుకున్నారు. దానికి ఇక్కడ ఏమి చేస్తాము? what they need? వాళ్లకు తెలియక అడుగుతున్నారో, తెలిసి అడుగుతున్నారో మాకు అర్థం కావడం లేదు. దీనిని ఒక సారి వాళ్లు ఆలోచన చేసుకోవాలి. ఏ.పి.భవన్ మీద అటాక్ చేస్తే అక్కడ వున్నటువంటి ప్రభుత్వం అక్కడ వుంది కాబట్టి వాళ్లు చర్యలు తీసుకుంటారు. అక్కడ ఇమ్మీడియేట్‌గా పోలీస్ కంప్లయింట్ ఇచ్చాము. వాళ్ళు కేస్ రిజిస్టర్ చేశారు. దానికి ఈ రోజు వాయిదా తీర్మానం వేసి ఇక్కడ చర్చించవలసింది ఏముంది? They must understand. ఏదో ఒకటి మాట్లాడడం, ఏదో మాట్లాడి మా మీద అభాండాలు వేయడమే తప్ప ఏమి లేదు. This shows their ignorance. ఇంతకంటే నేను ఏమి చెప్పలేను.

అధ్యక్షా, మేము వారి మీటింగుకు ఇమ్మీడియేట్ పర్మిషన్ ఇవ్వలేదు. They went to the court ఇక్కడ డబుల్ స్టాండర్డ్ అంటే ఎవరిది, మాదా కోర్టుదా? you argue in the court not in the House.

SRI AKBARUDDIN OWAISI(Chandrayanagutta): Thogadia is justifying the godra incident.

جناب اکبر الدین اویسی۔ گجرات میں احسان جعفری ایم۔پی کا قتل کیا گیا۔ پروین توگاڑیہ کو ریاست آندھراپردیش میں آنے کی اجازت کیوں دیئے وہ یہاں کی پر امن فضاء کو مکدر کر دے گا۔

Sri T. Devendar Goud: We know how to maintain law and order.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: పర్మిషన్ వాళ్లకు ఇవ్వకపోతే, ఎవరికి ఇస్తారు, బిన్‌లాడన్‌కు ఇస్తారా, ఎవరికిస్తారు? వీళ్లకు హక్కు ఎక్కడ వుంది, హక్కు లేదు.

( అంతరాయం )

ఉ.8.50

SRI AKBARUDDIN OWAISI: They are anti nationals. TDP is a communal Government. How can the Government justify its stand? The court has given permission.

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి :- రైతుల గురించి మాట్లాడండి.....

(అంతరాయం )

(రైతులను ఆదుకోవాలని నినాదాలు బిజెపి . శాసనసభ్యులు నినాదాలు చేశారు . మరొక వైపు పోడియంలో వున్న ఎంఐఎం శాసనసభ్యులు తొగాడియ డౌన్ డౌన్ అని నినాదాలు చేశారు . )

جناب اکبر الدین اویسی۔ گجرات میں احسان جعفری ایم۔پی کا قتل کیا گیا۔ پروین توگاڑیہ کو ریاست آندھراپردیش میں آنے کی اجازت کیوں دیئے وہ یہاں کی پر امن فضاء کو مکدر کر دے گا۔

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి :- రైతులను ఆదుకోవలసిన అవసరం వుంది . దాని గురించి కూడా మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి?

మేడమ్ స్పీకర్ :- నోటీసు ఇవ్వండి . నేను ఎలా చేస్తాను . ....2 5 నిముషాలు అయిపోయింది .....

డా . వై.ఎస్ . రాజశేఖరరెడ్డి(పులివెందుల):- ఆంధ్రా భవన్ ఢిల్లీలో జరిగిన ఎటాక్, అది ఆ స్టేటు సబ్జెక్టు, కాంగ్రెసు పార్టీ అక్కడ అధికారంలో వుంది . ఇక్కడ కాంగ్రెసు సభ్యులు ఈ అసెంబ్లిలో దీనిని ప్రస్తావించకుండా అక్కడే ప్రస్తావిస్తే మంచిది అనే పద్దతిలో జవాబు చెప్పారు . మా అమాయకత్వాన్ని కొంచెం గమనించాల్సిందిగా కోరుతున్నాను . మా అమాయకత్వం అపారం అనుకోండి . చాలా ఎక్కువే అనుకోండి . మాకు తెలియక అడుగుతున్నాను . ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఆస్థులు నష్టం జరిగింది . అయితే ఢిల్లీలో రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన సిబ్బంధి విధి నిర్వహణలో ఇబ్బంధులు పడుతుంటె, ఈ రాష్ట్రానికి సంబంధించి శాసనసభ్యులుగా మాకు సంబంధం వుండాల్సిన అవసరం వుందా లేదా? ఇవాళ శాసనసభకు ఆలోచన చేయాల్సిన అవసరం వుందా లేదా? లేదు అనుకుంటె, కర్నాటకలో ఆల్మట్టి డాముc కడుతుంటె, అది మాకు సంబంధం కాదు అని ఊరుకున్నామా? మన ప్రాపర్టీస్‌కు, మన హక్కులకు , మనకు సంబంధించి ఏదైనా నష్టం జరిగితే, ఇబ్బంధి జరిగితే దీని గురించి తెలుసుకోవలసిన బాధ్యత రాష్ట్ర శాసనసభకు తప్పకుండా వుంటుంది . మా అమాయకత్వాన్ని కొంచెం మన్నించి, ఎక్కువ కాదు – కొంచెం మన్నించండి? ... .... ఇప్పుడే విన్నాను . ఇవాళ హోం మంత్రిగారి జన్మదినము అని. జన్మదినం కాబట్టి, మీరు ప్రత్యేకంగా మమ్మల్ని మన్నించండి? మీకు అయితే జన్మదిన శుభాకాంక్షలు కూడా తెలుపుతున్నాను . ఇది రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఆస్థులు, హక్కులకు సంబంధించింది కాబట్టి, విధి నిర్వహణ చేస్తున్న, రాష్ట్రానికి సంబంధించిన ఉద్యోగులు కాబట్టి, మా సభ్యులు చెబుతున్నారు . కొందరు పార్లమెంటు సభ్యులకు దెబ్బలు కూడా తగిలాయని అంటున్నారు . నాకు తెలియదు దాని గురించి . కాబట్టి, విచారణ జరిపి, స్టేటుమెంటు ఇప్పించండి? తరువాత మేము ఏమి క్లారిఫికేషన్సు అడగము . మజ్లిస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు తొగాడియాకు సంబంధించిన ఇష్యూ గురించి రెయిజ్ చేశారు . దాని గురించి కూడా స్టేటుమెంటు ఇప్పించండి? దానికి కూడా క్లారిఫికేషన్సు అడగము . బిజెపి పార్టి వారు రైతులకు సంబంధించిన ఇన్స్యూరెన్సు ప్రీమియం గురించి అడుగుతున్నారు . వారికి రైతుల విషయం సడెన్‌గా గుర్తుకు వచ్చింది . తప్పకుండా ఈరోజు రైతుల గురించి మాట్లాడాలి . రాష్ట్రంలో చాలా చోట్ల వడగండ్ల వానలు పడి చాలా నష్టం జరిగింది . గుంటూరు, కరింనగర్, కర్నూలు, కడప, చాలా చోట్ల పడ్డాయి . విపరీతంగా నష్టపోయారు . రైతుల గురించి మాట్లాడేటప్పుడు వడగండ్ల వాన గురించి మాట్లాడితే బాగా వుంటుంది . వేరే ఉద్దేశ్యం కాదు . నాకు అభ్యంతరం లేదా . 6 – 7 జిల్లాలలో విపరీతంగా వడగండ్ల వానలు పడి నష్టం జరిగింది . దాని గురించి మాట్లాడాలని సవినయంగా మనవి చేస్తున్నాను . ఎడ్జరన్‌మెంటు మోషన్ వారు రెయిజ్ చేసే హక్కు వుంది . రెయిజ్ చేసే స్వాతంత్ర్యం వుంది . దానిపై కూడా స్టేటుమెంటు ఇవ్వాలని కోరుతున్నాను . మూడు ఇష్యూలు కూడా ప్రాధాన్యతను కలిగి వున్నాయి . మాకు ఏవిధమైన అభ్యంతరం లేదు . తరువాత మేము క్లారిఫికేషన్స్ ఏమీ అడగము .

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డిః– అధ్యక్షా, నిన్నటినుండి వున్నట్లుండి మన ప్రతిపక్ష నాయకులు, రాజశేఖరరెడ్డిగారు చాలా సోబర్‌గా మాట్లాడుతున్నారు . నిన్న మేము రిటైర్డు ఆఫీసర్సు గురించి, వారి పెన్షన్ గురించి మాట్లాడినప్పుడు వారు మమ్మల్ని సమర్థిస్తూ , మా దానికి స్టేటుమెంటు ఇప్పించాలని అడిగారు అందుకు ధన్యవాదాలు . ఇవాళ కూడా మేము రైతుల గురించి మాట్లాడినందుకు మా తరపున స్టేటుమెంటు ఇవ్వాలని ప్రభుత్వాన్ని అడగడం బాగా వుంది . అయితే, వారు అప్పుడప్పుడు వున్నట్టుండి ఒకదాంట్లో నుంచి ఇంకోదాంట్లోకి స్లిప్ అవుతారు . మాకు ఇవాళ రైతులు గుర్తుకు వచ్చారన్నారు . రైతుల గురించి కేంద్రప్రభుత్వం పంటల భీమా పథకాన్ని తీసుకొచ్చింది మా ప్రభుత్వం . కాంగ్రెస్ ప్రభుత్వం కాదు . ఏది ప్రయారిటీ అని చూడాలి . ఎవరు ఎప్పుడు చేస్తున్నది అనడానికి ఈ దేశంలో జాన్‌పోప్ పాల్‌కు పర్మిషన్ ఇచ్చింది ఎవరు? అయోధ్యలో గేట్లు తెరిచింది ఎవరు?

మేడమ్ స్పీకర్ ః– మీరు హైదరాబాదు నుంచి అయోధ్యకు వెళితే ఎట్లా? నేను ఎలా చేయను .

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డిః– వడగండ్ల వాన విషయంలో మాట్లాడుతాము . రైతుల విషయం మాట్లాడుతున్నాము ....

మేడమ్ స్పీకరు ః– సమస్యను జటిలం చేస్తే ఎవరికి మైకు ఇవ్వను .

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి ః– ప్రయారిటి ఫిక్సు చేసే రైటు సభ్యులకు వుంది . మొదటి నుంచి కూడా రైతుల గురించి పోరాటం చేస్తున్నాము . కేంద్రంలో వున్న మా ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేసింది . స్టేటు గవర్నమెంటుకు సంబంధించింది . పంటల భీమా పథకం ప్రీమియం చెల్లించాలని చెప్పాము . కొన్ని చోట్ల వడగండ్లు పడ్డాయి . అది కూడా సీరియస్ ఇష్యూ . కరువులో వున్న రైతులకు ప్రీమియం చెల్లించి ఆదుకోవాలని చెప్పుతున్నాము . దాని గురించి స్టేటుమెంటు ఇవ్వాలని మీద్వారా రెక్వెస్టు చేస్తున్నాను . స్టేటుమెంటు ఇచ్చిన తరువాత మేము కూడా ఏమి క్లారిఫికేషన్సు అడుగము .
ఉ.9.00

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్) ః– తమద్వారా ఒక విషయం అడుగుతున్నాను . హోంమంత్రిగారు ఇగ్నోరెన్సు అంటున్నారు . ఆయన మాట్లాడిన దాన్ని చెపుతున్నాను . నా స్వంతం కాదు . ఆంధ్రా భవన్ ఇది రాష్ట్రప్రభుత్వం చే నడుపబడుతున్నది . మన ఎంప్లాయిస్ వున్నారు అక్కడ . మేము అడిగేది ఒకటే – అక్కడ దాడి జరిగింది . దాడి చేసినవారు ఎవరు? ఎందుకు జరిగింది? ఆరకమైనది జరుగుతూంటే, ఆంధ్రప్రదేశ్‌కు స్ప్రెడ్ అయ్యే అవకాశం వుంది . అర్థం చేసుకోండి . ఎందుకు మొసలి కన్నీరు కారుస్తున్నారు? ప్రత్యేకంగా హోం మంత్రిగారిని కోరేది ఏమిటంటే, మత మౌఢ్యంతో కళ్లు మూసుకుని వుండడం వల్ల రాష్ట్రంలో, దేశంలో దాడులు జరుగుతున్నాయి . వీటిని ఆలోచించండి? అప్రమత్తంగా వుండాలని అంటున్నాము . తప్పు కాదు . మర్చి పోయారు, మా ఇగ్నొరెన్సు ఎంతవరకు కారణం అయింది . ఎవరి ఇగ్నోరెన్సు? రాష్ట్రం ఎటు పోతున్నది? ......

SRI AKBARUDDIN OWAISI: We are also equally Indians. Muslims are also equally Indians. We have accepted Jodha Bai as our bahu.

MADAM SPEAKER: Please resume your seats.

(అంతరాయం – బిజెపి శాసన సభ్యులు అభ్యంతరం తెలిపారు )

మేడమ్ స్పీకరు ః- దయచేసి కూర్చోండి ......

(బిజెపి సభ్యులు ఏ హిందుస్తాన్ హై ..... పాకిస్తాన్ నహి ..... అని అన్నారు . )

(అక్బర్ – )

جناب اکبر الدین اویسی۔ گجرات میں احسان جعفری ایم۔پی کا قتل کیا گیا۔ پروین توگاڑیہ کو ریاست آندھراپردیش میں آنے کی اجازت کیوں دیئے وہ یہاں کی پر امن فضاء کو مکدر کر دے گا۔

శ్రీ టి . దేవేందర్ గౌడ్ ః- అధ్యక్షా, ఫస్ట్ రాజశేఖరరెడ్డిగారికి నా ధన్యవాదాలు . ఎందుకంటే, నాకు ఆయన గ్రీటింగ్సు తెలిపినందుకు . నేను కూడా నోటీసు చూశాను . ఆంధ్రా భవన్‌పై అటాక్ జరిగింది . చర్య తీసుకోవాలని ప్రస్తావన చేశారని చెప్పాను తప్ప ఇంకొకటి కాదు . ప్రాపర్టీ డామేజ్ అయింది . ఆంధ్రా భవన్ అధికారులు పోలీసు స్టేషన్‌లో కంప్లయింటు లాడ్జ్ చేశారు . దానిపై ఇన్‌వెస్టిగేషన్ స్టార్ట్ అయింది . ఆ విధంగా చర్య తీసుకోవడం జరిగింది . ఫర్దర్‌గా కూడా తప్పకుండా పర్స్యుయేషన్ చేస్తాము . మనం కంప్లయిసెంటుగా వున్నాం కాబట్టి తప్పకుండా ఆ మేటరును పర్స్యూ చేస్తాము . కావలసిన ఇన్‌ఫర్‌మేషన్ తప్పకుండా ఇస్తాను . We will furnish the information as to what action we have taken. మజ్లిస్ పార్టీ వారు కూడా నోటీసు ఇచ్చారు . The matter is related. కనుక దాంట్లో శంకించనవసరం లేదు . సమస్య కాదు . సెక్యులర్ సబ్జెక్టు చాలా పెద్దది . చాలా పెద్ద డిబేట్ అవుతుంది . జరిగిన ఇన్‌సిడెంటుకు సంబంధించి సమాచారం ఇవ్వడానికి నాకు అభ్యంత రం లేదు . At any time, we are ready to give a Statement.

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి ః- రైతులపై స్టేటుమెంటు కావాలి .....

جناب سید سجاد۔ یہ حکومت کی دوہری پالیسی ہیکہ تلگودیشم حکومت مسلمانوں کے خلاف ہے اسلئے وہ بی۔جے۔پی اور آر۔ایس۔ایس کے ایجنڈہ کے تکمیل کر رہی ہے۔ تلگو دیشم حکومت اقلیتوں کو دھوکا دے رہی ہے۔ پروین توگاڑیہ اننت پور میں مسلمانوں کے خلاف زہریلی تقرر کیا۔ اس کو پوٹا قانون کے تحت گرفتار کیا جائے ۔ ( شور )

ఉ. 9.10

శ్రీ వై. రామకృష్ణుడుః ఇప్పటికే 40 నిమిషాలయింది.

( ఎం.ఐ.ఎం పార్టీ సభ్యుడు శ్రీ సయ్యద్ సజ్జాద్ నుండి అంతరాయం)

వారు ఇచ్చిన నోటీసు మీద స్పందించమన్నారు. స్పందించారు. దాని ప్రకారం ప్రభుత్వం స్పందించింది. ప్రతిపక్షాలు కోఆపరేట్ చెయ్యవలసిన అవసరం ఉంది. మేజర్ అపోజిషన్ లీడర్ రాజశేఖర రెడ్డిగారు వారి మెంబర్స్‌ను కన్విన్స్ చేసి సభ జరిగేలా చూడాలి.

( ఎం.ఐ.ఎం సభ్యుడు శ్రీ సజ్జాద్ వారి సీటుకు వెళ్లడం జరిగింది.)

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావుః అధ్యక్షా, అగ్రికల్చర్, అలైడ్ సబ్జెక్ట్స్ యొక్క డిమాండ్స్ గురించి తమరి అనుమతితో చర్చ జరుగుతుంది. ఈ రోజు క్వశ్చన్ అవర్ తరువాత డిమాండ్స్ పై చర్చిస్తాము. ఆ రిప్లయ్‌లో అన్ని వివరాలతో పాటు క్రాప్ ఇన్స్యూరెన్స్ విషయం కూడా ఏదీ వదల కుండా చెబుతాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## విశాఖపట్టణం, గిరిజన సహకార సంఘంవారిచే అటవీ ఉత్పత్తుల కొనుగోలు

ప్రశ్న నెం. 191 (7515)

శ్రీ శీతంశెట్టి వెంకటేశ్వర రావు(ఎల్లవరం) – గౌరవనీయులైన గిరిజ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) విశాఖపట్నం గిరిజన సహకార సంఘం 2001-02, 2002-03 సంవత్సరాలలో కొనుగోలు చేసిన అటవీ ఉత్పత్తుల విలువెంత?
ఆ) కొనుగోలు చేసిన ఉత్పత్తిని విక్రయించారా లేదా నిల్వ చేశారా?

**గిరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ ఎం. మణికుమారి)ః**

అ) ఈ క్రింది సంవత్సరాలలో గిరిజన సహకార సంఘంకొనుగోలు చేసిన అటవీ ఉత్పత్తుల విలువ ఈ విధంగా వుంది.

| | |
|---|---|
| 2001-2002 | రు. 1488 లక్షలు |
| 2002-2003 | రు. 1494 లక్షలు |
| (2003 జనవరి వరకు) | |

ఆ) 2001 సంవత్సరంలో సేకరించిన 54,260 క్వింటాళ్ల గింజలు ఉన్న చింతపండు, గత రెండు సీజన్లలో సేకరించిన 25,000 క్వింటాళ్ల కరక్కాయలు మినహా అన్ని ఇతర నిల్వలను ఎలాంటి ఇబ్బంది లేకుండా విక్రయించడం జరుగుతున్నది.

శ్రీ శీతంశెట్టి వెంకటేశ్వర రావుః మేడమ్ స్పీకర్, 2001వ సంవత్సరంలో 54,260 క్వింటాళ్ల చింతపండు గింజలు గలది నిలువ ఉందన్నారు. కానీ గింజలు తీసిన చింతపండు ప్రతి సంవత్సరం కొనుగోలు చేస్తున్నారు. చాలా వరకూ గోడౌన్స్‌లో నిలువ ఉంది. కోల్డ్ స్టోరేజిలో ఉంది. రెండు సంవత్సరాల నుంచే కాదు చాలా కాలంగా ఉంది. కోల్డ్ స్టోరేజిలో పిక్క తీసిన చింతపండు ఎంత ఉంది? గోడౌన్స్‌లో అటవీ ఉత్పత్తుల నిలువ ఎంత ఉంది? గోడౌన్స్‌కు ఎంత అద్దె చెల్లిస్తున్నారు. రు. 39 కోట్ల 82 లక్షల విలువ గల అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేశామని కమీషనర్ అన్నారు. వాటిని అమ్మడం వల్ల ఎంత సొమ్ము వచ్చింది? చింతపండు రెండు సంవత్సరాల క్రితం కిలోకు. 8.75 చొప్పున ఇచ్చేవారు. గత సారి రు. 6కు కొనుగోలు చేశారు. ఈ సంవత్సరం రు. 4కు కొనాలని నిర్ణయించారు. అటవీ ఉత్పత్తులు సేకరించే రైతులకు చాలా అన్యాయం జరిగింది. తిరిగి రు. 8.75 చొప్పునకొనుగోలుచెయ్యాలని కోరుతున్నాను. చర్య తీసుకుంటారా? అద్దె రూపంగా వచ్చే దుబారా ఖర్చును తగ్గిస్తారా? పెద్ద పెద్ద దినపత్రికలయిన ఈనాడు, వార్త వంటివి కాకుండా, స్థానికంగా ఉండే చిన్న చిన్న పత్రికలకు అటవీ ఉత్పత్తుల అమ్మకాలకు సంబంధించి ప్రకటనలు ఇస్తున్నారు. దానికి గాను ఎన్ని లక్షలు ఖర్చు చేశారు? వివరాలు ఇస్తారా?

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి(నెల్లూరు): మేహశాంతికి శీకాయ, చర్మ వ్యాధుల నివారణకు వేప సబ్బులు, దేహశాంతికి తేనె వంటివి గిరిజన కార్పొరేషన్‌లో ఉంటాయి. దురదృష్టవశాత్తు వాటికి సరైన గిట్టుబాటు ధరలు రావడం లేదు. నెల్లూరులో 7 డిపోలున్నాయి. వాటిలో 2 మాత్రమే స్వంతానివి. మిగతావి అద్దెవి. అక్కడ పని చేసే వారు వాటి మీద వచ్చే ఆదాయంతోనే జీతాలు తీసుకునే పరిస్థితి ఉంది. ఇప్పటి వరకూ సరిగ్గా జీతాలు ఇవ్వడం లేదు. శాలరీస్ ఎప్పటి లోగా గ్యారంటీగా ఇస్తారు? కార్పొరేషన్‌లో పని చేసే ఉద్యోగులకు ఎప్పుడు జీతాలిస్తారు? గొడౌన్స్ పరిస్థితి బాగు చేసే అవకాశముందా?

శ్రీ సున్నం రాజయ్య: కాంట్రాక్టర్ల దోపిడీ నుంచి రక్షించడానికి ఏర్పడిన జి.సి.సి అటవీ ఉత్పత్తులు కొనుగోలులో మూడు సంవత్సరాలుగా చూస్తే, చాలా దయనీయమైన పరిస్థితి ఉందా. చింతపండు, కరక్కాయ,తేనె, కొండ చీపుర్లకు గిరిజనులకు మార్కెట్‌లో ధర రాని పరిస్థితిలో ఇబ్బంది పడుతున్నారు. గత సంవత్సరం కరక్కాయలకు రు. 10 ఉంటే, ఇప్పుడు రు. 1.50 కు కొంటున్నారు. గిరిజనులు బాధ పడుతన్నారు. చింతపండు విషయంలో కూడా అట్లాగే ఉంది. జి.సి.సి చేతులెత్తేసింది. ప్రైవేట్ కాంట్రాక్టర్స్ తప్పుడు లెక్కలతో గిరిజనులను మోసం చేస్తున్నారు. జి.సి.సి రు. 10 లకు కొంటేనే అమ్ముడు పోతుంది.

శ్రీ కె. సత్యనారాయణ(సంగారెడ్డి): జిసిసి ద్వారా సేకరించిన ఐటెమ్స్‌కు నాణ్యత సరిగ్గా లేదనే మాట వస్తోంది. నాణ్యత బాగా ఉంటే కోల్డ్ స్టోరేజిలో పెట్టే అవసరం ఉండదు. గిరిజన కమిటీ ద్వారా తిరుపతి వెళ్లినప్పుడు అక్కడి అధికారులతో మాట్లాడితే చింతపండు, విస్తరాకులు, తదితర వస్తువులకు నాణ్యత ఉంటేనే కొనుగోలు చేస్తామని చెప్పడం జరిగింది. ఆ దిశలో మంత్రిగారు ఆలోచిస్తారా? గిరిజనులకు లాభం కలిగే చర్యలు తీసుకుంటారా?

శ్రీమతి హైమవతీ దేవి, శోభా(శృంగవరపుకోట) : విశాఖపట్నంలో గిరిజన ఉత్పత్తులు ఎక్కువగా ఉన్నాయి. నా నియోజక వర్గం పాడేరు గిరిజన ప్రాంతం. చింతపండు ఎక్కువగా వస్తుంది. దానికి రేటు తగ్గడం వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారు. గిరిజన ఉత్పత్తులయిన ఉసిరి, కరక్కాయల రేట్లు పడిపోయాయి. కరక్కాయలు గతంలో రు. 10 ఉంటే రు. 1.50కు తగ్గిపోయింది. చింతపండులో కూడా గతంలో కంటే రు. 2 తేడా వచ్చింది. గిరిజనులు బాధపడుతున్నారు. జిసిసి గొడౌన్స్‌లో క్వింటాలుకు సుమారుగా 7, 8 కిలోల వరకూ కొట్టేస్తున్నారు. దీనిపై చర్య తీసుకోవాలి. పాడేరు ప్రాంతంలో కాఫీని ఎంకరేజ్ చేస్తున్నారు. జి.సి.సి ద్వారా కాఫీ గింజలను కొనాలి. గిరిజనులు దళారుల బారిన పడే అవకాశముంది. కనుక అది కూడా పరిశీలిస్తారా?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి(మడకశిర): గిరిజన సహకార సంస్థకు ప్రభుత్వం ఎంత బకాయి ఉంది? గిరిజన సహకార సంస్థ నుంచి ప్రభుత్వ హాస్టల్స్‌కు, మిగతా ఇన్‌స్టిట్యూషన్స్‌కు చింతపండు, కరక్కాయలు, ఆకులు తీసుకున్నారు? ఎంత బకాయి ఉంది? గిరిజన సహకార సంస్థ అభివృద్ధి కోసం నాబార్డ్ నుంచి లోన్ మంజూరయిన విషయం వాస్తవమా? మాకున్న సమాచారం ప్రకారం నాబార్డ్ నుంచి శాంక్షన్ అయింది కానీ గవర్నమెంట్ గ్యారంటీ ఇవ్వకపోవడం వల్ల లోన్ అందలేదనే మాట వాస్తవమా?గ్యారంటీ ఇవ్వకపోడానికి కారణం ఏమిటి? ఇప్పటికయినా గ్యారంటీ ఇచ్చి, తోడ్పడతారా? విస్తరాకులు 50 ఆకులు కట్టి, 57 పైసలు గత సంవత్సరం ఇచ్చారు. ఈ సంవత్సరం 57 1/2 పైసలకు పెంచారు. వారు కాంట్రాక్టరు వద్ద పోరాటం చేసి, 90 పైసలు సాధించారు. ఎక్స్‌ప్లాయిట్ చేసే కాంట్రాక్టరే 90 పైసల వరకూ ఇస్తే, మీరు 57 1/2 పైసలకు పెంచడం ఎంత వరకూ సమంజసం?

శ్రీమతి ఎం. మణికుమారి: చింతపండు ఇప్పటి వరకూ కోల్డ్ స్టోరేజిలో 54,260 క్వింటాల్స్ ఉంది. కరక్కాయలకు గతంలో కంటే తగ్గించారని అంటూ రు. 1.50 లకు కొంటున్నారన్నారు. గతంలో లెదర్ ఇండస్ట్రీ వారు తీసుకునే వారు. వారు కూడా సింథటిక్ వాడడం వల్ల కరక్కాయల రేటు తక్కువగా ఉంది. గతంలో రేటు ప్రకారం కొనలేకపోతున్నాము.

ఉ.9.20

అంతేకాకుండా గౌ.సభ్యులు మాట్లాడుతూ కోల్డ్ స్టోరేజ్‌ల్లో ఎందుకు పెడుతున్నారని అడిగారు. చింతపండు, కరక్కాయలను కోల్డ్ స్టోరేజ్‌ల్లో పెట్టకపోతే, అవి పాడైపోతాయనే ఉద్దేశ్యంతోనే పెడుతున్నాం . ఒక సీజన్‌కు అంటే 10 నెలలు ఉంటుంది, దానికి గాను టన్నుకు 600 రూ.లు చొప్పున రెంట్ పే చేయడం జరుగుతున్నది. అంతేకాకుండా గతంలో చింతపండును ఎనిమిదిన్నర రూపాయాలకు కొన్నారని చెప్పారు. ఏడున్నర రూపాయాల వరకు మాత్రమే మనం కొన్నాం . అయితే మన చుట్టు ప్రక్కల ఉన్న మూడు రాష్ట్రాల్లోనూ చింతపండు దిగుబడి అధికంగా ఉండి, మన రాష్ట్రంలోకి కూడ రావటంతో పిక్కతో ఉన్న చింతపండును నాలుగు రూపాయాలకు, పిక్క తీసేసిన దానిని ఆరు రూపాయాలకు కొనుగోలు చేస్తున్నాం . అంతేకాకుండా, జిసిసి తయారుచేసే సబ్బులు నాణ్యమైనవిగా లేవని గౌ.సభ్యులు చెప్పారు. జి.సి.సి. తయారుచేసే సబ్బులు, తేనె నాణ్యమైనవిగా ఉండేటట్లు ఏర్పాట్లు చేయడం జరుగుతున్నది. నాబార్డు నిధుల గురించి కూడ అడిగారు. 1999 సంవత్సరం వరకు నాబార్డు వాళ్ల లోన్స్ ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా కోల్డ్ స్టోరేజ్‌ల్లో ఉండే చింతపండు, కరక్కాయలు వంటి నిత్యావసర వస్తువులను 850 డి.ఆర్.డిపోల ద్వారా గిరిజనులకు సరఫరా చేస్తున్నామని తెలియచేస్తున్నాను.

మేడమ్ స్పీకర్ : క్వశ్చన్ నంబర్ ....

శ్రీ నోముల నర్సింహయ్య : అమ్మా, ప్రభుత్వం నుండి జిసిసికి 7 కోట్ల రూపాయాలు రావాలి, దాని గురించి చెప్పమనండి.

(శ్రీ సున్నం రాజయ్య నుండి కూడ అంతరాయం )

మేడమ్ స్పీకర్ : డిమాండ్స్‌ల్లో మాట్లాడండి. మన ముందు డిమాండ్స్ ఉన్నాయి. నేను తప్పకుండా అవకాశం ఇస్తాను. రాజయ్యగారు డిమాండ్స్ మీద మాట్లాడేందుకు మీ పార్టీ తరఫున మీకే అవకాశం ఇస్తాను, కూర్చోండి . ఇప్పటికే అడ్జర్న్‌మెంట్ మోషన్స్ మీద 40 నిమిషాలు పోయింది. ఇక మిగిలింది 15 నిమిషాలు, దాంట్లోనే 10 ప్రశ్నలు ముగించాలంటే ఎట్లా అవుతుంది?

(శ్రీ నోముల నర్సింహయ్య నుండి తిరిగి అంతరాయం )

లేకపోతే క్వశ్చన్స్ డీమ్డ్ టు హవ్ బీన్ ఆన్సర్డ్ అని చెపుతాను. ప్రతి దానికి ముఖ్యమంత్రిగారు రెస్పాండ్ కావాలంటే ఎట్లా ?

శ్రీ నోముల నర్సింహయ్య: ప్రొటెస్ట్ కోసమైనా టైమ్ ఇవ్వండి. మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం . మీరు అవకాశం ఇస్తామన్నారు.

మేడమ్ స్పీకర్ : చెప్పండి..

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, జిసిసి రాష్ట్రంలోని హాస్టల్స్‌కు 7 కోట్ల రూపాయాలు విలువ చేసే చింతపండు సరఫరా చేసింది. దానికి చెల్లించవలసిన మొత్తాన్ని ఇంతవరకు ప్రభుత్వం జిసిసికి చెల్లించలేదు. అట్లాగే, జిసిసి సిబ్బంది జీతాల కింద మరో 6 కోట్ల రూ.లు, మొత్తం 13 కోట్ల రూపాయాలను ఇవ్వవలసి ఉంది. అది కనుక ఇవ్వకపోతే మొత్తం జిసిసియే మూతపడే పరిస్థితి ఉంది. కొనడంలో విఫలం అవుతున్నది, అందుకు ప్రభుత్వం తగిన సమాచారం ఇవ్వలేకపోతున్నందుకు మేము ప్రొటెస్టు చేస్తున్నాం అధ్యక్షా .

SRI P.ASHOK GAJAPATHI RAJU: Protest against the Speaker?

SRI N.RAGHUVEERA REDDY: Protest against the Government.

SRI Y.RAMAKRISHNUDU: One submission to the Hon'ble Speaker. Not against the protest. క్వశ్చన్ అవర్‌కు సంబంధించి ఒక ప్రొసీజర్ అడాప్ట్ చేయకపోతే డిమాండ్స్ పాస్ చేసుకోలేం . గ్రూప్ ఆఫ్ డిమాండ్స్ అన్నీ డిస్కస్ చేసుకోవాలి. తొమ్మిదన్నర తరువాత డీమ్డ్ ప్రొవిజన్ పెట్టుకోకపోతే this will go upto 10.30 or 11.00 a.m. ఆ తరువాత స్పెషల్ మెన్షన్స్ అంటారు, అది 12 వరకు వెళ్లుతుంది. ఏదయితే డిమాండ్స్ డిస్కస్ చేసుకొని పాస్ చేసుకోవలసిన బాధ్యత ఈ హౌస్ మీద ఉందో అది నెరవేరడం లేదు. వాటిని మనం డిస్కస్ చేసుకోలేకపోతున్నాం . I request all the political parties also to cooperate with the deeming provision.

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ : ఇప్పటికే 45 నిమిషాలు అయిపోయింది. ఇక మిగిలింది 15 నిమిషాల్లో ఎట్లా 10 ప్రశ్నలు అవుతాయి. దిస్ ఈజ్ నాట్ ప్రాపర్. 9.30 తరువాత మనం సింగిల్ సప్లిమెంటర్సీ అనుకొన్నాం . అది కూడ టైమ్ మించిపోతున్నది. అందుకే నేను ఎన్నోళ్ల నుండో చెపుతూ వస్తున్నాను. రాజశేఖర్‌రెడ్డిగారూ అందరూ కోఆపరేట్ చేయాలి.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : ప్రస్తుతం ఉన్న పద్ధతి అంటే 9.30 వరకు రెగ్యులర్ క్వశ్చన్ అవర్, ఆ తరువాత సింగిల్ సప్లిమెంటర్సీ తీసుకొంటున్నాం . అదే పద్ధతిని కొనసాగిద్దాం . ఏవైన మార్పులు, చేర్పులు చేసుకొందామంటే, బిఎసిలో మాట్లాడుకుందాం .

మేడమ్ స్పీకర్ : రాజశేఖర్ రెడ్డిగారు, సింగిల్ సప్లిమెంటర్సీ అనుకొన్నా, అది కూడ 11 వరకు కొనసాగుతున్నది.

DR. Y.S.RAJASEKHARA REDDY: We will cooperate with the Chair.

శ్రీ వై. రామకృష్ణుడు: 9.30 తరువాత సింగిల్ సప్లిమెంటర్సీ అనుకొన్నా, షార్ట్ నోటీసు క్వశ్చన్స్‌తో కలిపి పదిన్నర, పదుకొండు గంటల వరకు క్వశ్చన్ అవర్ పోతున్నది. కాబట్టి దీని గురించి చర్చించడానికి, I request the Hon'ble Speaker to convene BAC to discuss about the question hour also. We are wasting the time allotted to Question Hour.

ఉ.9.30

## కర్నూలు జిల్లాలోని అటవీ ప్రాంతాలలో జింకల మృతి

ప్రశ్న నెం. 192(5914)

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి (కోయిలకుంట్ల)– గౌ. అడవులు, పర్యావరణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ)అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా కర్నూలు జిల్లాలో వేలాది జింకలు మరణిస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

ఆ) జిల్లాలోని పత్తికొండ, ఆస్పరి, హొళిగుంద, మిడుతూరు మొదలగు మండలాల్లో ఐదు వేలకు మించిన జింకలు నివశిస్తున్నట్లు అంచనా వేసిన విషయం వాస్తవమేనా?

ఇ)సదరు ప్రాంతాలలో ఒక నెల కాలంలో సుమారు వంద జింకలు మరణించిన విషయం అటవీ శాఖ ఉన్నతాధికారులకు తెలుసా? అయితే ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?
ఈ) వేలాది జింకలు నివశిస్తున్నట్టి సదరు ప్రాంతాలలో జింకల పార్కును ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం వద్ద ఏదైన ప్రతిపాదన ఉందా?

**అడవులు, పర్యావరణ శాఖ మంత్రి(శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు ):**

అ)లేదండీ
ఆ)గణాంక వివరాలను సేకరించడం జరగలేదు
ఇ)లేదండీ . ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఈ )లేదండీ.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి : మేడమ్ మంత్రిగారు నేను అడిగిన ప్రతి ప్రశ్నకు లేదండీ, లేదండీ అని సమాధానం ఇచ్చారు. మేము ప్రశ్నలు వేయడం, మంత్రులు లేదండీ అని సమధానం ఇవ్వడం ఇది మాములుగా ఆనవాయితీగా ఇక్కడ వస్తున్నది. మా జిల్లాలో జరిగిన విషయాలు యధార్థాలే అని తెలుసుకొని, నిజమేనండి తగు చర్యలు తీసుకొంటామని మంత్రిగారి ద్వారా చెప్పించడానికి నేను ఏమైన తపస్సు చేయాలా అని అడుగుతున్నాను. మనిషి చనిపోతే దహన క్రియలు, చంపబడితే కేసు రిజిస్టర్ చేస్తాం . కాని మూగ జీవులు వందలాది చనిపోతుంటే, అతీగతీ లేదని మీకు చెప్పుకుంటున్నాను. నేను మీకు క్లియర్‌కట్‌గా చెప్పాను. కర్నూలు జిల్లాలో జింకలు అనేకం చనిపోతున్నాయి అని, చనిపోయిన ప్రాంతాలతోసహా చెప్పాను. పత్తికొండ, ఆస్పరి, హొళగుంద, మిడుతూరు మండలాల్లో ఎక్కువుగా జింకలు చనిపోతున్నాయి. ముఖ్యంగా ఆస్పరి మండలంలోని చిన్నహోతూరు, మొలగవెల్లి, ఎబ్బటం, నాగనాతహళ్లి, సందరబండ మొదలైన గ్రామ పరిసరాల్లో జింకలు చనిపోతున్నాయి. తమ పొలాల దగ్గర చనిపోవడంతో ఎక్కడ తమ మీద కేసులు పెడతారో అని రైతులు చనిపోయిన జింకల కళేబరాలను ప్రక్కన ఉండే కొండల్లో పడేస్తున్నారు. రైతులు తాము వేసుకున్న వేరుశనగ, సన్‌ఫ్లవర్ విత్తనాలకు సీడ్ ట్రీట్‌మెంట్ ఇస్తారు. దానికిగాను వారు తిమ్మెట, ఫ్లోరీన్ ఉపయోగిస్తారు. వాటి యొక్క విష ప్రభావం దాదాపు 10,15 రోజులవరకు ఉంటుంది. అటువంటి సమయంలో లేత చిగుళ్లను జింకలు తిని, చనిపోతున్నాయి. ఈ విధంగా అటు రైతులు వేసుకున్న పంటలను నాశనం చేయడమే కాకుండా, ఇటు జింకలు కూడ చనిపోతున్నాయి. ఇక్కడ మంత్రిగారు ఒక విషయాన్ని గమనించాలని కోరుతున్నాను. Nobody is driving the deers from the forest. అవి వాలంటరీకి పొలాల దగ్గరకు వస్తున్నాయి.

మేడమ్ స్పీకర్ : రాజశేఖర్‌రెడ్డిగారు ఏమిటండీ ఇది . మీసభ్యులకు చెప్పండి. క్వశ్చన్ వేయమనండి.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: ఎట్లాగమ్మా? డైరక్టుగా క్వశ్చన్ అడిగితే లేదంటున్నారు. విషయాలు చెప్పితే అర్థం అయినా చేసుకొంటారని చెపుతున్నాను. మూడు, నాలుగు ప్రశ్నలు వేసినా అన్నింటికి లేదు లేదు అన్నారు. ఉన్నాయని చెప్పడానికి ఎవిడెన్స్ చెప్పాలి కదా !

MADAM SPEAKER: Rajasekhara Reddy Garu, why don't you ask your Member to stick to questions. He can ask questions.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి : ఈ విధంగా జింకలు పొలాలు దగ్గరకు వచ్చి చనిపోతున్నాయి. దానికి కారణం, ఫారెస్టులో ఫాడర్ లేదు. త్రాగడానికి మంచి నీళ్లు లేవు. వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ మెజర్స్ కింద మీరు ఏమి చేస్తున్నారు? అడవుల్లో ఫాడర్ ప్లాట్స్ ఏమైన ఏర్పాటు చేస్తారా? నీటి కోసం వాటర్ పిట్స్ త్రవ్విస్తారా? లేదంటే, జంతువులకు తగిన మినరల్స్ సప్లయ్ చేయడం కోసం ఏమైన ఏర్పాటు చేస్తారా? ఇవన్నీ చేయకపోతే, ఫారెస్టు డిపార్టుమెంట్ సారధ్యం వహించడం ఎందుకు? ఈ విధంగా జంతవులు చనిపోయే పాపాన్ని మీరు ఎందుకు కూడగట్టుకుంటారు?

రెండవది అధ్యక్షా, గణాంక వివరాలు సేకరించలేదని చెపుతున్నారు. ఆ వివరాలన్నీ మీ దగ్గర ఉన్నాయి. కాని మీకు ఎవరో రాంగ్ ఫీడింగ్ చేశారు. అడవుల్లోని పులులు, సింహాలకు, ఏనుగులకు కౌంట్ ఉంది. కాని జింకలు కౌంట్ చేసే దానికి ఎవరూ లేరా? కాబట్టి జింకలను కౌంట్ చేసే దానికి ఎలిమెంటరీ టీచర్స్‌ను అడవుల్లోకి పంపి జనాభా లెక్కలు ఏమైనా తీస్తారా?

శ్రీ కె. మీనాక్షి నాయుడు (ఆదోని): అధ్యక్షా, కర్నూలు జిల్లాలోని ఆదోని, ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల్లో జింకలు అధిక సంఖ్యలో ఉన్నాయి. ఇవి పంట పొలాలను నాశనం చేస్తున్నాయి. దీని గురించి అధికారుల దృష్టికి, రాజకీయ నాయకుల దృష్టికి చాలసార్లు తీసుకొని రావడం జరిగింది. ముఖ్యంగా నా నియోజకవర్గంలోని కౌతాలం మండలంలోని కార్తీకి మొదలైన గ్రామాల్లో దాదాపు 1000 జింకలు వరకు ఉన్నాయి. రైతులకు చాల నష్టం జరుగుతున్నది. కాబట్టి మంత్రివర్యులు దీనిని దృష్టిలో పెట్టుకొని రైతుల పంటలను కాపాడేందుకు ఆదోని డివిజన్‌లో కాని, నియోజకవర్గంలోని ఎక్కడైనా కాని ఒక జింకల పార్క్‌ను ఏర్పాటు చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు : అధ్యక్షా, అన్నింటికి లేదు లేదు అని నేను చెప్పానని రామకృష్ణారెడ్డిగారు అంటున్నారు. వారు వాస్తవాలు అడిగితే అవును అని చెప్పేవాడిని. వాస్తవాలు కాదు కాబట్టి లేదు అని అన్నాను.

కర్నూలు జిల్లాలోని కర్ణాటక రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లోని 11 మండలాల్లో కృష్ణ జింకలు ఎకువుగా ఉన్నాయన్న మాట వాస్తవమే. ఇవి ఎక్కువుగా గోదావరి, కృష్ణా, పెన్నా నదుల డెల్టా ప్రాంతంలో ఇసుక ప్రాంతాల్లో ఎక్కువుగా తిరుగుతూ ఉంటాయి. పొలాల దగ్గరకు మేత కొరకు ఈ జింకలు వచ్చినపుడు, రైతులు వాడే పెస్టిసైడ్స్ ప్రభావం వల్ల గత సంవత్సరం కర్నూలు జిల్లాలో సుమారు 10 జింకలు వరకు మరణించాయి అన్న మాట వాస్తవమే. ఆ వివరాలు మాత్రం నా దగ్గర ఉన్నాయి. జింకలు పొలాలు దగ్గరకు రావడానికి ముఖ్య కారణం, తిండి కోసం, తాగేందుకు నీటి కోసం వస్తాయి. అందుకనే అటవీ ప్రాంతంలోనే మంచి నీటి సౌకర్యం గత రెండు, మూడు సంవత్సరాల్లో నీరు–మీరు కార్యక్రమం కింద చెక్‌డ్యామ్స్‌ను కాంటూర్ ట్రాక్స్‌ను , వాటర్ పిట్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. నీటి కోసం అన్ని చర్యలు తీసుకొంటున్నాం . మీకు తెలుసు ఈ మధ్యలో పబ్లిక్‌లో కూడ మంచి అవేర్‌నెస్ వచ్చింది. చట్టాల పైన అవగాహన కల్గింది. హంటింగ్‌ను పూర్తిగా కంట్రోల్ చేయడం జరిగింది. అంతేకాకుండా గత రెండు సంవత్సరాల్లో హంటింగ్‌కు సంబంధించి 12 కేసుల్ని బుక్ చేయడం జరిగింది. వాటి మీద కూడ చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

అదే విధంగా జింకల గణాంక వివరాల గురించి అడిగారు. రాష్ట్రంలో జింకలు వేలాది సంఖ్యలో ఉన్నాయి. వాటి యొక్క వివరాలను ఇప్పటి వరకు సేకరించలేదు. పులులు, ఏనుగులు, చిరుత పులులు చాల తక్కువ సంఖ్యలో ఉంటాయి కాబట్టి వాటిని ప్రతి సంవత్సరం లెక్కించడం అవుతుంది. కాని వేలాది సంఖ్యలో ఉన్న జింకలను లెక్కించడం జరిగే పని కాదు.

## ఆన్‌లైన ట్రాన్సాక్షన్ ప్రాజెక్టు

ప్రశ్న నెం. 193 (7204)

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (నందిగామ)– గౌ. ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్ ప్రాసెసింగ్ ప్రాజెక్టు పనితీరు సంతృప్తికరంగా ఉందా?
ఆ) ఆ ప్రాజెక్టును రాష్ట్రమంతటా విస్తరింప చేయడం జరుగుతుందా?
ఇ)విస్తరణ కార్యక్రమాన్ని ఎప్పటిలోగా చేపట్టి, పూర్తి చేయడం జరుగుతుంది?

**ఉపాధి కల్పన, ఖాదీ, గ్రామీణ పరిశ్రమల శాఖ మంత్రి (ముఖ్యమంత్రి తరఫున)(శ్రీ బి.గోపాలకృష్ణారెడ్డి ):**

అ)అవునండీ
ఆ)అవునండీ
ఇ) విస్తరణ కార్యక్రమాన్ని ఏప్రిల్ 2003 నుండి చేపట్టి, 18 నెలల్లో మొత్తం రాష్ట్రానికి వర్తింపచేయాలని ఆశించడమైనది.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు : అధ్యక్షా, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ ఫలాలు గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్యుడికి కూడ అందుబాటులో తేవాలనే మంచి ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్ ప్రాసెసింగ్ ప్రాజెక్టును ఏర్పాటు చేసింది. దాంట్లో భాగంగా నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఎంత ఖర్చుతో ఈ ప్రాజెక్టును అమల్లోకి తీసుకొని వచ్చారు? రాష్ట్ర వ్యాప్తంగా కూడ ఈ ప్రాజెక్టును తీసుకొని రావడానికి ఎంత ఖర్చు అవుతుంది? మండల స్థాయిలో, గ్రామ స్థాయి వరకు తీసుకొని వచ్చేందుకు గ్రామస్థులకు కంప్యూటర్ వినియోగం మీద శిక్షణ కార్యక్రమాలు ఏమైన ఏర్పాటు చేస్తున్నారా? విద్యుత్ సరఫరాలో అంతరాయం కల్గినపుడు ఏ విధమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు? అదే విధంగా గ్రామాల్లో ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ కియోస్కోలు ఏర్పాటు చేసేందుకు నిరుద్యోగులైన సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు శిక్షణ ఇచ్చి, వాళ్ల యొక్క సేవలను వినియోగించుకుంటుందా? ఈ ప్రాసెసింగ్ ప్రాజెక్టు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఏ విధమైన సేవలు అందిస్తున్నారు? అసలు ఇప్పటివరకు ఈ టెక్నాలజీని ఎన్ని గ్రామాల్లో, ఎన్ని మండలాల్లో ఉపయోగించారు? అదే విధంగా ఎ.పి.టి.ఎస్. సేవలను ఏ విధంగా ఉపయోగించుకొంటున్నారు? ఆల్‌రెడీ 1000 జిల్లా పరిషత్ స్కూల్స్‌ల్లో కంప్యూటర్లు ఉన్నాయి. అదే విధంగా మార్కెట్ యార్డ్‌ల్లో కూడ ఉన్నాయి. వీటన్నింటిని కన్‌వర్జన్స్‌చేసి , గ్రామ స్థాయి వరకు కంప్యూటర్లను అనుసంధానం చేసే ఆలోచన ఏమైనా ఉందా?

శ్రీ బి. గోపాలకృష్ణా రెడ్డి : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పినట్లుగా నల్గొండ జిల్లా భువనగిరి, మహబూబ్‌నగర్ జిల్లాలో ఫరూక్‌నగర్‌లో ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్ ప్రాసెసింగ్ ప్రాజెక్టును సంవత్సరం కిందట చేపట్టడం జరిగింది. దీనికి గాను ఇప్పటి వరకు రూ.207.68 లక్షలు ఖర్చు పెట్టడం జరిగింది. దీనిని మండల స్థాయి వరకు విస్తరింప చేయాలనే ఆలోచన ప్రభుత్వం దగ్గర ఉంది. దీనిని 18 నెలల్లో పూర్తి చేయాలని సంకల్పించడం జరిగిందని గతంలోనే నేను చెప్పడం జరిగింది. భువనగిరి దగ్గర 885, షాద్‌నగర్ దగ్గర 247 ట్రాన్సాక్షన్స్ ఇప్పటి వరకు జరిగాయి. గ్రామ స్థాయి వరకు ఈ వ్యవస్థ ద్వారా కంప్యూటర్లను అనుసంధానం చేయాలని గౌ.సభ్యులు చెప్పారు. మేము కూడ అదే ఆలోచనతో ఉన్నాం . ఇప్పుడు హైదరాబాద్ సిటిలో ఏ విధంగా అయితే మనం ఇ–సేవా సెంటర్లను నిర్వహిస్తున్నామో అదే విధంగా గ్రామ స్థాయి వరకు కన్‌వర్జన్స్ చేసుకొని, ప్రజలకు కావలసిన బర్త్ సర్టిఫికేట్, డెత్ సర్టిఫికేట్, ఇళ్ల రిజిస్ట్రేషన్ కాపీల కొరకు ఎం .ఆర్.ఓ., ఎం .డి.ఓ. ఆఫీసులు చుట్టూ తిరగకుండా, గ్రామంలోనే అవి లభించేటట్లుగా చేయాలని ఆలోచిస్తున్నాం . అందుకుగాను అధికారులకు మేము ట్రైనింగ్ ఇస్తున్నాం . ఎం .ఆర్.ఓ., ఎం .డి.ఓ.

ఆఫీసుల్లో పనిచేసే ఉద్యోగస్తులకు కూడ ట్రైనింగ్ ఇవ్వాలనుకొంటున్నాం . ఆ విధంగా వారి సేవలను ఉపయోగించుకొని, అతి తక్కువ ఖర్చుతో మొత్తం 1100 మండలాలకు ఈ ప్రాజెక్టును వర్తింప చేయాలనుకొంటున్నాం . దీనికిగాను 100 కోట్ల రూపాయాలు ఖర్చుతో పూర్తయ్యే అవకాశం ఉందని గౌ.సభ్యులకు తెలియచేసుకొంటున్నాను.

## చెరువులు, కుంటల దురాక్రమణ

ప్రశ్న నెం.194(6932)

Sarvasri K.Laxman(Musheerabad), K.Hari Babu(Visakhapatnam) and N.Indrasena Reddy - Will the Minister for Revenue be pleased to state;

a) Whether the encrochment of Saroornagar Tank in Hyderabad City has been brought to the notice of the Government;
b) Whether it is also a fact that many tanks and ponds in the State are under encroachment; and
c) If so, the steps taken by the Government to protect the same?

MINISTER FOR REVENUE (SRI P.ASHOK GAJAPATHI RAJU):

a) Yes, Madam. There are four encroachments existing in saroornagar Tank bed. The Collector, Hyderabad has filed Land Grabbing cases against two encroachrs and in the rest of the two encroachments Land Grabbing cases are being filed.
b) No, Madam.
c) Instructions are issued from time to time to the Collectors by Government/Chief Commissioner of Land Administration to deal with encroachments in tank bed lands sternly. Government have also issued ban orders on assignment of tank bed lands including Eksal Lease.

ఉ.9.40

డాక్టర్ కె. లక్ష్మణ్: మేడమ్ స్పీకర్, మంత్రిగారు జవాబు చెబుతూ మొదటి ప్రశ్నకు సంబంధించి సరూర్ నగర్ చెరువు మాత్రమే ఆక్రమణకు గురి అయినట్లుగా ఒప్పుకోవడం జరిగింది. రెండవ ప్రశ్నకు 'లేదు' అని చెప్పారు. రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలలో ఎక్కడా చెరువులు, కుంటలు ఆక్రమణకు గురికాలేదనే స్ఫూర్తి దీనివల్ల కలుగుతుంది. వాస్తవంగా ఈనాడు వేలాది చెరువులు వాటి పూర్వాపరాలు తెలియకుండా మారుతున్నాయి. ముఖ్యంగా హైదరాబాదు శివారు ప్రాంతాలలో చాలా చెరువులు, కుంటలు కబ్జాలకు గురియై రియల్ ఎస్టేట్స్ వ్యాపారుల చేతుల్లోకి పోతున్నాయి. అక్రమ కట్టడాలుగా మారుతున్నాయి. ప్రభుత్వం ఈనాడు కోట్లాది రూపాయలను వెచ్చించి 'నీరు-మీరు' కార్యక్రమం ద్వారా చెరువుల పూడిక కార్యక్రమం చేపడుతోంది. మరొక వైపు చెరువులు ఆక్రమణకు గురి కావడమే కాకుండా , మరొకవైపు ప్రభుత్వ పరిధిలో కూడా ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. స్వయంగా ప్రభుత్వం పూనుకొని చెరువులు పూడ్చే కార్యక్రమం చేస్తున్న సందర్భాలు కూడా వున్నాయి. కొన్ని ఉదంతాలు తమ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఏవిధంగా అరికట్టగలరనేది చెప్పవలసిందిగా కోరుతున్నాను. వైజాగ్ దగ్గర వున్న హరిత వలస గ్రామంలోని చెరువును పూడ్చి , అక్కడ ప్రభుత్వమే శ్లాటర్ హౌస్ నిర్మాణ కార్యక్రమం చేపడుతున్న విషయం వాస్తవమా? అది వాస్తవమైన ట్లయితే ఆ చెరువును కాపాడడానికి ఏవిధమైన చర్యలు తీసుకుంటారు? నగర శివారు ప్రాంతంలోని ఘట్‌కేసర్ మండలంలోగల ఔషాపురం గ్రామంలో సర్వే నంబర్ 288/289లో గల 30 ఎకరాల విస్తీర్ణం గల చెరువు అన్యాక్రాంతం అయింది. దాన్ని రియల్ ఎస్టేట్ క్రింద ఫ్లాట్స్‌గా విభజించి అమ్మే కార్యక్రమం చేపట్టడం జరిగింది. దీన్ని అక్కడి యంఆర్‌వో గుర్తించి పోలీస్ కంప్లయింట్ యిచ్చి రెండు సంవత్సరాలయింది. క్రైమ్ నంబర్ 39/2001 క్రింద ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్‌లో కంప్లయింట్ నమోదైనప్పటికీ చర్యలు తీసుకోలేదు. హైదరాబాదులోని హుస్సేన్‌సాగర్ నాలా , మూసీ నాలా కూడా పూర్తిగా ఆక్రమణలకు గురి అవుతున్నాయి. ఇది రిక్రియేషన్ జోన్ అయినప్పటికీ

ఛేంజ్ ఆఫ్ యూజ్ క్రింద సర్టిఫికేట్ పొంది కమర్షియల్ అండ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లు కడుతున్నారు. ప్రభుత్వాన్ని తప్పకుండా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు: అధ్యక్షా, మన వాటర్ బాడీస్‌ను మనం ప్రొటెక్ట్ చేసుకోవాలి. అందులో భిన్నాభిప్రాయానికి తావు లేదు. దురదృష్టవశాత్తు ఈ వాటర్ బాడీస్ యింపార్టెన్స్ తెలియని వ్యక్తులు కానివ్వండి, వెస్టెడ్ యింటరెస్ట్‌లు కానీయండి ఈ చెరువులు, కుంటలు ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారు. ఎప్పుడైనా, ఎక్కడైనా జరిగినట్లు ప్రభుత్వ దృష్టికి వస్తే మేము చర్యలు తీసుకుంటున్నాము. We are taking action. We want to preserve all these water bodies, without which we will be in very serious trouble. We are facing an extreme difficult drought this year. It is imperative that these water bodies will be protected. గౌరవ సభ్యులు చెప్పిన దానికి సంబంధించి నా దగ్గర సమాచారం లేదు. నేను ఆ సమాచారం తెప్పించుకొని I will also keep the Hon'ble Member informed of this, Madam.

డాక్టర్ కె. లక్ష్మణ్: ఇది జనరల్ కాదు. చాలా ఉదంతాలు వున్నాయి.

మేడమ్ స్పీకర్: మీరు అడిగిన సమాచారం పంపిస్తామన్నారు మంత్రిగారు. సింగిల్ సప్లిమెంటరీస్ అన్నప్పుడు యింత టైమ్ తీసుకుంటే ఎలా? నేను ఎలౌ చేయడంలేదు.

DR. K.LAKSHMAN: There is no proper coordination between the departments.

MADAM SPEAKER: Please cooperate with the Chair.

డాక్టర్ కె. లక్ష్మణ్: అధ్యక్షా, మూసీ కెనాల్, హుస్సేన్‌సాగర్ కెనాల్ పూర్తిగా ఆక్రమణలకు గురి అవుతున్నాయి. సంవత్సరాల తరబడి మేము చెబుతున్నా ప్రభుత్వం నుండి చర్య లేదు.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు: అధ్యక్షా, వాటర్ బాడీస్ త్రూ ఔట్ ది స్టేట్ వున్నాయి. అక్కడక్కడ వున్న వెస్టెడ్ యింటరెస్ట్స్ , వీటి యింపార్టెన్స్ తెలియని వారు కొందరు ఈ రకంగా చేస్తున్నారు. I have made a note of them. I will get the information and keep the member informed. About the coordination between the different dedpartments we will apply our mind and try to sort out the issue.

MADAM SPEAKEKR: Question No.195(7524) is postponed at the request of the member.

### నగరి మండలానికి త్రాగునీటి సరఫరా

ప్రశ్న నెం. 196(7392)

శ్రీ ఆర్. చెంగారెడ్డి (నగరి) – గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) నగరి మండలంలో భూగర్భ జలం రసాయన ఒంవ్యర్థాల మూలంగా కలుషితమవుతున్న విషయం వాస్తవమేనా?

ఆ) నగరి మండలంలోను, ఆ పరిసర ప్రాంతాలలోను త్రాగునీటి కొరత తీవ్రంగా వున్న విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, త్రాగునీటిని శాశ్వతంగా సమకూర్చడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ( డాక్టర్ యస్. జనార్దనరెడ్డి):**

అ) నగరి పట్టణంలోని భూగర్భ జలం అద్దకం యూనిట్ల నుండి వెలువడే వ్యర్థ పదార్థాల వల్ల కలుషితమయింది. ఆ నీరు త్రాగడానికి పనికిరాదు.
ఆ) రుతుపవనాలు తరచుగా విఫలం కావడం వల్ల పట్టణంలోని వడపోతబావులు, మండలంలోని యితర వనరుల నుండి లభ్యమయ్యే నీరు తగ్గిపోయి నీటి కొరత ఏర్పడింది.
ఇ) నగరి పట్టణానికి త్రాగునీటిని సరఫరా చేయడానికి అనుగుణంగా నగరికి పిడబ్ల్యుయస్ పథకం పెంపుదల కోసం 50 కంశాతం గ్రామ పంచాయతీ నిధులతో అనావృష్టి క్రింద రు. 16 లక్షల మొత్తాన్ని మంజూరు చేయడమయింది. 5 బోరు బావులను వేయడమయింది. వీటిలో మూడు వనరుల నుండి రోజుకు 7.50 లక్షల లీటర్ల చొప్పున నీరు సమృద్ధిగా లభ్యమవుతున్నది. నగరి పట్టణానికి ఈనీరు సరిపోతుంది.

శ్రీ ఆర్. చెంగారెడ్డి: మేడమ్ స్పీకర్, మంత్రిగారు సమాధానంలో పాక్షికంగా ఒప్పుకున్నారు. నగరి పట్టణం, చుట్టపక్కల ప్రాంతాలలో తీవ్ర నీటి ఎద్దడి వుంది. ఉన్న నీటిలో కూడా కాలుష్యం వుంది. అందువల్ల అక్కడ త్రాగునీటి యిబ్బందులు వున్నట్లుగా ఒప్పుకున్నారు. చాలా సంతోషం . వారు జవాబులో ' ఐదు బోర్లు వేశాము. రెండు ఫెయిల్ అయినాయి. మూడు బోర్స్ ద్వారా సమృద్ధిగా నీరు వస్తోంది. నగరి పట్టణానికి సరిపోతుంది' అని చెప్పారు. మేడమ్ స్పీకర్, అది సత్యదూరమైన మాట. ఇంతకుముందు కుశస్థలి రివర్‌లో రాజీవ్ టెక్నాలజీ క్రింద యిన్‌ఫిల్‌ట్రేషన్ వెల్స్ వేసి , ఓవర్ హెడ్ ట్యాంక్స్ కట్టి ఆ నీటిని నగరి పట్టణానికి, చుట్టుపక్కల గ్రామాలకు , మండలానికంతా సరఫరా చేసేందుకు ఒక కార్యక్రమాన్ని రూపొందించారు. కానీ టెక్నికల్ లోపాల కారణంగా యిన్‌ఫిల్ట్రేషన్ వెల్‌వరకే పరిమితం చేసి , సబ్‌సర్ఫేస్ డ్యామ్ కట్టకుండా వొదిలి వేశారు. ఇప్పుడు తీవ్రక్షామం ఏర్పడడం వల్ల, వర్షపాతం తగ్గడం వల్ల , భూగర్భ జలాలు యింకిపోవడం వల్ల , నీటి ఎద్దడి తీవ్రంగా వుంది. నీటి ఎద్దడి నివారణకు తీసుకున్న శాశ్వత చర్యలు ఏమిటి? నీటిలో కాలుష్య నివారణ కోసం ఏ పథకాలు వేస్తున్నారు. శాశ్వత నీటి ఎద్దడి నివారణ కోసం తీసుకునే చర్యలు ఏమిటి?

డా. యన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, గౌరవనీయులైన సభ్యులు చెప్పిన విధంగా సిపిడబ్ల్యుయస్ స్కీమ్ రు. 160.3 లక్షలతో సబ్‌మెర్జిబుల్ ప్రాజెక్టు ద్వారా , దాదాపు 5 కిలోమీటర్ల దూరం నుండి , పెరేనియల్ రివర్ నుండి నగరి టౌన్‌కు నీరు యివ్వడం జరుగుతోంది. కానీ వర్షాభావ పరిస్థితుల వల్ల రివర్‌లో నీరు లేకపోవడం వల్ల ఈ స్కీమ్ కూడా ఫెయిల్ అయిన సందర్భంలో ఈ కసుమ మిట్ట నుండి, అంటే నాలుగు కిలోమీటర్ల దూరం నుండి 3.7 హెచ్‌పి మోటర్లతో 7.5 లక్షల లీటర్స్ నీరు పంప్ చేయడం జరుగుతోంది. దీనికి సంబంధించి ఫస్ట్ ఫేజ్ క్రింద రు. 10 లక్షలు, సెకండ్ ఫేజ్ క్రింద రు. 6 లక్షలు ఖర్చు చేసి, గ్రామపంచాయతీ డ్రౌట్ నిధుల నుండి కూడా ఖర్చు చేసి పూర్తి చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. అంతే కాకుండా నగరి కాన్‌స్టిట్యుయెన్సీలో డ్రౌట్ క్రింద 87 వర్క్స్ , స్పెషల్ ప్రోగ్రామ్ క్రింద 47 వర్క్స్ చేపట్టడం జరిగింది. ఇంకా ఎక్కడైనా నీటి ఎద్దడి వుంటే , ప్రతి జిల్లాకు డ్రౌట్ నిధులు కేటాయించడం జరిగింది. మా దృష్టికి వస్తే మేము వెంటనే కలెక్టర్స్‌కు ఆదేశాలు యిచ్చి నీటి ఎద్దడి తీర్చడానికి ప్రయత్నిస్తాము.

శ్రీ ఆర్ . చెంగారెడ్డి: అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్నకు సరిగా సమాధానం రాలేదు. కాలుష్య నివారణ కోసం తీసుకునే చర్యలు ఏమిటి? నీటిలో పొల్యూషన్ వుందని, త్రాగడానికి వీలులేదని వారే ఒప్పుకున్నారు. అందువల్ల బోర్స్ వేసినట్లుగా చెప్పారు. నీటిలో కాలుష్య నివారణకు తీసుకునే శాశ్వత చర్యలేమిటి?

ఉ.9.50

డా.ఎన్. జనార్ధనరెడ్డి :- అక్కడ డైయింగ్ ఇండస్ట్రీ ఉంది. అందువల్ల పొల్యూషను జరుగుతోంది. డైయింగ్ ఇండస్ట్రీ ఎఫ్లుయెన్సెస్‌ను ఏ విధంగా డిస్‌పోజల్ చేయాలో అధికారులకు ఆదేశాలిచ్చి కంట్రోల్ చేయమని చెబుతాము. నగరి మండలంలో గాని, నియోజకవర్గంలో గానీ ఎక్కడైనా నీటి ఎద్దడి ఉంటే నిధులు సమకూర్చి, తగు చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :- సబ్ సర్ఫేస్డ్ డ్యాం నిర్మాణం చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా? కృష్ణాపురం ప్రాజెక్టు డెడ్ స్టోరేజీ వాటర్‌ను పుత్తూరు, కావేటినగరం, నగరికి ఇవ్వడానికి ప్రభుత్వం వద్ద ప్రతిపాదనలు ఉన్నాయి. వాటిని ప్రభుత్వం ఆమోదిస్తుందా?

డా. ఎన్. జనార్ధనరెడ్డి :- సబ్ సర్ఫేస్డ్ డ్యాం నిర్మాణం గురించి అడిగేరు. పరిశీలిస్తాము. మిగిలినవి కూడా ఆలోచిస్తాము.

## ఆల్మట్టినుండి ఆంధ్రప్రదేశ్‌కు నీటి విడుదల

ప్రశ్న నెం. 197(6450)

సర్వశ్రీ కోళ్ల అప్పలనాయుడు(ఉత్తరాపల్లి), కె. హరిబాబు – గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ఆల్మట్టి నుండి నీటిని విడుదల చేయవలసిందిగా కర్ణాటక ప్రభుత్వాన్ని కోరిందా?
ఆ) అయితే, కర్ణాటక ప్రభుత్వం ఇచ్చిన సమాధానం వివరాలు ఏమిటి?
ఇ) నీటికి బదులుగా విద్యుత్‌ను సరఫరా చేస్తామని ప్రభుత్వం ప్రతిపాదన చేసిందా?
ఈ) అయినచో అందుకు సంబంధించిన వివరములెవ్వి?

**భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ కె. శ్రీహరి) :-**

అ) అవునండీ. ఆల్మట్టి నుండి 45 టిఎంసిల నీటిని విడుదల చేయవలసిందిగా 30-9-2002 తేదీన కర్ణాటక ప్రభుత్వాన్ని కోరడమయింది. ఆ తర్వాత 5-12-2002 తేదీన కనీసం 37 టిఎంసిల నీటిని విడుదల చేయవలసిందిగా కోరడమయింది.
ఆ) ఇంత వరకూ, కర్ణాటక ప్రభుత్వం సమాధానం ఇవ్వలేదు.
ఇ) అవునండీ.
ఈ) విడుదలైన నీటితో ఉత్పత్తి అయిన విద్యుత్తును పంచుకోవచ్చునని కర్ణాటక ప్రభుత్వానికి తెలియచేయడమయింది. ఆ తర్వాత, 12-12-2002 తేదీన, ఒక వారం రోజులలో నీటిని విడుదల చేసినట్లయితే శ్రీశైలంలో నీటి మట్టం 830 అడుగులకు చేరుకోగలుగుతుంది. తద్వారా దశల వారీగా 125 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చునని తెలియపరచడమయింది.

శ్రీ కోళ్ల అప్పలనాయుడు :- అధ్యక్షా, ఈనాడు కరువుతో రాష్ట్రం అలమటిస్తున్న పరిస్థితులలో మనకు హక్కుఉన్న కృష్ణా నదీ జలాలను మనం సంపాదించుకోవలసిన అవసరం ఉంది. మంత్రి గారు చెప్పిన కారణాలు వాస్తవమే. అయినప్పటికీ ఈ ప్రాజెక్టు పై కేంద్ర ప్రభుత్వాన్ని గాని, అక్కడున్న బోర్డును గానీ సంప్రదించి, త్వరగా ఈ కార్యక్రమం పూర్తి చేయాలని

కోరుతున్నాను. ఎందుకంటే మనకున్న హక్కులకు ఇతరులు అడ్డు తగిలితే దానికి కావలసిన ప్రయత్నం చేస్తూ, కేంద్ర ప్రభుత్వాన్ని, వాటర్ బోర్డును త్వరితంగా సంప్రదించి, నీరు అందించడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, మహబూబునగరు, నల్గొండ, ఖమ్మం, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో సాగునీటి అవసరాలకు కృష్ణా నదిపై ఆధారపడి ఉన్నారు. అయితే ఈ సంవత్సరం రాష్ట్రంలో తీవ్రమైన కరువు ఏర్పడటం వల్ల వర్షాభావం వల్ల ఈ 6 జిల్లాలలో త్రాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ కర్ణాటక ప్రభుత్వాన్ని కనీసం 37 టిఎంసిల నీటిని వదలాలని డిసెంబరులో కోరడం జరిగింది. అనేక పర్యాయాలు మన ముఖ్యమంత్రి గారు, కర్ణాటక ముఖ్యమంత్రి గారితో స్వయంగా మాట్లాడటం, ఢిల్లీలో, దావోస్‌లో చెప్పడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రధాని వాజ్‌పేయి గారు ఆంధ్రప్రదేశ్‌కు నీరివ్వాలని కర్ణాటకను కోరడం జరిగింది. రాష్ట్రానికి సంబంధించిన కాంగ్రెసు పార్టీలో కొందరు నాయకులు కర్ణాటకను ఒప్పించి, నీళ్ల ఇప్పించవలసిందిగా కోరినట్లు వార్తాపత్రికలలో చూశాము. నేను స్వయంగా డిసెంబరులో బెంగుళూరులో ఆ ముఖ్యమంత్రి గారిని, వారి నీటి పారుదల మినిస్టరు గారిని కలవడం జరిగింది. ఎన్ని రకాల విజ్ఞప్తులు చేసినప్పటికీ, ఇక్కడున్న పరిస్థితి వివరించి చెప్పినప్పటికీ కర్ణాటక ప్రభుత్వం నుంచి ఏ రకమైన సానుకూల స్పందన రాలేదని తెలియజేస్తున్నాను. అయితే కృష్ణా నదిలో ఉన్న నీటిని జాగ్రత్తగా పొదుపుగా వాడుకుంటూ ఈ 6 జిల్లాలలో త్రాగునీటి సమస్యను, నీటి ఎద్దడిని పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది.

## నాంపల్లిలోని హజ్‌హౌస్‌లో ఖాళీ అంతస్థులు

ప్రశ్న నెం.198(5904-వి)

శ్రీ అసదుద్దీన్ ఓవైసీ (చార్మినార్)- గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) హైదరాబాదులోని నాంపల్లి వద్ద హజ్ హౌస్‌లో ఖాళీ ఫ్లోర్లను అద్దె పద్ధతి పైన కార్యాలయాలకు కేటాయిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) సదరు హజ్ హౌస్ సెల్లార్‌ను కూడా కొన్ని కార్యాలయాలకు కేటాయించాలనుకుంటున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, వాటి వివరాలు ఏమిటి? కేటాయింపులో జాప్యానికి గల కారణాలేమిటి?

**ఉన్నత విద్య, అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ ఎస్.ఎండి. ఫరూఖ్):-**

అ) అవునండీ.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

**<u>( అక్బర్ ఉర్దూ ....)</u>**

جناب اکبر الدین اویسی۔ میں وزیر اقلیتی بہبود سے تین سوالات کرنا چاہتا ہوں سب سے پہلے آپ حج ہوز کی پہلی منزل کو کیوں کرائے پر نہیں دیئے جسکی وجہہ سے وقف بورڈ کو مالی نقصان ہوا ہے۔ دوسرا سوال یہ ہیکہ حج ہوز کی عمارت متنازعہ بنی ہوئی ہے کرایہ پر دینے کیلئے حکومت اوروقف بورڈ میں تنازعہ چل رہا ہے - وقف بورڈ کی زمین پر حج ہاؤز بنایا گیا حکومت یہ کہتی ہے کہ اس کا روپیہ اس عمارت کو بنانے کیلئے لگا ہے اس لئے یہ عمارت حکومت کی ہے - وقف بورڈ کے قانون میں صاف اورواضح ہے کہ جو بھی وقف بورڈ کی زمین پر عمارت تعمیر کی جاتی ہے وہ وقف بورڈ کی ہو جاتی ہے - حج ہاؤز جو تعمیر کیا گیا ہے وہ زمین وقف بورڈ کی ہے درگاہ اسحاق مدنی رحمتہ علیہ، وشاکھاپٹنم کی زمین فروخت کی گئی جس کے روپیہ سے یہ حج ہاؤز تعمیر کیا گیا ہے لہذا حج ہاؤز وقف بورڈ کا ہے - اردو اکیڈیمی اور اقلیتی فائنانس کارپوریشن کو کتنے کرایہ پر دیا گیا اور ان سے کتنا deposit لیا گیا - حج ہاؤز کی دیکھ بھال کیلئے جو کمیٹی بنائی گئی ہے وہ غیر دستوری ہے - فوری اس کمیٹی کو ختم کردیا جائے اور خالی منزلوں کو کرایہ پر دیا جائے جس سے وقف بورڈ کو تقریباً ڈیڑھ کروڑ روپیئے کی آمدنی ہو سکتی ہے -

---

శ్రీ ఎన్.ఎండి. ఫరూఖ్ :- మేడమ్ స్పీకర్, దీనికి రెండుసార్లు టెండర్లు పిలిచాము. రెండుసార్లూ లోయెస్ట్ టెండర్సు వచ్చాయి. నిన్న ఒక మీటింగు కండక్ట్ చేదామని ఒవైసీ గారిని, కాంగ్రెసు వారిని, మావాళ్లనూ పిలిచాను. ఎవరూ రాలేదు. అందువల్ల మీటింగు మళ్లీ పోస్టుపోన్ చేశాము. మళ్లీ మీటింగు పెట్టి టెండర్ రీకాల్ చేశాక, టెండరు శాటిస్ఫై అయితే, టెండరు ఆమోదించడం జరుగుతుంది. అక్కడ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఉర్దూ అకాడమీ ఉన్నాయి. ప్రతి నెలా వారు రూ.40 వేలు రెంట్ ఇస్తున్నారు. ఆ ప్రాపర్టీ వక్ఫ్ బోర్డుకు చెందినది. ప్రాపర్టీ విషయంలో డిస్ప్యూట్ లేదు. నేను వక్ఫ్ మినిస్టరుని. వారు బహుశా మరిచిపోయి వుంటారు. మినిస్టరుగా నాకు రైట్ ఉంది. వక్ఫ్ బోర్డు ప్రాపర్టీని మినిస్టరుగా పర్యవేక్షిస్తున్నాను. డిస్ప్యూట్ లేదు. హాజ్ హౌస్ దాదాపు రూ.10 కోట్లు కట్టడం జరిగింది. దానిలో ప్రభుత్వం డబ్బు రూ. 5 కోట్లు ఉంది. వైజాగ్ స్థలానికి సంబంధించి డబ్బు మాత్రమే వక్ఫు బోర్డుది. నిన్న మీటింగు పెడితే ఎవరూ రాలేదు. మళ్లీ మీటింగుకు రీకాల్ చేస్తాను. వస్తే టెండరు ఫైనలైజు చేస్తాము.

**ఉ 10 . 00**

## హైదరాబాదు యూసఫ్‌గుడలోని ప్రభుత్వ భూమి దురాక్రమణ

ప్రశ్న నెం.199(6238)

Sri M.V. MYSURA REDDY(Kamalapuram), SRI J.C. DIWAKAR REDDY(Thadipathri), SRI T. JEEVAN REDDY(Jagityala), SRI B. SARAIAH(Warangal), SRI KANNA LAXMINARAYANA(Pedakurapadu), SRI SAMBANI CHANDRASEKHAR(Palair) AND P. RAMACHANDRA REDDY(Pileru) - Will the Minister for Revenue be pleased to state :

a) Whether the Government are aware of the fact that sixteen acres of Government land in Survery No. 128/1 in Yousufguda of Hyderabad, worth crores of rupees, has been encroached by some private individuals ?
b) Whether it it also a fact that the officials of Revenue Department have encouraged the encroachers indirectly by not claiming the land with proper records ; and
c) If so, the action taken by the Government in the matter ?

**MINISTER FOR REVENUE ( SRI P. ASHOK GAJAPATHI RAJU ) :**

a) No Madam.
b) No Madam.
c) Does not arise.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :– స్పీకర్ మేడమ్, మంత్రి గారు లేదండీ, ఉత్పన్నం కాదండీ అని జవాబులిచ్చారు. మీ ఉద్దేశం అది ప్రభుత్వ భూమి కాదా? వివాదం ఏమీ లేదా? వివాదం ఉందా లేక ప్రభుత్వ భూమి కాకపోతేనే ఇక్కడ రైతు బజారు యూసఫ్‌గూడాలో ఆ సర్వే నెం.లో నిర్మించాలనుకున్నారా? దీనికి సమాధానం చెబితే తర్వాత నా సప్లిమెంటరీ అడుగుతాను.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, the above land located in 128/1 in yousufguda is a patta land belongs to Smt.U.Nirmala Devi. This is information available with me.

డా ఎం వి మైసూరా రెడ్డి ః స్పీకర్ మేడమ్, ఈ భూమి పట్టా ల్యాండ్ అంటున్నారు గానీ వుమెన్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో 1985–87 మధ్య కోర్టులో వివాదంలో వున్న విషయం వాస్తవమా ? అప్పుడు వుమెన్ వెల్ఫేర్ డైరెక్టరు, జగ్గయ్య అనే అధికారితో లీగల్ సెల్ ఏర్పాటుచేసి, ఈ భూమి విక్రయించడానికి ప్రయత్నం చేసిన విషయం వాస్తవమా ? 87 లో అప్పుడు ఉన్న డైరెక్టర్ జగన్నాధ నాయుడు ఫెన్సింగ్ వేయడానికి ఒప్పుకున్నారు . కోర్టుకు పోవడానికి అది కారణమా ? దీని పక్కనే వుమెన్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ స్వయం సమృద్ధి మహిళా శిల్పారామం పేరుతో ప్రైవేటు వ్యక్తి మల్లిఖార్జున రావుకు ఇవ్వడానికి ప్రయత్నం చేసిన మాట వాస్తవమా ? ఈ వివాదం మొత్తం 85–87 లో కోర్టులో జరిగింది . దీనికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ పి అశోక గజపతి రాజు ః అధ్యక్షా, ఈ సర్వే నెంబరులో చాలా లిటిగేషన్ ఉన్న మాట వాస్తవం . . The above land located in 128/1 in Yousufguda is a patta land and belongs to Smt. U. Nirmala Devi. That is as per the record. Right now, I have now idea about this. There is no information available with me. It is not even mentioned in the question.

There are some things that have gone to court. There are writ petitions on this and most of them fall under urban Land Ceiling Act. The matter has gone to the Supreme Court. There is one SLP filed in the Supreme Court. It has also been declared as surplus land under the Urban Land Ceiling Act. The people who are fighting against the Government in the Supreme Court have mentioned in the Supreme Court that they are approaching the Government. But they have not approached the Government so far. So, we do not know. So, we have asked Advocate on Record to move to the Supreme Court. If once it is cleared stating that it is a surplus land, thenit can be taken over under the Urban Land Ceiling Act.

డా ఎం వి మైసూరా రెడ్డి ః స్పీకర్ మేడమ్, ప్రభుత్వం సమాధానం సభను తప్పుదోవ పట్టించింది . మంత్రిగారు ఇంతకుముందు ఏమీలేదని సమాధానం చెప్పారు . మాకున్న సమాచారం ప్రకారం రెవిన్యూ అధికారులు, మునిసిపల్ కార్పొరేషన్, రిజిస్ట్రేషన్ శాఖ, పట్టణ భూ గరిష్ఠ పరిమితి కమీషన్ అధికారులు పోటీపడి కబ్జాకు దారి చేస్తున్నారు . మంత్రిగారు ఇప్పుడు ఒప్పుకున్నారు, అర్బన్ ల్యాండ్ సీలింగ్ క్రింద సర్‌ప్లస్ ల్యాండ్ అని డిస్‌ప్యూట్స్ కోర్టులో ఉందనీ, సమాధానంలో ఏమీ లేదని మీ ఎదురుగానే చెప్పారు . ఇప్పుడు సుప్రీంకోర్టులో లిటిగేషన్ ఉందని చెప్పారు . అధికారులు తప్పుదోవ పట్టించి, ఆ భూమి ప్రైవేటువ్యక్తులకు ధారాదత్తం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు . అక్కడ బిల్డింగు నిర్మాణం అయింది, ఇంతవరకు సిబ్బంది కండ్లు మూసుకుని ఉన్నారని ప్రభుత్వదృష్టికి తెస్తున్నాము . దీనిపై ప్రభుత్వం చర్య తీసుకోవలసింది పోయి అధికారులు చెప్పిన సమాధానం మాకు ఉల్లేఖించడం బాగాలేదు . దీనిపై ఎటువంటి చర్య తీసుకుంటున్నారు ? హౌస్‌కమిటీ వేస్తే ఈ సమస్య మీద పూర్తి పరిష్కారానికి అవకాశం ఉంటుంది . మంత్రిగారు చెప్పే సమాధానం కాంట్రడిక్టరీగా ఉంది . అధికారులు మంత్రిగారిని తప్పుదోవ పట్టిస్తున్నారు . అందుకని సభాసంఘం వేస్తే నిజాలు బయటకు వస్తాయి .

SRI P. ASHOKA GAJAPATHI RAJU : Madam Speaker, I could not understand this demand ? It is a private land and comes under Urban Land Ceiling Act. It is declared as surplus. There are lot of transactions that have taken place. At present, it is under litigation. Some people have tried illegally to put up some structures in that place and they were demolished. The Government is going to take care about its property. There is no question about it. We have a Urban Land Ceiling Act. Necessary

GOs have been issued and lots of people have taken punishment. So, there is no question of allowing anything illegally.

MADAM SPEAKER: Question No.200(6973) postponed at the request of the Member.

## ఆర్.ఎమ్.పి. వైద్యుల వృత్తికి గుర్తింపు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 200 – ఎ ( 7626 –జడ్)

సర్వశ్రీ ఎన్ రఘువీరా రెడ్డి, పి వేణుగోపాల రెడ్డి(రాయదుర్గ్) , బి నారాయణ రెడ్డి(అనంతపూర్), వై.జి. శివరామ రెడ్డి(ఉరవకొండి), కె . సూర్యప్రతాప రెడ్డి (ధర్మవరము)– గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) రాష్ట్రంలో ప్రాక్టీసుచేస్తున్న ఇండియన్ సిస్టం ఆఫ్ మెడికల్ ప్రాక్టీషనర్ల , సంఖ్య ఎంత ?

ఆ) వారి వృత్తిని గుర్తించవలసిందిగా ఈ డాక్టర్లు ఏవైనా విజ్ఞప్తులు చేశారా ?

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలేవి ?

**వైద్య, ఆరోగ్య కుటుంబసంక్షేమ శాఖ మంత్రి (డా కోడెల శివప్రసాద రావు)ః**

అ) ఆంధ్ర బోర్డులో ఆయుర్వేద, హోమియోపతిలకు, బోర్ ఆఫ్ ఇండియన్ మెడిసన్, ఇండియన్ సిస్టం ఆఫ్ మెడికల్ ప్రాక్టీషనర్ల సంఖ్య 28 . 2 . 2003 నాటికి ఈ క్రిందివిధంగా ఉంది .

సంస్థాగత అర్హతపొందిన వారు ఆయుర్వేదంలో 5777, యునానిలో 2582, హోమియోలో 7174 కాగా ప్రకృతి వైద్యంలో 255 మంది వున్నారు . సంస్థాగేతేతర అర్హత పొందినవారు ఆయుర్వేదంలో 9420, యునాని 2425, హోమియో 1998, ప్రకృతి వైద్యం 47 మంది కాగా ఈ మొత్తం ఆయుర్వేదంలో 15,197, యునానిలో 5007, హోమియోలో 9170, ప్రకృతి వైద్యంలో 302 మంది వున్నారు .

ఆ)రిజిస్టర్డు మెడికల్ ప్రాక్టీషనర్లందరూ వారి సంబంధిత వైద్య విధానాలలో మెడికల్ ప్రాక్టీచేసుకోడానికి అర్హులు .

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి ః అధ్యక్షా, ఆర్ఎంపి డాక్టర్లు , గ్రామాలలో ప్రాక్టీసు చేస్తూ దాదాపు 30 వేల మంది దాదాపు 15, 20 సంవత్సరాల నుండి గ్రామీణ ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నారు . వారి సేవలను ప్రభుత్వం కూడా అనేక సందర్భాలలో వినియోగించుకుంటున్నది . ఫ్యామిలీ ప్లానింగ్, ఎయిడ్స్ ఎవేర్‌నెస్, మలేరియా ఎరాడికేషన్, మెడిసెన్స్ ఇమ్యునైజేషన్ , టిబి కంట్రోల్ వంటి నేషనల్ ప్రోగ్రామ్స్‌లో వారిని ఉపయోగించుకుంటున్నారు . ఒకవైపు ఉపయోగించుకుంటూనే ఈ మధ్య విపరీతంగా హె రాస్‌మెంట్ పెరిగింది . సెపరేట్ స్క్వాడ్ వేసినట్లు పేపర్లో వచ్చింది . అరెస్ట్ చేస్తున్నారు . హెరాస్‌మెంట్ చేస్తున్నారు . ఇది వాస్తవం అని మంత్రిగారు ఒప్పుకుంటారనుకుంటాను . వాళ్లు గ్రామాలలో 24 గంటలు పేదలకు అందుబాటులో వున్నవారు . మీరు ఎన్నిచేసినా వారి సేవలు ప్రజలకు అవసరం ఉంది . వారిని గ్రామాల నుండి విత్‌డ్రా చేస్తే ప్రజలకు ఇబ్బంది వస్తుంది . ఇప్పటికే డాక్టర్లు, ప్రజల నిష్పత్తిలో చాలా తేడా వుంది . ఈ ఉన్న 30 వేల మందిపై కొరడా ఝుళిపిస్తే ఈ అంతరం ఎక్కువగా పెరిగే ప్రమాదం ఉంది .

ఉ.10.10

ఈవాళ వారికి అవసరమైన రిఫ్రెషింగ్ కోర్సులు నిర్వహించి, ట్రైనింగ్ ఇచ్చి, వారి పరిమితమైన సేవలను ఉపయోగించుకోవాలి. ఎం.బి.బి.ఎస్., డాక్టర్లు చేసే వైద్యం వారు చేయవలసిన అవసరం లేదు. చిన్న చిన్న జబ్బులు వస్తాయి. గ్రామీణ ప్రాంతాలలో వాటిని అటెంప్ట్ చేయడానికి వారి యొక్క పరిమితమైన సేవలను వినియోగించుకోవడానికి వారికి చట్టపరమైన భద్రత కల్పించవలసిన అవసరం వుంది.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

ఎం.బి.బి.ఎస్., డాక్టర్లే అన్నిటికీ వైద్యం చేయలనేది కాదు. The ground realities are such that -- ఈవాళ ఎం.బి.బి.ఎస్., డాక్టర్లు మనకు తగినంతమంది లేరు. ఈవాళ 30,000 మంది ఆర్.ఎం.పి.డాక్టర్ల సర్వీసులను గవర్నమెంట్ ఉపయోగించుకుంటోంది. ఇదే ప్రభుత్వం 1999 ఎలక్షన్లకు ముందు, వారి అసోసియేషన్స్‌కు హామీ ఇచ్చారు.

(డా. డి.శివరామ్‌చే అంతరాయం )

MADAM SPEAKER: (Addressing Dr. D. Sivram) The Minister is there. He is capable to answer.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : ఆర్.ఎం.పి.డాక్టర్లను హెరాస్ చేయకుండా వారి సర్వీసులకు గుర్తింపును ఇస్తామని ఒక స్పష్టమైన హామీని గతంలో ఇచ్చారు. వారేమీ ఉద్యోగాలు అడగడం లేదు. బీదవారికి ఇబ్బంది లేకుండా గవర్నమెంట్ నుంచి ఒక గుర్తింపు అడుగుతున్నారు, వారు చేసే పరిమితమైన సేవలకు గుర్తింపును ఇస్తారా ?

డా. కోడెల శివప్రసాదరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు రఘువీరా రెడ్డిగారు డాక్టర్ కాకుండానే డాక్టర్ల గురించి చాలా ఎక్కువగా మాట్లాడుతున్నారు. Being a Doctor, I know that the services rendered by the non-medical people are harmful. ఎందుకంటే నేను నా జవాబులో మెన్షన్ చేసినట్లుగా సుమారు 15,000 మంది ఆయుర్వేద, యునాని, హోమియోపతి, నేచురోపతి వైద్యం, డాక్టర్‌గా ఎటువంటి క్వాలిఫికేషన్స్ లేకుండానే, ప్రాక్టీస్ చేస్తున్నారని చెప్పాను. ఇవి గణాంకాలకు అందినవి మాత్రమే. గణాంకాలకు అందని వారు సుమారు 2, 3 లక్షలకు పైగానే వున్నారు సిటీలో కాని, పల్లెటూళ్లలో కాని. వారు అక్కడ ప్రజలతో కలిసిపోయి, కొంతమంది డాక్టర్ల దగ్గర పనిచేసిన అనుభవంతో, హెరిడిటరీగా ఫాదర్ దగ్గర నేర్చుకుని వైద్యం చేస్తున్నారు. దానివల్ల జరిగే మేలు కన్నా కీడే ఎక్కువగా వుంది.

ఉదాహరణకు ఒక డాక్టర్ ఎం.బి.బి.ఎస్. కలకత్తా అని పేరు పెట్టుకుని ఆపరేషన్స్ చేస్తూ, పెద్ద ఎస్టాబ్లిష్‌మెంట్ పెట్టుకుని, లేబొరేటరీ పెట్టుకుని ప్రజలను మోసం చేస్తున్న పరిస్థితి వుంది. వారు వైద్యం చేయకపోతే ప్రజలకు వైద్యం అందక మాత్రమే ఇబ్బంది కలుగుతుంది కాని తప్పుడు వైద్యం చేస్తే ప్రజల ప్రాణాలు పోతాయి. ఈ ఆర్.ఎం.పి.లు, పి.ఎం.పి.లు ఫస్ట్ ఎయిడ్ వరకే పరిమితం అయితే బాగుంటుంది. కాని ఫాలో అప్ కోసం, మందులు వాడడం వరకూ -- the so-called Registered Medical Practitioners are not private practitioners. వారు ఆ పేరు వాడుకుంటున్నారు. వారి పాత్ర లిమిటెడ్‌గా ఉపయోగించుకుంటే ప్రజలకూ మంచిది, వారికీ మంచిది. కాని వారు ఆ పరిమితిని మించి చేస్తున్నారు కాబట్టి దానిని అరికట్టవలసి వస్తోంది. వారి పాత్ర పరిమితమని వారు గుర్తెరగడం లేదు.

అసోసియేషన్స్ పేరుతో మాల్ ప్రాక్టీస్ చేస్తున్న విషయాలు మనకు తెలుసు. 10% మంది మాత్రమే వారి బాధ్యత గుర్తెరిగి వున్నారు. మిగతావారు ప్రజలతో కలసిపోవడంవల్ల డాకర్ ఇక్కడే దొరుకుతున్నాడు కదా అని ప్రజలు అనుకుంటున్నారు. కాని వారి వల్ల నష్టమే జరుగుతోంది కాని లాభం మాత్రం ఏమీ చేకూరదు. 1996 సంవత్సరంలో ఒక పరీక్ష పెట్టి 10,000 మందిని సర్టిఫికెట్స్ మీద ప్రాక్టీస్ చేసుకోమని చెప్పారని అన్నారు. అటువంటి ఆలోచన ప్రస్తుతం ప్రభుత్వానికి లేదు. 1994లో కాంగ్రెస్ ప్రభుత్వం వున్నపుడు, అప్పటి హెల్త్ మినిస్టర్ రోశయ్య గారు ఒక హామీ ఇచ్చారు. వీరికి మళ్లీ పరీక్ష పెడతామని కాని వారు దానిని ఫుల్‌ఫిల్ చేయలేదు.

ప్రభుత్వం ఇటువంటి వారికి మళ్లీ పరీక్ష పెట్టి కాని, సర్టిఫికెట్ ఇచ్చి కాని వారిని రెగ్యులరైజ్ చేసి వైద్యంలో పెట్టే ఉద్దేశ్యం లేదు. ఎందువల్లనంటే, దానివల్ల సమాజానికీ, ప్రజలకూ నష్టం జరుగుతోంది. వారు డ్రెస్సింగ్ చేయడం, ఇన్‌జెక్షన్స్ ఇవ్వడం వంటి చిన్న చిన్న పనులకు పరిమితమైతే పరవాలేదు కాని బోగస్ డిగ్రీలు, బోగస్ పేర్లతో ఆపరేషన్స్ చేసి ప్రజల ఆరోగ్యానికి భంగం కలిగిస్తున్నారు కాబట్టి వారి మీద చర్య తీసుకోవలసి వస్తోంది. అంత కంటే ఎక్కువగా మేము వారిని ఎంకరేజ్ చేయడం లేదు.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : అధ్యక్షా, బోగస్ సర్టిఫికెట్స్ తీసుకునే వారి మీద చర్య తీసుకుంటే మాకు అభ్యంతరం ఏమీ లేదు. వారిని, వారి పరిమితికి మించి, శక్తికి మించి, వైద్యం చేయడంలో ఎంకరేజ్ చేయమని అడగడం లేదు. గవర్నమెంట్ వారి సేవలను నేషనల్ ప్రోగ్రామ్స్‌లో ఉపయోగించుకుంటున్నారు. మంత్రిగారు 30,000 మంది కాదు, లక్షల మీద వారి సంఖ్య వుందని అంటున్నారు. వారికి అవసరమైతే రిఫ్రెషింగ్ కోర్స్‌లను కండక్ట్ చేసి ట్రైనింగ్ ఇవ్వండి. వారు ఎంత వరకు వైద్యం చేయవచ్చు అనే దానిని డిఫైన్ చేయండి. ఆ విధంగా డిఫైన్ చేసి, వారికి ఆశ్రయం కల్పించాలి, వారి సేవలను ఉపయోగించుకోవాలి కాని ఒక్కసారిగా లక్షలాది మందిని తీసివేస్తామని అంటే చాలా అన్యాయం.

డా. కోడెల శివప్రసాదరావు : అధ్యక్షా, మీ ద్వారా వారిని అడుగుతున్నాను. ఇన్నోసెంట్‌గా చిన్న చిన్న ప్రక్రియల ద్వారా, ప్రమాదం కాని వైద్యం చేసే డాక్టర్ల జోలికి మేము పోవడం లేదు. ఉదాహరణకు బత్తిన సోదరులు ఆస్మా జబ్బుకు చేప మందును ఇస్తున్నారు, అలాగే పుత్తూరు వైద్యం పేరుతో కట్లు కడుతున్నారు, జాండీస్‌కు వైద్యం చేస్తున్నారు. ఆ విధంగా సాంప్రదాయబద్ధంగా వైద్యం చేసే వారి జోలికి మేము పోవడం లేదు. ఆ విధంగా కాకుండా పెద్ద ఎస్టాబ్లిష్‌మెంట్ పెట్టుకుని, బోగస్ డిగ్రీలను తగిలించుకుని, ఆపరేషన్లు చేసి, ఆ తరువాత ఏమి చేయాలో తెలియక, ప్రజల ఆరోగ్యానికి భంగం కలిగించే వారి జోలికి మాత్రమే మేము వెళుతున్నాము. అటువంటి వారిని సర్టిఫై చేసి రెగ్యులరైజ్ చేస్తే, ప్రజలకు నష్టం కలుగుతుంది కాబట్టి అటువంటి వారిని మేము పర్మిట్ చేయడం లేదు.

## తెనాలిలో జిల్లా కోర్టు బెంచ్ ఏర్పాటు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.200-బి(7626-యు)

శ్రీమతి జి.ఉమ(తెనాలి) -గౌరవనీయులైన న్యాయ, కోర్టుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) పెద్ద పట్టణాలలో జిల్లా కోర్టు బెంచిలను ప్రారంభించడానికి హైకోర్ట్ అంగీకరించిన విషయం వాస్తవమేనా ?

ఆ) అయితే, తెనాలిలో అట్టి బెంచిని ప్రారంభించే ప్రతిపాదన ఏదైనా వుందా ?

**న్యాయ, కోర్టుల శాఖా మంత్రి ( శ్రీ పి.చంద్రశేఖర్ ):**

అ) అవునండీ

ఆ) జిల్లా ప్రధాన కార్యస్థానానికి దూరంగా అదనపు జిల్లా సెషన్స్ కోర్ట్‌ను ఏర్పాటు చేసే ప్రతిపాదనను హైకోర్ట్ పరిశీలించి పెద్ద పట్టణాలలో 12 అదనపు జిల్లా, సెషన్స్ కోర్టులను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. వాటిలో గుంటూరులోని తెనాలి ఒకటి. ఆంధ్రప్రదేశ్‌లో వివిధ రకాల 971 కోర్టుల ఏర్పాటు కోసం హైకోర్టు ఎప్పటికప్పుడు సిఫార్సు చేసింది. తెనాలిలో 6వ అదనపు జిల్లా, సెషన్స్ కోర్ట్ ఏర్పాటు చేసే విషయం కూడా ఇందులో చేరి వుంది. ఈ 971 కోర్టులన్నింటినీ ఏర్పాటు చేయడానికి సుమారు రు.1000 నుండి రు.1500 కోట్ల వరకూ ఖర్చవుతుందని అంచనా వేయడమైంది. ఆర్థిక సహాయం కోసం కేంద్ర ప్రభుత్వానికి లేఖ వ్రాయడం జరిగింది. అయితే తాము ఏదేని అదనపు మొత్తాన్ని సమకూర్చే పరిస్థితిలో లేమని కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది.

డా. జి.ఉమ : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్ట్ ఏర్పాటుకు ప్రతిపాదించిన పట్టణాలలో తెనాలి కూడా వుందని అన్నారు. అలాగే హైకోర్ట్ కూడా సిఫార్స్ చేసిందని చెప్పారు. ఈ రోజు గుంటూరు జిల్లాలో తెనాలి రెవిన్యూ డివిజన్‌కు వున్న ప్రాముఖ్యతను గుర్తుంచుకోవాలి. ముఖ్యంగా బార్ అసోసియేషన్ నుంచి, ప్రజల నుంచి అనేకసార్లు విజ్ఞప్తులు ఇవ్వడం జరిగింది. ఆర్థికపరంగా ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వస్తేనే అక్కడ బెంచ్ ఏర్పాటు చేస్తామని అంటున్నారు. గుంటూరుకు ఏవైతే 10 ఫాస్ట్ ట్రాక్ కోర్ట్‌లను శాంక్షన్ చేయడం జరిగిందో, వాటిలో కనీసం ఒక్కటైనా తెనాలి రెవిన్యూ డివిజన్‌లో, తెనాలిలో ఏర్పాటు చేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

ఆర్థిక పరంగా పెద్దగా ఇబ్బందులు లేవు, అకామడేషన్ కూడా ఇవ్వడానికి మేము సిద్ధంగా వున్నాము కాబట్టి దానిని పరిశీలించి ఒక ఫాస్ట్ ట్రాక్ కోర్ట్‌ను తెనాలిలో ఏర్పాటు చేయాలని కోరుతూ, దాని మీద గౌరవ మంత్రిగారు స్పందించి, తగు చర్యలను చేపట్టి ఎప్పటిలోగా ఏర్పాటు చెస్తారో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ పి.చంద్రశేఖర్ : గౌరవ సభ్యురాలు ఆ మేరకు రైటింగ్‌లో ఇస్తే, హైకోర్ట్‌కు పంపిస్తాము.

డా. జి.ఉమ : ఆల్‌రెడీ దీని మీద రిప్రజెంటేషన్ కూడా గౌరవ మంత్రిగారికి ఇవ్వడం జరిగింది, ఏవైతే శాంక్షన్ అయి వున్నాయో, వాటిలో ఒక్క కోర్ట్‌ను తప్పకుండా తెనాలి పట్టణంలో ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

SRI P. CHANDRASEKHAR: We will enquire the matter with the High Court.

MADAM SPEAKER: Question Hour is over. Now, zero hour.

## జీరో అవర్

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, మూలిగే నక్కపై తాటిపండు పడినట్లుగా వుంది పరిస్థితి. ఇది రెవిన్యూ మినిస్టర్‌గారి పరిధిలోకి వస్తుందని అనుకుంటాను. రెవిన్యూ మినిస్టర్‌గారు లేరు, ఫైనాన్స్ మినిస్టర్‌గారు వున్నారు. ఆయన దగ్గర నుంచి డబ్బు వెళ్లాలి కాబట్టి వారినే నోట్ చేసుకోమని కోరుతున్నాను.

ఉ.10.20

వడగళ్ల బీభత్స సమస్యగురించి చిన్న పేరాను చదువుతాను. తెలంగాణా, రాయలసీమ, కోస్తా ఆంధ్ర జిల్లాల్లో అనేకచోట్ల సోమవారం కురిసిన వడగండ్ల వానతో మెదక్‌లో నలుగురు, నెల్లూరులో ఇద్దరు, నల్గొండలో ఇద్దరు, కడపలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. అక్కడంతా పంటలు నష్టపోవడం జరిగింది. 120 మంది గాయపడ్డారు.వీరిలో నల్గొండ జిల్లాకు సంబంధించి 100 మంది, వరంగల్‌లో 20 మంది ఉన్నారు. నల్గొండ జిల్లాలోపడిన వడగండ్ల వాన ఒక్కొక్కటి 5 కిలోల బరువు ఉంది. మెదక్ జిల్లాలో కొన్ని గ్రామాలలోఅడుగు ఎత్తు వరకూ వడగండ్లు, భూమి మొత్తాన్ని కమ్మేసింది. ఈ వడగండ్ల వాన చాలా అతలాకుతలం చేసింది. సామాన్య మానవుడు ఇక్కట్లపాలయినాడు. దీనివల్ల మెదక్ జిల్లాలోగజ్వేల్, దౌలతా బాద్, కొండపాక మండలాలలో నలుగురు చనిపోవడం జరిగింది. దాదాపు 1,000 ఎకరాల పంట నష్టం జరిగింది. ముఖ్యంగా వరి, కాయగూరలకు సంబంధించి కోట్లాది రూపాయల నష్టం అంటున్నారు.

నల్గొండ జిల్లాలో రాజంపేట మండలంలో 100 మందికి గాయాలు అయినాయి. సింగారం గ్రామంలో ఒకరు చనిపోయారు. లింగంపల్లి మండలంలో వందలాది పశువులు చనిపోయాయి. నల్గొండ జిల్లాలో 50 మంది కార్మికులు పని చేస్తున్న వారికి తీవ్రమయిన గాయాలు అయ్యాయి. వరంగల్ జనగామలో 20 మందికి గాయాలు అయ్యాయి. కడప జిల్లాలో ఓబులవారిపల్లెలో ఒకరు చనిపోయారు. పుల్లంపేట మండలంలో ఒకరు చనిపోయారు. వందల ఎకరాలలో అరటి, బొప్పాయితోసహా పూర్తిగా నష్టపోయారు. ఒక్కో ఎకరానికి రు.50,000 నుండి రు.60,000 నష్టం వచ్చింది. ఒక పంచాయితీ సర్పంచ్ ఉదయం నాతో ఫోన్‌లో మాట్లాడారు. ఆ ఒక్క పంచాయితీకే రు.1 కోటి నష్టం వచ్చిందన్నారు. గుంటూరు దుగ్గిరాల శాసనసభ్యులు కూడా ఈనాడు ఉదయం నాతో మాట్లాడారు. ఆయన అక్కడే ఉన్నారు. ముఖ్యంగా మొక్కజొన్న దాదాపు కొన్ని వేల ఎకరాలలో , ఎకరానికి రు.20,000 వరకూ వారికి ఇంకో పది రోజులలో వస్తుందని అనుకొన్నప్పుడు ఈ విధంగా పంట పూర్తిగా నాశనం అయింది.

పల్నాడు ప్రాంతంలో మిర్చి బాగా దెబ్బతింది. పోయిన వారం రోజుల క్రితం కరీంనగర్‌లో ఇటువంటి పరిస్థితే వచ్చింది. అనంతపురం జిల్లాలో మూడు రోజుల క్రితం మడకసిర ప్రాంతంలో ఒకరు చనిపోవడం, అక్కడ పంటలన్నీ బాగా నష్టపోవడం జరిగింది. ఈ పిడుగులవల్ల వడగండ్ల వాన వల్ల చాలా మంది చనిపోవడం, పశువులు చనిపోవడం, పైర్లు నష్టపోవడం జరిగింది. చాలా ఎక్కువగా నష్టం జరిగింది. ప్రభుత్వం వెంటనే స్పందించి చనిపోయిన వారికి ఎక్స్ గ్రేషియా కల్పించడం, చని పోయిన పశువులకు ఎక్స్‌గ్రేషియా కల్పించడం, పంట నష్టానికి ఇన్సూరెన్స్‌ద్వారా ఆదుకోవాలి. ఏ మేరకు పైరు నష్టం జరిగిందో, ఆ మేరకు తప్పకుండా వారికి సహాయం కల్పించాలి. ఈనాడు రైతు ఉన్న పరిస్థితిలోబ్రతకడానికి ఇబ్బందయినప్పుడు మూలిగే నక్క మీద తాటిపండు పడినట్టుగా చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్న రైతులకు ఇదొక దెబ్బ. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి వీరిని ఆదుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ వడ్డే శోభనాదీశ్వరరావు: గౌరవ ప్రతిపక్షనాయకులు ఇచ్చిన సమాచారాన్ని రాష్ట్ర వ్యాప్తంగా సమగ్రంగా తెప్పించుకుని, ఉన్నటువంటి దీర్ఘకాలిక సూత్రాల ప్రకారంగా నష్టపోయిన వ్యకులు, రైతు సోదరులు, పశువులు అన్నింటికి సహకారం అందిస్తాము.

శ్రీ కె. సత్యనారాయణ: అధ్యక్షా, ఈ ఇండస్ట్రీస్ మినిస్టర్ సభలో లేరు. అనేకసార్లు ఈ విషయాన్ని ప్రస్తావించాను. దీని మీద చర్య తీసుకోవడం లేదు. ఆషియాలో ఒక పెద్ద ఇండస్ట్రియల్ బెల్ట్‌గా పటాంచెరువు బెల్ట్‌ను గుర్తించారు. అక్కడ చాలా భారీ పరిశ్రమలు వచ్చాయి. చాలాఅభివృద్ధి జరుగుతోందని ఆశిస్తున్న క్రమంలో ఈరోజు 80 శాతం ఇండస్ట్రీలు అక్కడ బంద్ ఉన్నాయి. అవి తెరిపించడానికి చర్యలు తీసుకోవాలని అనేకసార్లు విజ్ఞప్తి చేశాము. అక్కడ ఏ చర్యలు తీసుకోవడం లేదు. అదేకాకుండా, ప్రభుత్వ ప్రజా ధనాన్ని అక్కడ ఎలా అమ్ముతున్నారంటే మిషన్లను స్క్రాప్ క్రింద కోసి అమ్ముతున్నారు. ప్రభుత్వ స్థలాలను ప్లాట్లుగా చేసి అమ్ముతున్నారు. ఈఅక్రమాలను ఆపి ప్రజాధనాన్ని రక్షించాలి. కార్మికులకి రావలసిన బకాయిలు కూడా

చెల్లించకుండా అమ్ముతున్నారు, దీనిని ఆపాలి. అనేక సార్లు మంత్రిగారిని కోరడం జరిగింది. అక్కడ రెవ్యూ చేసి ఇవన్నీ క్లియర్ చేయాలని , చర్య తీసుకోవాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఈనాడు ప్రభుత్వ రంగంలో ఏ.పి. స్కూటర్స్ కంపెనీ, ఆల్విన్ వాచ్ కంపెనీలను మూసి వేశారు. వాటిని తెరిపించడానికి ప్రభుత్వం ఏ విధంగా చర్యలు తీసుకుంటుంది. దాని మీద వెంటనే చర్యలు తీసుకోవాలి. వేలాది మంది కార్మికులు ఈనాడు రోడ్ల మీదపడి ఉంటున్నారు. ప్రభుత్వ ఆస్తులు కోట్లాది రూపాయల నష్టం. అక్కడ వాచ్ ఐటెమ్స్, బంగారం అన్నీ అక్కడే పడిఉన్నాయి. దానికి రక్షణ ఏమిటి? కోట్లాది రూపాయల ఆస్తులు, భూములు ఉన్నాయి. అవి ఎవరికి పనికి రాకుండా అక్రమణలకు, దొంగతనాలకు గురవుతున్నాయి. వాటిని రక్షించాలని ఎన్ని సార్లు ప్రయత్నించినా కూడా రానందున ఈనాడు జీరో అవర్‌లో ప్రస్తావిస్తున్నాను. ఆ విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాను. వేలాది మంది కార్మికులను రక్షించడానికి ప్రభుత్వం సత్వరం చర్య తీసుకోవాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా.ఎన్. జనార్ధనరెడ్డిః గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. ఇది ఇద్దరు మంత్రులకు సంబంధించింది. ఇద్దరికి సమాచారాన్ని అందించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

SriSAYYAD SAJJAD

جناب سید سجاد- قلعہ گولکنڈہ میں گورنمنٹ ہاسپٹل جو پانچ ایکڑ زمین پر بنا ہوا ہے اس کی بلڈنگ انتہائی مخدوش حالت میں ہو گئی ہے وہاں پر عوام کیلئے کسی قسم کوئی سہولتیں نہیں ہیں - وہاں پر ماہر امراض کے ڈاکٹرس جیسے گیناکالوجیٹ، کارڈیالوجسٹ اور ای این ٹی دن میں صرف تین گھنٹے ہی دیکھتے ہیں- ان ڈاکٹرس کی خدمات 24 گھنٹوں کیلئے رکھی جائے- اگر کسی وقت specialist doctor کی ضرورت پڑ جائے تو انھیں دواخانے سے فون کرنے کیلئے فون کی سہولت نہیں ہے- جس کی وجہ سے کافی تکلیف ہو رہی ہے- وہاں پر بہت ہی غریب لوگ رہتے ہیں - میں منسٹر صاحب سے درخواست کرتا ہوں کہ وہ میرے ساتھ اس ہاسپٹل کا دورہ کریں تو وہاں کے تمام حالات سے آگاہ ہو جائیںگے-

---

డా.కోడెల శివప్రసాదరావుః గౌరవసభ్యులు సజ్జాద్‌గారు చెప్పింది నోట్ చేసుకున్నాను. దానిని విచారించి తగిన ఏర్పాట్లు చేస్తామని తమ ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ఈ వడగండ్లవాన గురించి వారుచెప్పారు. కొన్ని విషయాలు అదనంగా చెప్పవలసి ఉంది కాబట్టి చెబుతాను. జిల్లా పత్రిక చూసినట్లయితే, నల్గొండ జిల్లా కి సంబంధించి వందలాది గొర్రెల, మేకల మృతి. నిమ్మ, బత్తాయి తోటలు మొత్తం ఎక్కడికక్కడ నష్టపోయి రైతులు కోలుకోలేని పరిస్థితిలో దెబ్బతిన్నారు. మంత్రిగారు నోట్ చేసుకున్నామన్నారు. ఏది చెప్పినా అదే మాట. చావుకు, పెళ్లికి ఒకే మంత్రం చదువుతామంటే ఎలా? దయచేసి వారిని చెప్పమనండి. నా నియోజకవర్గంలో కట్టమూరు మండలంలో పిట్టంపల్లి, ఇస్మైల్‌పల్లి, పానుగుల గ్రామాలలో తీవ్రంగా పరిస్థితి ఉంది. ఒక రైతుకు తోటంతా పోయి లక్ష రూపాయల వరకూ నష్టం జరిగింది. ఏడుస్తున్నారు. ఈవిషయంలో మంత్రి ఏ రకమయిన చర్యలు తీసుకుంటారో చెప్పాలి. విద్యుత్ పోల్స్ కూలిపోయి విద్యుత్ లేక అంధకారంగా ఆ ప్రాంతమంతా తయారయింది. వారిని ఏ విధంగా ఆదుకోడానికి ప్రయత్నం చేస్తారు. కనీసం ఇప్పుడయినా రైతుకు ఈ కరెంట్ విషయంలో ఒక డైరెక్షన్ ఇచ్చి, పెస్టిసైడ్స్ విషయంలో సహకరించాలి. తోటలకు సంబంధించిన పంటలన్నీ మొత్తం పోయాయి. దీనికి సంబంధించి

ప్రత్యేకంగా ఏదయినా స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. ఇంతకుముందు ఇంద్రసేనారెడ్డిగారు మట్లాడినప్పుడు వ్యవసాయ శాఖామంత్రి స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. దానికి ఇది జోడించి ఒకటి, రెండు మాటలు చెబితే రైతుకు కొంత ఊరట కలగడానికి వీలుంది. దయచేసి ఆ విధంగా చేయాలని కోరుతున్నాను.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావుః తప్పనిసరిగా గౌరవసభ్యులు ప్రస్తావించిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరుగుతుంది. దానిపై చర్యలు తీసుకుంటాము.

## అర్జీల సమర్పణ

శ్రీ యం. మారప్ప(ఆలూర్)ః అధ్యక్షా, టి.బి. హాస్పిటల్‌ను ఐ.డి హాస్పిటల్‌కు మార్పు గురించి

( మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు )

ఉ.10.30

Sri B.Srinivas Reddy(Ongole) : Regarding regularisation of services of the employees working for the various vocational institutions in the State...

( మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు )

శ్రీ ఆనం వివేకానందరెడ్డి :- అధ్యక్షా, జిల్లా గ్రంథాలయ సిబ్బందికి దాదాపు 16 నెలల నుండి రూ. 20 లక్షల పెన్షన్, గ్రాట్యుటీ బాకీ ఉన్నారు. దీనికి సంబంధించిన పిటీషన్.

( మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు )

MADAM SPEAKER: All the papers are deemed to have been laid on the Table.

## సభా సమక్షంలో ఉంచిన పత్రము

"A copy of the 81st Annual Report and Accounts of the Singareni Collieries Company Limited for the year 2001-2002, in compliance with Section 619-A (3) of the Companies Act, 1956"

## ప్రకటన

## శాసన సభ్యుడు శ్రీ ఆర్.సాయినాధ్ గౌడ్ అరెస్టు మరియు విడుదల గురించి

MADAM SPEAKER: I am to announce to the House that Sri R. Sainath Gowd, MLA, who was arrested at 9.30 A.M. on 15-03-2003 in Cr.No. 19/2003 Under Section 151 Cr.P.C.,. while he along with others stopped certain trains as part of rail roko programme at Guntakal Railway Station in demanding to link Bellary-Tornakal line in Guntakal Division, was released on bail on the same day.

## 2003-04 సం.నకు గాను వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్)

## గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. **XXXI (31)** – పంచాయత్‌రాజ్

అభ్యర్థన నెం. **XXXII (32)** – గ్రామీణాభివృద్ధి

అభ్యర్థన నెం. **XVII (17)** – మునిసిపల్ పరిపాలన మరియు పట్టణాభివృది

SRI N. JANARDHAN REDDY: Madam Speaker, I beg to move:

"That the Government be granted a sum not exceeding R. 2352,53,75,000/- under Dmand No. XXXI (31) – Panchayat Raj"

"That the Government be granted a sum not exceeding Rs. 775,61,47,000/- under Demand No. XXXII (32) – Rural Development"

SRI B.V.MOHAN REDDY: Madam Speaker, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 937,53,76,000/- under Demand No. XVII (17) – Municipal Administration and Urban Development".

MADAM SPEAKER: The demands are moved.

Cut Motions from 508 to 667 are deemed to have been moved.

## సంతాప ప్రతిపాదన

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీసభ్యులు శ్రీరాజాసాగి కృష్ణమూర్తి రాజు గారి మృతి పట్ల

మేడమ్ స్పీకర్ : " ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ రాజాసాగి కృష్ణమూర్తి రాజు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది".

వీరు 1989-94వ సంవత్సరంలో విశాఖపట్నం జిల్లా నర్సీపట్నం నియోజకవర్గమునకు శాసనసభ సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు కొంత కాలం ఎమ్.ఎల్.సి. గా పనిచేశారు. వీరు 1970లో ఏటికొప్పాక సుగర్స్ ఛైర్మన్‌గా ఎన్నికై 11 సంవత్సరాల పాటు అదే పదవిలో ఛైర్మన్‌గా కొనసాగారు. వీరు 1984లో కోట ఉరట్ల కో-ఆపరేటివ్ బ్యాంకుకు చైర్మన్‌గా పనిచేశారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు 2003, మార్చి 14వ తేదీన మరణించారు. వీరి వయస్సు 63 సంవత్సరములు.

వీరి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషముల పాటు మౌనం పాటిద్దాము.

( సభ రెండు నిమిషాల పాటు మౌనం పాటించింది.)

MADAM SPEAKER: Now tea break for ten minutes.

(The House then adjourned for tea break for ten minutes at 10.34 a.m.)

( టీ విరామానంతరం సభ తిరిగి ఉదయం గం. 10.51 ని.లకు సమావేశమైనది. )

( శ్రీ ఎమ్. వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు . )

## స్పెషల్ మెన్షన్

శ్రీ ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి (కోదాడ) :- అధ్యక్షా, మీ ద్వారా పంచాయత్ రాజ్ మంత్రి గారికి తెలియజేస్తున్నాను. ఇప్పుడు వారు హౌస్‌లో లేరు. ఇది డ్రింకింగ్ వాటర్‌కు సంబంధించిన విషయం . నా నియోజక వర్గంలో చాలా గ్రామాలలో త్రాగు నీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది. ప్రత్యేకంగా దొండపాడు వంటి 10 వేల జనాభా పైన గల గ్రామాలలో గత మూడు మాసాలుగా ప్రజలు నీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. అందుచేత వారు చాలా ఆందోళన చేస్తున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం స్పందించక పోవడం దురదృష్టకరం . దొండపాడు, చింతలపాలెం, గుడిమల్కాపురం వంటి గ్రామాలకు గ్రౌండ్ వాటర్ కూడా లేదని తెలియజేస్తున్నాము. అక్కడ బోర్స్ వేసినప్పటికీ బోర్స్‌లో నీరు పడటం లేదు. ఆ గ్రామాలకు రెండు కి.మీ దూరంలోనే కృష్ణా నది ఉంది. కాబట్టి వారికి డ్రింకింగ్ వాటర్ నిమిత్తం కృష్ణా నది నుంచి లిఫ్ట్ ద్వారా వాటర్ ఏర్పాటు చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. మునగాల మండలం నేలమర్రి గ్రామం, మాదారం గ్రామాలలో కూడా ఈ ప్రాబ్లెం ఉంది. కాబట్టి తగు విధంగా చర్యలు తీసుకుని అక్కడ డ్రింకింగ్ వాటర్ ఏర్పాటు చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేసుకుంటున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్ :- అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. వారికి చెబుతాను.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు

### 1. ప్రైవేటు వైద్య, దంతవైద్య కళాశాలల ఏర్పాటు చేయడం గురించి

డా. కె. లక్ష్మణ్ :- అధ్యక్షా, మన రాష్ట్రంలో ప్రైయివేట్, సొంత కళాశాలలకు సంబంధించి మంత్రి గారు ఇచ్చినటువంటి నోట్‌లో వివరాలు చూసిన తర్వాత మొట్టమొదట మన రాష్ట్రంలో 9 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 1300 మంది విద్యార్థులు ఉన్నారని, ఈ కళాశాలలలో, ఆ తర్వాత కేంద్రం ప్రైవేట్ కళాశాలలకు అనుమతి ఇవ్వడంతో దాదాపు 1552 మెడిసెన్ సీట్లతో, 80 డెంటల్ సీట్లతో కొనసాగుతున్నటువంటి ఈ వైద్య విద్యా విధానంలో సీట్లు స్వల్పంగా లభ్యం కావడం వల్ల విద్యార్థులు, మెడిసెన్, డెంటల్ విద్యను నేర్చుకునే నిమిత్తం వేరే రాష్ట్రాలకు మన రాష్ట్రం నుంచి విద్యార్థులు వెళుతున్నారు. పెద్ద మొత్తంలో డబ్బు చెల్లించడం వల్ల ఆ రాష్ట్రాలు మన యొక్క విద్యార్థుల అవసరాలను ఆసరాగా చేసుకుని సొమ్ము చేసుకుంటున్నాయి. మన రాష్ట్రం ఈ అవకాశాన్ని కోల్పోతున్నదని భావించి, మన రాష్ట్రంలో కూడా ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలను ఏర్పాటు చేసుకునేందుకు, బిఎడ్ కళాశాలలను పెట్టుకునేందుకు ప్రభుత్వం అనుమతిని ఇవ్వడం జరిగింది. విద్యార్థులను ప్రోత్సహించడానికి , వారి సౌకర్యార్థం ప్రభుత్వం ప్రైయివేట్ రంగానికి అవకాశం ఇవ్వడం గురించి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. అయినప్పటికీ ఈ రోజు మన రాష్ట్రంలో దాదాపు 62 వేల పైచిలుకు ఇంజనీరింగ్ సీట్లు ఉన్నాయి. దాదాపు 217 ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నాయి. ఆ విధంగా మన రాష్ట్రంలో ఇంజనీరింగ్ విభాగంలో ప్రయివేట్ రంగం నెలకొల్పబడింది. ఆ అనుభవాలను పరిగణనలోకి తీసుకుని , తర్వాత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ , టీచింగ్ ఫ్యాకల్టీ, నాన్ టీచింగ్ ఫ్యాకల్టీ, టెక్నీషియన్స్ విషయాలను అన్నిటినీ పరిగణనలోకి తీసుకుని, మన రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని వైద్య కళాశాలలను ఏర్పాటు చేయడంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని మేము భావిస్తున్నాము.

ఎందుకంటే మెడిసెన్‌లో 1552 సీట్లు లభ్యమయ్యే పరిస్థితి నుంచి ఈ రోజు దాదాపు 2,700 సీట్లు లభ్యమయ్యే విధంగా ఈ రోజు విద్యార్థులకు అవకాశం కల్పించడం జరిగింది. డెంటల్ కాలేజ్ సీట్లు 80 నుండి 960 కి ఈ రోజు మనం పెంచుకోవడం జరిగింది. ఆ తర్వాత కేవలం ఈ మెడిసెన్ , డెంటల్‌లో 5 ప్రాంతాల వారికి మనం అవకాశం కల్పిస్తామని

చెప్పడం జరిగింది. ప్రస్తుతం జిల్లాకు ఒక మెడికల్ కాలేజి, డెంటల్ కాలేజి పేరిట ప్రయివేట్ నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. దాదాపు 25 అప్లికేషన్స్ వచ్చాయి. వాటిని పరిగణనలోకి తీసుని, మారుతీ కమిటీ యొక్క సిఫారసు మేరకు వాటిని మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు రెకమెండ్ చేయడం జరిగిందని ఈ నోట్‌లో తెలియజేయడం జరిగింది.

వాస్తవంగా ఈ రోజు మన రాష్ట్రంలో ఉన్నటువంటి టీచింగ్ ఫ్యాకల్టీ ని దృష్టిలో పెట్టుకుని మన రాష్ట్రం మొత్తంలోనే కాకుండా దేశం మొత్తంలో ఉన్న మెడికల్ కాలేజీలకు అనుగుణంగా టీచింగ్ ఫ్యాకల్టీ లభ్యం అవుతున్నదా లేదా అన్న దానిని పరిగణనలోకి తీసుకోవలసి ఉంది. చాలా వరకు టీచింగ్ స్టాఫ్ గురించి మనం ఇంజినీరింగ్ కాలేజీలలో అనుభవించడం జరిగింది. రూరల్ ఏరియాలలో ఉన్న ఈ కాలేజ్‌లకు ఈ టీచింగ్ ఫ్యాకల్టీ గురించి ఎవరూ ప్రాధాన్యం ఇవ్వడంలేదు. అర్బన్ ఓరియెంటెడ్‌గా ఉన్నటువంటి అర్బన్ లో ఈ నాడు కాలేజీలకు ప్రాముఖ్యత ఇచ్చి చాలా వరకు అర్బన్ ఏరియాలకు పరిమితం అయ్యారు. రూరల్ ఏరియాలలో ఉన్న ఇంజనీరింగ్ కళాశాలలో టీచింగ్ ఫ్యాకల్టీ విషయంలో ఉన్న ఇబ్బందులు ప్రభుత్వ దృష్టికి అనేకసార్లు తెచ్చారు. ఆ పరిస్థితి ఇక్కడ మెడికల్ కాలేజీలకు వచ్చినప్పుడు కూడా ప్రస్తుతం ఉన్నటువంటి సమాచారం దేశ వ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజ్‌ల ఫ్యాకల్టీ టీచింగ్ స్టాఫ్‌కు అనుగుణంగా టీచింగ్ స్టాఫ్ లభ్యం కావడం లేదు. ఆ దృష్ట్యా చూస్తే ఈ రోజు ఉన్నటువంటి కాలేజీలలో చాలా వరకు టీచింగ్ స్టాఫ్ డూప్లికేషన్ జరుగుతున్నదని తెలియజేస్తున్నాను.

ఉ.11.00

ఎవైల్‌బుల్‌గా ఉన్నటువంటి టీచింగ్ స్టాఫ్ అనేక కళాశాలలకు వెళ్లడం వచ్చేటటువంటి కాలేజీస్‌కి అనుగుణంగా టీచింగ్ స్టాఫ్‌ను ముఖ్యంగా ఫ్యాకల్టీని కూడా ఏర్పాటు చేసుకోవలసిన అవసరం వుంది. ఈ దిశలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు మంత్రిగారు స్పష్టంగా చెప్పవలసిన అవసరం వుంది. మనకు ఉన్న సమాచారం మేరకు డిపార్టుమెంట్సులో ప్రమోషన్సు చాలా పెండింగ్‌లో ఉండడంవల్ల అందరికి అవకాశాలు రాకపోవడం ఆ విధంగా కొరత ఉన్నటువంటి విషయాన్ని మీకు తెలియచేస్తావున్నాను. సుప్రీం కోర్టు ఉత్తర్వులు వచ్చిన తరువాత డేట్ ఆఫ్ జాయినింగ్ కన్సిడర్‌లోకి తీసుకోవాలని డిగ్రీ పొందిన డేట్‌ను పరిధిలోకి తీసుకోవాలని ఆ వివాదంలో డిపార్టుమెంటు ప్రమోషన్సు పెండింగ్‌లో ఉన్నటువంటి విషయాన్ని మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఇలాంటి విషయాలను మనం ఆలోచించవలసిన అవసరం ఎంతైనా అవసరం వుంది. ఇటీవల బిఇడి కాలేజీలు అనుమతి పొందే విషయంలో మన ప్రభుత్వం కనీసం 5,6 మార్లు ఎన్‌సిటిఇ వారి దృష్టికి వెళ్లడం , ఎన్‌సిటిఇ వారు అనేక పర్యాలు కూడా ఇక్కడ ఉన్నటువంటి ఫ్యాకల్టీ లో సరైనటువంటి ఎకడమిక్ నార్మ్స్ ఫుల్‌ఫిల్ చేయడంలేదని, కావలసినటువంటి ఎక్స్‌పీరియన్సు స్టాఫ్ లేకపోవడంవల్ల అక్కడ ప్రిన్సిపల్, స్టాఫ్ కొరత ఉన్న పేరు మీద 4,5 పర్యాయాలు తిరిగి రాష్ట్రానికి పంపించిన విషయాన్ని మనం అనుభవించడం జరిగింది. టీచింగ్ స్టాఫ్ దరఖాస్తు పెట్టుకున్న అనేక కళాశాలల్లో డూప్లికేషన్ జరుగుతున్న విషయాన్ని ఎన్‌సిటిఇలో, ఇంజనీరింగ్ కాలేజిలో అనేక మందిని కనుగొనడం జరిగింది. అదే పరిస్థితి మెడికల్ కాలేజిలకు వచ్చినప్పుడు స్టాఫ్‌కు సంబంధించిన రిక్రూట్‌మెంటు వచ్చినప్పటికి అనేక కళాశాలల్లో కూడా వాళ్లు యూనివర్శిటీలో పేర్లు నమోదు చేసుకొని వాళ్లు వివిధ కళాశాలల్లో రిక్రూట్ అయినట్టుగా చూపించారు. కేవలం నార్మ్స్ ఫుల్‌ఫిల్ చేయడానికి జరుగుతుంది తప్పితే శాశ్వతంగా పర్మినెంటు రిక్రూట్‌మెంటు జరుగుతున్నట్లుగా మనకు కనబడడం లేదు. ఆ విధంగా చూసినట్లయితే అనుమతి కోసం స్టాఫ్ ఆన్ రోల్సు చూపించడం అనుమతి పొందిన తరువాత ఇబ్బంది కల్గుతుంది. ఈ ఇంజనీరింగ్ కళాశాలల్లో అనుభవిస్తున్నారు. మిగతా కోర్సులలో అనుభవిస్తున్నారు. రేపు ఈ యొక్క కొరతను మిగతా కళాశాలల్లో తీర్చడానికి ప్రభుత్వం ఏ విధంగా ఆలోచన చేస్తున్నదనే విషయాన్ని చెప్పవలసిన అవసరం వుంది. క్లాస్‌ఫోర్ ఎంప్లాయిస్, టెక్నీషియన్సు కొరత చాలా స్పష్టంగా కనిపిస్తోంది. రేపు ఈ కళాశాలలు వచ్చినప్పుడు కూడా కావలసిన ల్యాబ్ టెక్నీషియన్సు, అసిస్టెంట్సు వివిధ ప్యారా మెడికల్ కోర్సులలో కావలసినటువంటి స్టాఫ్ లభ్యం కాకపోవడం వల్ల ఈ కళాశాలల , అసుపత్రుల అవసరం మేరకు ప్యారా మెడికల్ స్టాఫ్ లభ్యంగా లేరు. దానిని పూర్తి చేసుకొని తీసుకొనేటటువంటి చర్యలు

ఆల్టర్‌నేట్‌గా ప్రభుత్వం సూచించవలసిన అవసరం కూడా ఎంతైనా వుంది. ఇటీవల సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన తరువాత ఈ ప్రయివేటు కళాశాలల్లో లేదా మైనారిటి ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్యూషన్సులో , ఎయిడెడ్ కళాశాలల్లో రేపు రాబోయే కళాశాలల్లో కూడా ఫీజ్ స్ట్రక్చర్‌ను పొందుపర్చి దానిని స్పష్టం చేయవలసిన అవసరం వుంది. ట్రాన్స్‌పరెన్సీ కూడా ఉండాల్సిన అవసరం వుంది. అడ్మిషన్సు ప్రాసెస్ సిస్టమ్‌ని కూడా చేపట్టాలని అనుకుంటున్నారు అది కూడా స్పష్టం చేయాల్సిన అవసరం వుంది. ఈ రోజు కామన్ ఎంట్రన్సు ద్వారా ఎగ్జామినేషన్సు నిర్వహించి మెరిటోరియస్ స్టూడెంట్సును రూల్ ఆఫ్ రిజర్వేషన్ కాపాడుతూ అడ్మిషన్ ప్రక్రియ కొనసాగుతుంది. కొన్ని కళాశాలల ధోరణి అడ్మిషన్సు ప్రక్రియ కొనసాగే విధానానికి ప్రభుత్వ అజమాయిషీ లేకుండా ఉండే దానికి జరుగుతున్నట్లుగా మనకు తెలుస్తోంది. మెడికల్ కాలేజీలు, డెంటల్ కాలేజిలు కూడా ఫీజ్ స్ట్రక్చర్ విషయంలో అడ్మిషన్సు ప్రాసెస్, మేనేజమెంటు కోటా, దీనికి కావలసిన టీచింగ్, నాన్ టీచింగ్ రిక్రూట్‌మెంటు ప్రాసెస్, అందులో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు తీరు, నియమనిబంధనలను కూడా సూటిగా చెప్పవలసిన అవసరం వుంది. ఇంజనీరింగ్ కళాశాలల్లో అడ్మిషన్సు విషయంలో ఇంకా మీమాసంలో మనం కొట్టుమిట్లాడుతున్నాము, సుప్రీం కోర్టు తీర్పు అనంతరం ప్రక్రియను చెప్పడానికి సంశయిస్తున్నాము, మార్గదర్శక సూత్రాలను మెడికల్ కాలేజిలు, డెంటల్ కాలేజిలకు వర్తింప చేసేదానికి ఖచ్చితంగా అమలు చేయడానికి తగు జాగ్రత్త తీసుకోవలసిన అవసరం వుందని నేను భావిస్తున్నా ను. టీచింగ్ రిక్రూట్ జరుగుతున్నది, దీనిని ప్రభుత్వం ఖచ్చితంగా it should make sure that staff should be made permanent in those colleges. లేకపోయినట్లయితే ఒక కాలేజిలో పేరు నమోదు చేసుకొని ఇంకో కాలేజిలో అనుమతి కోసం పేర్లు ఎన్‌రోల్ చేసుకున్న ఉదంతాలు చూడడం జరిగింది. అటువంటివి అరికట్టడానికి కూడా ప్రభుత్వం వైపు నుంచి తీసుకొన్న చర్యలను స్పష్టం చేయవలసిన అవసరం వుంది. కొన్ని ప్యారామెడికల్ కోర్సులు అనాటమీ, ఫిజయాలజీ, బయోకెమ్స్ట్రి, ఫార్మకాలజి, ఇవి అన్నీ పిజి కోర్సెస్ వీటికి ప్రత్యేకంగా అవకాశాలు కల్పించేటప్పుడు టీచింగ్ సైడ్ కూడా వీరికి అవకాశాలు పొందుపర్చి తగు చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. ఈ మెడికల్ కాలేజ్‌లు, ప్యారా మెడికల్ కాలేజిలు పూర్తి ఇతరత్రా మిగతా పి.జి.కోర్సెస్ కూడా ఇంటర్‌డ్యూస్ చేయవలసిన అవసరం వుందని చెప్పి మేము భావిస్తున్నాము. టెక్నీషియన్సు యొక్క షార్టేజస్‌వల్ల కూడా అనేక కళాశాలు హాస్పటల్సు బేసిక్ నీడ్ వుంది. ల్యాబ్ అసిస్టెంటు, ల్యాబ్ టెక్నీషియన్సు కొరత కూడా స్పష్టంగా వుంది. ప్రత్యేకంగా కొన్ని కోర్సెస్ పొందుపర్చడం ఈ మెడికల్ కళాశాల్లో వారికి అవకాశాలు కల్పించినట్లయితే అది బాగుంటుందని సూచిస్తున్నాను. ప్రయివేటు మెడికల్ కాలేజిలలో పి.జి. కోర్సెస్ కూడా ఇంటర్‌డ్యూస్ చేసి ప్రభుత్వం దీని విషయంలో సానుకూలంగా ఆలోచన చేయవలసిన అవసరం వుంది. గతంలో కూడా ప్రభుత్వం ఎస్యూరెన్సు ఇచ్చింది.ఈరోజు చాలా వరకు సూపర్‌స్పెషాలిటీ హాస్పటల్సు ఉస్మానియా, గాంధీ లాంటి హాస్పటల్సులో ఎండోక్రానాలజీ ఒక సీటుకు అవకాశం కల్పిస్తామని గతంలో చెప్పారు. దానికి కావలసిన పూర్తి ఎక్విప్‌మెంటు ఉన్నప్పటికి కూడా దానికి కావలసిన పరికరాలు, ఎక్విప్‌మెంటు పొందుపర్చినా ఇప్పటివరకు ఇంకా పెండింగ్‌లో ఉంది . ఈ సూపర్‌స్పెషాలిటీస్‌లో ఉన్నటువంటి నెఫ్రాలజీ, గ్యాస్ట్రానిమీ, ప్లాస్టిక్‌సర్జరీ ఇవి అన్ని ప్రయివేటు కళాశాలల్లో పూర్తి స్థాయిలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో ముందుకు వచ్చినట్లయితే వీటి విషయంలో ప్రభుత్వం ఏమి ఆలోచన చేయడానికి సిద్ధంగా వుందని మీ ద్వారా కోరుతున్నాను. ముఖ్యంగా బయోకెమిస్ట్రీ, ఎనాటమీ, ఫిజియాలజి, మెడికల్ లెవెల్ ఎక్యూట్ షార్టేజి మనకు కనిపిస్తోంది. వాటిని కూడా హ్యూమన్‌బయోకెమిస్ట్రీ కోసం హ్యూమన్‌బయో అనాటమీ కోసం ప్రత్యేకంగా పిజి స్థాయిలో కోర్సెస్ ఇంటర్‌డ్యూస్ చేయడానికి ప్రభుత్వం వైపు నుంచి తీసుకొనేటటువంటి చర్యలు తెలియపరిస్తే బాగుంటుంది.

ఉ.11.10

ఇతర రాష్ట్రాలకు మన విద్యార్థులు వలసపోతునానరు కాబట్టి వారికి కూడా అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతోనే ఈ చర్యలన్నీ తీసుకుంటున్నారు, అనుమతి ఇస్తున్నారు. మాకు ఈ విషయంలో రెండవ ఆలోచన లేనప్పటికీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విషయంలో చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నది. అందులో హాస్పటల్స్ కూడా రాబోతున్నాయి. స్టాఫ్ విషయంలోగాని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విషయంలోగాని జాగ్రత్తలు తీసుకోవాలి. ఫోర్త్ క్లాస్ ఎంప్లాయీస్ విషయంలో కూడా ప్రభుత్వం కూలంకషంగా ఆలోచన చేయాలి. అడ్మిషన్స్ ప్రక్రియ, ఫీ స్ట్రక్చర్ విషయం, మేనేజ్‌మెంట్ క్వోటా విషయాలు కూడా ఆలోచించాలి. కళాశాలల

దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని వాటిని రన్‌చేయటానికి కావలసిన సదుపాయాలు, అవసరాలు వంటివి అన్నీ పరిగణనలోకి తీసుకోవాలి. ఈ విషయాల్లో ప్రభుత్వం ఏవిధంగా ఆలోచన చేస్తుందో మంత్రిగారు క్లారిఫై చేయాలి. సుప్రీంకోర్టుయొక్క తీర్పు అనంతరం కళాశాలలమీద దాని ప్రభావం ఏమేరకు ఉంటుందో స్పష్టంగా చెప్పాలి?

పేథాలజీలో ప్రీమియర్ యూనివర్సిటీగా గుర్తించబడిన ఉస్మానియాలో చాలావరకు ఖాళీలు ఉన్నాయి. వాటిని భర్తీచేసే విషయంలో ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి. 8 పోస్ట్‌లు ఖాళీగా ఉన్న విషయం ఈనాడు మా దృష్టికి వస్తున్నాయి. వీటన్నింటి విషయాలలో తగు చర్యలు తీసుకుంటూ రాబోయే కళాశాలల మీద ఏవిధమైన ప్రభావం పడకుండా చూడాలి. ఖాళీల భర్తీ విషయంలో ప్రభుత్వం ఏవిధంగా ఆలోచన చేస్తుందో చెప్పాలి. రాబోయే మెడికల్, డెంటల్ కళాశాలలకు స్టాఫ్ అందుబాటులో లేకపోతే ఆల్టర్‌నేటివ్ ఏవిధంగా సమకూరుస్తారో మంత్రిగారు క్లారిఫై చేయాలి.

డా.కోడెల శివప్రసాదరావు: అధ్యక్షా, ఈరోజు వైద్యరంగం, వైద్య కళాశాలలు, వైద్య విద్యలపై గౌరవసభ్యులు డాక్టర్ లక్ష్మణ్‌గారు 304 క్రింద అనేక అంశాలను ప్రస్తావించారు. వైద్యానికి, ఆరోగ్యానికి ఎంత ప్రాధాన్యం ఉందో, అవి సమాజం మీద ఎంత ప్రభావం చూపుతాయో మనందరకు తెలుసు. జనాభా మొత్తానికి డబ్బు ఉన్నప్పటికీ లేకపోయినప్పటికీ ఫర్వాలేదు, ఇంకేదైనా ఉన్నప్పటికీ లేకపోయినప్పటికీ ఫర్వాలేదు. ప్రతిఒక్కరు కోరకునేదేమంటే ఎప్పుడైనా ఏ కారణం చేతనైనా ఆరోగ్యం దెబ్బతింటే వెంటనే మంచి వైద్యం అందుబాటులో ఉండాలని కోరుకుంటారు. గతంలో ఇటువంటి వైద్యం సరిగా అందక, సరైన ఆరోగ్యం లేక చాలా ఇబ్బందులుపడ్డారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల్లో, గిరిజన ప్రాంతాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలందరూ మూఢాచారాలతో, మూఢనమ్మకాలతో స్థానికంగా అందుబాటులో ఉండే వైద్య ప్రక్రియలకు అలవాటుపడి మరింత ఆరోగ్యం కోల్పోయారు తప్ప మంచి ఆరోగ్యం, మంచి వైద్యం అందుబాటులోకి రాలేదు. కాని ఈరోజు సమాజం మారింది. శాస్త్రవిజ్ఞానం పెరిగింది. ఆ మార్పులన్నీ ఆంధ్రరాష్ట్రంలో వచ్చాయి. ప్రైవేటురంగంలోనేకాక ప్రభుత్వరం గంలోకూడా మంచి వైద్యం, మంచి ఆరోగ్య పరిరక్షణ ప్రజలకు అందించాలనేదే ప్రభుత్వంయొక్క ఉద్దేశ్యం. అందుకోసమే ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్యానికి, ప్రాథమిక విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. వైద్యం, విద్యకు ఈనాడు ఇచ్చే బడ్జెట్ ఎలొకేషన్స్ చాలా ఎక్కువగా ఉన్నాయి. కనీసం ఇప్పటినుండి ఆలోచించినా ప్రతిఒక్కరికి ప్రాథమిక వైద్యం, ఆరోగ్యం విషయాల్లో జాగ్రత్తలు తీసుకోవాలనే ప్రయత్నం చేస్తున్నాము.

ఒక్కసారి స్టాటిస్టిక్స్ చూసినట్లయితే రాష్ట్రంలో ఈరోజు రిజిస్టర్డ్ డాక్టర్స్ 50,000 మంది ఉన్నారు. అందులో ఎమ్.బి.బి.ఎస్.సి., పోస్ట్‌గ్రాడ్యుయేట్స్, సూపర్‌స్పెషాలిటీ డాక్టర్స్ అందరూ కలసి ఉన్నారు. ఆ 50,000 మందిలో 13,500 మంది ప్రభుత్వ సర్వీస్‌లలో ఉన్నారు. నేను యాక్యురేట్ ఫిగర్స్ ఇవ్వటంలేదు, సుమారుగా చెబుతున్నాను. ప్రైవేటురంగంలో 25,000 మంది డాక్టర్లు పనిచేస్తున్నారు. అదేవిధంగా మన రాష్ట్రంనుండి 15,000 నుండి 16,000 మంది డాక్టర్లు వివిధ స్థాయిలలో వివిధ దేశాలకు వెళ్లి పనిచేస్తున్నారు. డబ్ల్యు.హెచ్.ఒ. స్టాండర్డ్స్ ప్రకారం 2,500 మందికి ఒక డాక్టర్ ఉంటే కనుక వారికి మంచి ఆరోగ్యం అందుతుంది. మన రాష్ట్రంలో మాత్రం 12,000 మందికి ఒక డాక్టర్ ఉన్నారు. డబ్ల్యు.హెచ్.ఒ. స్టాండర్డ్స్ ప్రకారం 2,500 మందికి ఒక డాక్టర్ రావాలంటే మనకు ఇంకా 32,000 మంది డాక్టర్లు కావాలి. ఈనాడు మన రాష్ట్రంలో ప్రతి సంవత్సరం 2,700 మంది వైద్య విద్యార్థులు డాక్టర్లుగా బయటకు వస్తున్నారు. డబ్ల్యు.హెచ్.ఒ. స్టాండర్డ్స్ ప్రకారం 2,500 మందికి ఒక డాక్టర్ రావాలంటే ఈ లెక్క ప్రకారం ఇంకా 11 నుండి 20 సంవత్సరాలు పడుతుంది. 1998 వరకు ఈ రాష్ట్రంలో కేవలం 9 మెడికల్ కాలేజెస్ మాత్రమే ఉన్నాయి. తరువాత రెండు ప్రైవేట్ మెడికల్ కాలేజెస్ వచ్చాయి. వీటిద్వారా వచ్చే డాక్టర్స్ సంఖ్య కేవలం 1550 మాత్రమే. అనంతపురంలో మెడికల్ కాలేజ్ పెట్టిన తరువాత 100 మంది పెరిగి మొత్తం 1650కి ఆ సంఖ్య చేరింది. ఈ సంఖ్య పెరగాలంటే ప్రైవేట్‌రంగంలో మెడికల్ కాలేజెస్ పెంచాలి. అదేవిధంగా ఇప్పటివరకు ఉన్న రెండు డెంటల్ కళాశాలలు ప్రభుత్వరం గంలోనే ఉన్నాయి. వాటిని కూడా ప్రైవేటురంగంలో ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దానివల్ల ఈనాడు 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, 11 ప్రైవేట్ మెడికల్ కాలేజ్‌లు వచ్చాయి. టోటల్‌గా ఈనాడు 2,700 మంది డాక్టర్లు బయటకు

రావటానికి అవకాశం ఉన్నది. గతంలో మెరిట్ స్టూడెంట్స్ ప్రతిఒక్కరు డాక్టర్ చదువు చదవాలని కోరుకునేవారు. మన రాష్ట్రంలో సీట్లు తక్కువ ఉండటంవల్ల వేరే రాష్ట్రాలకు వెళ్లి అక్కడి మెడికల్ కళాశాలల్లో చేరేవారు. ఆ విధంగా లక్షలాది రూపాయలు, కోట్లాది రూపాయలు కర్ణాటక, మహారాష్ట్ర , తమిళనాడుకు వెళ్లటం జరిగింది. మన రాష్ట్రంలో ఎక్కువ మెడికల్ కాలేజెస్ పెట్టుకుంటే, మంచి ప్రైవేట్ ఎంటర్‌ప్రెన్యూర్స్‌ను ప్రోత్సహిస్తే ఆ కోట్లాది రూపాయలు మన రాష్ట్రానికే వస్తాయి, మన రాష్ట్రంలోనే ఆ డబ్బును ఖర్చుపెట్టటానికి అవకాశం ఉంటుందనే ఆలోచనతో గవర్నమెంట్, ప్రైవేట్ కలిపి మొత్తం 21 మెడికల్ కాలేజెస్, 13 డెంటల్ కాలేజెస్ ఇవ్వటం జరిగింది. వివిధ రాష్ట్రాల్లో చూస్తే కర్ణాటకలో గవర్నమెంట్ సెక్టార్‌లో 4, ప్రైవేట్ సెక్టార్‌లో 26 మెడికల్ కళాశాలలు ఉన్నాయి. ఒరిస్సాలో గవర్నమెంట్ సెక్టార్‌లో 3 ఉండగా ప్రైవేట్ సెక్టార్‌లో అసలేమీ లేవు. తమిళనాడులో గవర్నమెంట్ మెడికల్ కాలేజెస్ 12 ఉండగా, ప్రైవేట్ మెడికల్ కాలేజెస్ 5 ఉన్నాయి.

ఉ.11.20

ఆ విధంగా చూసినప్పుడు మన రాష్ట్రంలో ఇంకా ఎక్కువ మెడికల్, డెంటల్ కాలేజీలు పెట్టవలసిన అవసరముందన్న ఉద్దేశంతో 2700 ఇన్‌టేక్ అండర్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్లతో 21ప్రయివేట్ మెడికల్ కాలేజీలను పెట్టడం జరిగింది. రాబోయే రోజుల్లో ఈ కాలేజీల సంఖ్యను 40కి, అదేవిధంగాప్రస్తుతమున్న 13 డెంటల్ కాలేజీల సంఖ్యను 30కి పెంచి ప్రతి జిల్లాకు ఒక మెడికల్, ఒక డెంటల్ కాలేజీకి తక్కువ కాకుండా ఏర్పాటు చేసినట్లయితేనే ఈ రాష్ట్రంలో వైద్యపరంగా మంచి సేవలను అందించగలమనే ఉద్దేశంతో ప్రభుత్వం వుంది. ఇప్పుడున్న ఈ కాలేజీలే కాకుండా ఇంకా 17 మెడికల్, 11 డెంటల్ కాలేజీల ఎర్పాటుకు అవసరమైన ఇన్స్పెక్షన్స్ అవీ పూర్తి చేసి, ఎసెన్సియాలిటీ సర్టిఫికెట్లను ఇవ్వడం జరిగింది కాబట్టి వారు తగిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏర్పాటు చేసుకున్న వెంటనే ప్రయివేట్ రంగంలో మరిన్ని మెడికల్,డెంటల్ కాలేజీలు ఏర్పడి అదనంగా సీట్లు వచ్చే అవకాశమేర్పడుతుంది. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నప్పుడు ప్రయివేట్ రంగంలో మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసినప్పుడు ట్రాన్స్పరెన్సీ పద్ధతిలో కాకుండా ఆశ్రిత పక్షపాతంతో చేసిందని నిరూపణ కావడం వల్ల రాష్ట్రంలో ఆ ప్రభుత్వ నేతలకు ఇబ్బందులొచ్చాయి, చివరికి ఆ కాలేజీలు ఏర్పాటు కాలేదు. కాని ఈ రోజున మా ప్రభుత్వం రాజకీయాలతో సంబంధం లేకుండా ట్రాన్స్పరెన్సీ పద్ధతిలో కేవలం మెరిట్‌కు ప్రాధాన్యమిస్తూ ప్రయివేట్ రంగంలోకాలేజీలను ఎర్పాటు చేయడానికి జస్టిస్ మారుతి అధ్యక్షతన ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీ చేసే సిఫార్సుల మేరకు అనుమతి నివ్వడం జరుగుతున్నందున ఈ నాడు రాష్ట్రంలో ఇన్ని మెడికల్ మరియు డెంటల్ కాలీజీలు ఏర్పడ్డాయి. ఇక ఫీ స్ట్రక్చర్ చూసినట్లయితే గవర్నమెంటు కాలేజీలలో కేవలం రు.7 వేల నామ మాత్రం ఫీజు వుండగా ప్రయివేట్ మెడికల్ కాలేజీలలో 50 శాతం మెరిట్ కింద సీటు పొందిన వారికి రు.15 వేలు, పెయిడ్ సీటు పొందిన వారికి రు.30 వేలు, అదేవిధంగా ఎన్.ఆర్.ఐ. కోటా కింద మెరిట్‌లో సీటు పొందిన వారికి సంవత్సరానికి 15 వేల డాలర్లు చొప్పున వసూలు చేయడం జరుగుతున్నది. గౌ.సభ్యులు లక్ష్మణ్ గారన్నట్లు మనకు టీచింగ్ స్టాఫ్ కొరత వున్న మాట నిజమే. దానిని అధిగమించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రమోషన్లకు సంబంధించిన వివాదం సుప్రీమ్ కోర్టులో పెండింగ్‌లో వున్నందున ఆ సమస్య పరిష్కారమైన వెంటనే ఫ్యాకల్టీ సమస్య కూడా తీరిపోతుంది. అదేవిధంగా నాన్ క్లినికల్ సబ్జెక్టులపై తగిన ఆకర్శణ లేకపోవడం వల్ల ఎమ్.బి.బి.ఎస్.లు ఆసక్తి చూపడం లేదు. అందుచేత బి.ఎస్సీ అనాటమీ, ఎమ్మెస్సీ అనాటమీ మరియు బిఎస్సీ ఫిజియాలజీ, ఎమ్మెస్సీ ఫిజియాలజీ కోర్సులను యూనివర్సిటీల పరిధిలో ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ విధంగా ఏర్పాటు చేసినట్లయితే ఆ సమస్య కూడా తీరిపోతుంది. ఇక పీజీ కోర్సులకు సంబంధించి, సూపర్ స్పెషాలిటీ కోర్సులకు సంబంధించి న సీట్ల విషయంలో కూడా చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. దీని కోసం ప్రతి కాలేజీలో బెడ్ స్ట్రెంగ్త్‌ను బట్టి, ఎక్విప్‌మెంట్స్‌ను బట్టి పీజీ మరియు సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్యను పెంచడానికి గవర్నమెంట్ సెక్టార్‌లో చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. అదేవిధంగా ప్రయివేట్ కాలేజీల వారు కూడా ఆసక్తి వుండి ఏర్పాటు చేసుకోవాలనుకుంటే దరఖాస్తులను ఇవ్వవలసిందిగా కోరడం జరిగింది. ఆ విధంగా చూస్తే ఈనాడు వివిధ బ్రాంచీలలో 790 పీజీ సీట్లు, 30 సూపర్ స్పెషాలిటీ సీట్లు వున్నాయి. వాటిని ఇంకా పెంచాలనే ప్రయత్నం చేస్తున్నాము. ఆ విధంగా చూస్తే ఇంకా 274 పీజీ సీట్లు, 11సూపర్ స్పెషాలిటీ సీట్లకు సంబంధించి న ప్రతిపాదనలు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వద్ద పెండింగ్‌లో

వున్నాయి. అవి కూడా రావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇక ఈనాడు ఇండియన్ మెడిసిన్‌కు వున్న ప్రాముఖ్యత అందరికీ తెలిసిందే. ఆయుర్వేదం, యునాని, హోమియోపతి వైద్య విధానంలో మనకు గతంలో ఎంతోఘన చరిత్ర వున్నది. కొన్ని జబ్బులకు కేవలం ఈ ఇండియన్ మెడిసిన్‌లోనే మంచి ఫలితాలు లభించే అవకాశాలున్నాయి. నిన్ననే గౌ. కేంద్ర ఆరోగ్య శాఖామంత్రి గారితో మన రాష్ట్రంలో ఇండియన్ మెడిసిన్‌రంగం యొక్క అభివృద్ధి గురించి మాట్లాడడం జరిగింది. వారు కూడా మన రాష్ట్రంలో వైద్య రంగం సాధించిన ప్రగతిని చూసి Andhra Pradesh is a role model for the entire country not only in primary health, secondary health and tertiary health but also in medical education and Indian Medicine అని మెచ్చుకున్నారు. ఇండియన్ మెడిసిన్‌కు సంబంధించి ఫార్మసీ, రీసెర్చ్ మరియు ఎక్విప్‌మెంట్ విషయాలలో మన రాష్ట్రానికి అన్ని విషయాలలో సహకరించమని కోరడం జరిగింది. We want to improve medical education and medical facilities in our State అనివారితో చెప్పినప్పుడు వారు కూడా దానికి వెంటనే అంగీకరించారు. అదే విధంగా ఈనాడు మన రాష్ట్రంలో transplantation of organs నూ కూడా విజయవంతంగా చేయగల్గుతున్నారు. ఇంతకుముందు ఒక కిడ్నీని ట్రాన్స్‌ప్లాంటేషన్ చేస్తేనే ఎంతో గొప్పగా చెప్పుకునేవారం . ఈనాడు ఈ perfect transplatation of organs ద్వారా యాక్సిడెంట్స్‌లో మరణించిన వారి శవాలను కాని అదేవిధంగా బ్రెయిన్ డెత్స్ జరిగిన వాటిని కూడాఈనాడు పర్‌ఫెక్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌ఆఫ్ ఆర్గన్స్ ద్వారా చేయగల్గుతున్నారు. అదేవిధంగా ఈ వైద్య రంగానికి సంబంధించిన ట్రాన్స్‌మిషన్ పాలసీ స్టేట్ హెల్త్ పాలసీ, హెల్త్ టూరిజమ్ పాలసీ ఈ విధంగా అన్ని రకాలైన పాలసీల ద్వారా అనేక కొత్త కార్యక్రమాలు చేపట్టడడం జరుగుతున్నది. అదే విధంగా పారా మెడికల్ కోర్సులను, నర్సింగ్ కోర్సులను కూడా ఏర్పాటు చేసి కాంప్రెహెన్సివ్ మెడికల్ పాలసీ క్రింద అన్ని సౌకర్యాలను అందుబాటులోనికి తీసుకురావడం జరిగింది. ఈ కొత్త కోర్సులకు సంబంధించి స్పోర్ట్స్ మెడిసిన్ , జీరియాట్రిక్స్ కాన్సర్ స్పెషాలిటీస్ మొదలైన వాటి ద్వారా వివిధ రకాలైన కోర్సులను మన రాష్ట్రంలోనేఏర్పాటు చేయడం ద్వారా వివిధ రకాలైన వైద్య సేవల కోసం ప్రజలు ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు వెళ్లే అవసరం లేకుండా పేషెంట్లకు ఇక్కడే అన్ని రకాలైన ఆధునిక పద్ధతులతో కూడిన వైద్య సేవలు అందించడంకోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ విధంగా మన రాష్ట్రంలో అన్ని అత్యాధునిక సౌకర్యాలను, ఎక్విప్‌మెంట్స్‌ను ఏర్పాటు చేసుకోగలిగితే Our State will be one of the excellent States not only in the country but also in the entire globe to provide excellent services for the people. అని తెలియజేస్తున్నాను. అదే విధంగా కేంద్రప్రభుత్వంలో అమలు చేస్తున్న సెంట్రల్ పూల్‌కు మన రాష్ట్రం నుండి వంద సీట్లు త్యాగం చేయగల్గితే We can compete in the open education so that we can get more number of seats from the Central pool. మన రాష్ట్రం యొక్క విద్యార్థులు కూడా జాతీయ స్థాయిలో వైద్య రంగానికి సంబంధించి పోటీ పడగలిగే స్థాయికి చేరుకునే అవకాశం వుంది. ఈనాడు బిట్స్, పిలానీ విషయంలో చూసినట్లయితే 1/3rd of the students are from Andhra Pradesh. దాదాపు మూడవ వంతు విద్యార్థులు మన ఆంధ్రప్రదేశ్ నుండే వున్నారన్న విషయం మనం గమనించవచ్చు. అదే విధంగా సెంట్రల్ పూల్‌కు కూడా మన రాష్ట్రం నుండికొంత కోటాను జోడించగల్గితే మన విద్యార్థులు కూడా వైద్య రంగంలో జాతీయ స్థాయిలో పోటీ పడడానికి అవకాశం వుంటుంది. ఈ విధంగా ఈనాడుగౌ.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో మన రాష్ట్రం వైద్య రంగంలో అత్యున్నత స్థాయివైద్య సౌకర్యాలను కలిగివుండిఅన్ని సౌకర్యాలతో ముందుకుపోతున్నది. కాబట్టి గౌ.సభ్యులు ఆ దిశలో తమ అభిప్రాయాలను అందించగలిగితే ప్రభుత్వం వాటిని కూడా ఆచరణలో పెట్టడానికి ప్రయత్నాలు చేస్తుందని గౌ.సభ్యులకు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ఉ.11.30

శ్రీ పొన్నాల లక్ష్మయ్య(జనగాం)ః అధ్యక్షా, వైద్య విద్య విషయాలు, ప్రభుత్వం తీసుకున్న చర్యలను మంత్రిగారు సవివరంగా చెప్పినట్లే కనబడుతోంది. కాని ప్రైవేటు మెడికల్ కాలేజీలను ఇచ్చిన సందర్భంలో నియమ నిబంధనలకు తిలోదకాలు ఇచ్చిన విషయాన్ని వారు ప్రస్తావించలేదు. మనం ఇప్పటికే ప్రైవేటు రంగంలో ఇంజినీరింగ్ కాలేజీలను చాలా ఇచ్చాం . ఆ అనుభవాన్ని ప్రభుత్వం ఇక్కడ వాడుకోనట్లుగా కనబడుతోంది. అంతేగాకుండా ముఖ్యంగా జిల్లాకు ఒకటి చొప్పున మెడికల్ కాలేజీని ఇవ్వాలనుకున్నప్పటికీ, కొన్ని జిల్లాలలో రెండు మూడు ఇచ్చారు. ముఖ్యంగా అర్బన్ ఏరియాలలో , హైదరాబాదు చుట్టుప్రక్కల చాలా వరకు మెడికల్ కాలేజీలను ఇవ్వడంలో ఆశించిన మేరకు, అనుకున్న విధానానికి విరుద్ధంగా చేశారు. కొన్ని జిల్లాలలో ఈ మెడికల్ కాలేజీలను ఎటువంటి వారికి ఇస్తున్నారంటే, ఉదాహరణకు కుప్పం తీసుకుంటే అక్కడ పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ వాళ్లకు మెడికల్ కాలేజీని ఇచ్చారు. వీళ్లకు బెంగుళూరులో ఇంజినీరింగ్ కాలేజీ వుండేది. అన్ని కాలేజీలలో సీటుకు రెండు, మూడు లక్షల రూపాయలుంటే, సీటుకు రూ. 12 లక్షల చొప్పున వసూలు చేసిన ఘనత ఈ సంస్థకు వుంది. అటువంటి వాళ్లను కుప్పంకు తీసుకొచ్చి ఒక మెడికల్ కాలేజీని ఇచ్చారు. మీరు ఇచ్చింది నియమ నిబంధనలకు అనుగుణంగానే వుందని అనుకుంటున్నా దాన్ని ఎవ్వరూ నమ్మలేరు. కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో ఇంజినీరింగ్ అండ్ మెడికల్ కాలేజీలను ప్రైవేటు రంగంలో ఇవ్వాలనుకున్నపుడు మీరు ప్రతిపక్షంలో వుండి ఏరకంగా దాన్ని ఆరోపించారో, ఏరకంగా దాన్ని అడ్డుకున్నారో అందరికీ తెలిసిన విషయమే. ఇప్పుడు మాత్రం రాష్ట్రంలో మెడికల్ సీట్లు పెంచాలని, ప్రతి వెయ్యి మంది జనాభాకు కనీసం ఒక డాక్టరు అవసరం వుందని చెబుతూ నియమ నిబంధనలకు తిలోదకాలు ఇస్తూ మెడికల్ కాలేజీలను ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఆఖరుకు న్యాయస్థానాల సూచనలను కూడా పట్టించుకోకుండా ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. అయిన వాళ్లకు , తమ వాళ్లకు మెడికల్ కాలేజీలను ఇచ్చారు. ఒకే కుటుంబానికి రెండు, మూడు కళాశాలలు ఇచ్చారు. ఎప్పుడు మాట్లాడినా పారదర్శకత వుంటుందని చెబుతున్నారు. అది మంచిదే. నిజానికి పారదర్శకత కనిపించాలంటే ఏదైనా విచారణకు ఒప్పుకుంటారా? ఒక సభాసంఘాన్ని నియమించి మీరు ఏఏ యాజమాన్యాలకు, ఎవరెవరికి ప్రైవేటు రంగంలో మెడికల్ కాలే జీలను ఇచ్చారో ఎంక్వైరీ చేయిస్తే తప్పకుండా పారదర్శకతను ప్రూవ్ చేసుకున్న వాళ్లవుతారు. ముఖ్యంగా సమాజంలోని బడుగు, బలహీన వర్గాలకు అవకాశాలు కల్పిస్తే, ప్రతిభకు పేదరికం, వెనుకబాటుతనం , కుల మతాలు ఏవీ అడ్డురావని చాలా సందర్భాలలో రుజువు చేశారు. ఈ ప్రైవేటు మెడికల్ కాలేజీలలో మెరిట్ సీట్స్ ఏవైతే వున్నాయో వాటిని మెరిట్‌లో వచ్చిన ఎస్.సి, ఎస్.టిలచే భర్తీ చేసినపుడు వారికిచ్చే స్కాలర్‌షిప్స్ సరిపోవడం లేదు. వీటిలో నిజమైన భాగస్వామ్యం రావాలంటే – ఇచ్చే స్కాలర్‌షిప్స్ సరిపోవడం లేదు కాబట్టి రియాంబర్స్ పద్ధతిని స్టార్ట్ చేయాలని డిమాండు చేస్తున్నాం . వెనుకబడిన తరగతులకు ఈ కార్యక్రమంలో రియాంబర్స్‌మెంట్ ఆఫ్ ఫీజు కూడా కావాలని డిమాండ్ చేస్తున్నాం . మీకు చిత్తశుద్ధి వుంటే మెడికల్ కాలేజీలు ప్రైవేటు రంగంలో ఇచ్చిన సందర్భంలో అన్ని సవ్యంగానే చేశామని నిరూపించుకోవాలంటే ఎంక్వైరీ చేయడానికి ఒక సభాసంఘాన్ని నియమించే ందుకు ఒప్పుకోండి. ఎక్కడెక్కడ నియమ నిబంధనలకు తిలోదకాలు ఇచ్చారు, ఎక్కడ ఆశ్రిత పక్షపాతం చోటు చేసుకున్నది తదితర విషయాలు ఈ సభాసంఘ విచారణలో వెల్లడవుతాయి. కాబట్టి సభాసంఘాన్ని ఖచ్చితంగా నియమించడానికి ఒప్పుకుని మీ పారదర్శకతను నిరూపించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, మంత్రిగారు చాలా వివరాలు చెప్పారు. సరే, వారు డాక్టర్ కాబట్టి వైద్యం గురించి చెప్పారు, దానికి అభినందించవలసిందే. అయితే ఒక విషయాన్ని క్లారిఫై చేయాలని మీద్వారా వారిని కోరుతున్నాను. ఎంఎస్(ఇఎన్‌టి) సంబంధించి డిగ్రీలు తీసుకున్న వారి విషయంలో , ఆడియాలజిస్ట్ పోస్ట్ లేని కారణంగా, ఆ విధమైన టీచింగ్ లేని కారణంగా వీళ్ల ఇఎన్‌టి డిగ్రీలు మేము గుర్తించడం లేదని మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వాళ్లు చెప్పారా, లేదా? ఎంఎస్(ఇఎన్‌టి) చేసిన వారి ఆందోళన అరణ్యరోదనగా వున్న మాట వాస్తవమా, కాదా? ఆడియాలజిస్ట్ పోస్టు లేకుండా ఈవిధంగా ఎంఎస్(ఇఎన్‌టి) చేసిన వాళ్లు హైదరాబాదు తప్ప మరెక్కడైనా వున్నారా? కారణాలేమిటి? ఆడియాలజిస్ట్ పోస్ట్ లేకుండా సరైన విద్యాబోధన లేకుండా, ఎవరితోనో చెప్పిస్తే సరిపోతుందా? విద్యా వాలంటరీర్లతో చెప్పించినట్లుగా వుంది ఇదంతా. వీళ్ల ఆందోళన గురించి చెప్పండి. మెడికల్ కాలేజీలు ఇస్తున్నాం, ఇంకా ఇస్తామని చెబుతున్నారు. పారదర్శకత ఎక్కడా పోలేదు,

ఇక్కడ భద్రంగా వుందని చెబుతున్నారు. మంచిదే. కాని నాణ్యత కూడా కావాలి కదా! మీరు ఇచ్చే కాలేజీలలో నేను చెప్పినట్లుగా సబ్జెక్ట్‌వైజ్‌గా టీచర్స్ వున్నారా? లేరా, లేకుంటే పరిశీలన చేశారా? లేదా? ఆ వివరాలు తెలియజేయండి. మెడిసిన్‌లో పి.జి. చేస్తున్న విద్యార్థులు బడుగు, బలహీన వర్గాలతోబాటు అన్ని వర్గాల నుంచి వున్నారు. నీలోఫర్‌లో వున్న పి.జి. విద్యార్థులకు కనీసం మనం ఎప్పటికపుడు స్టైపెండ్ ఇవ్వని పరిస్థితులున్నాయి. ఆ విషయం గురించి నేను మంత్రిగారికి ఒక లెటర్ కూడా వ్రాశాను. Most of the P.G. Students are married. వాళ్లకు కుటుంబాలున్నాయి. స్టైపెండ్ కూడా ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం వుంటే ఇక వారెలా చదువుతారు? ఆయుర్వేదిక్ విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ విషయానికి సంబంధించి కూడా నేను లెటర్ వ్రాశాను ప్రభుత్వానికి . లెటర్స్ వ్రాయడమే అవుతోంది గాని స్టైపెండ్ ఇవ్వడం లేదు, ప్రభుత్వం సరైన విధంగా స్పందించడం లేదు. అపోజిషన్‌లో వున్న వాళ్లం చెబితే ఏదో చెబుతున్నారులేనని అనుకుంటారు. నేను చెప్పిన విషయాల గురించి క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను. నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు ప్రైవేటు రంగంలో కాలేజీలు ఇచ్చినపుడు మీరు ప్రతిపక్షంలో వుండి ఏదేదో మాట్లాడారు ఆనాడు. మాకు చిత్తశుద్ధి, పారదర్శకత వుందని అంటున్నారు, దాన్ని రుజువు చేసుకోవడానికి ఏదో రకమైన విచారణకు ఒప్పుకోవడానికి ఇబ్బంది లేదు కదా! దానికి సిద్ధపడుతారా?

SRI AKBARUDDIN OWAISI: Through you I would like to ask the Hon'ble Minister. There are many medical colleges and their P.G degrees are not recognised by the Medical Council of India. For eg., Radiologist P.G degree of Andhra Pradesh from any medical college is not recognized. What is the Government doing in this regard? As the Hon'ble Minister has mentioned 50% seats are allotted by the Government and 50% seats by the management. 15% seats are ear-marked for NRIs. After the Supreme Court judgement the right of admission, administration and everything has been given to minority institutions. 100% seats are to be given to the minority institutions. For the last three years the private institutions are requesting again and again to increase the fees structure. Unless the fees structure is increased it is not possible for any medical college to run. Without increasing the fees structure the State Government is insisting to give stiphend to the P.G students. With this fees structure giving stiphend is impossible. The private medical colleges have applied for permission for medico-legal autopsy but it is not given. In only small cases of accidents it is given. If you see in Karnataka and Tamil Nadu medico-legal autopsy permission has been given. I request the Minister to give answer. For the medical students there is acute shortage of dead bodies to learn. When 50% seats are allotted by the Government, at least 50% dead bodies should be allotted to the private institutions for the study by the students. They are charging 25,000 for a single dead body to be given to the medical college. For an intake of 100 students 15 dead bodies are needed. I request the Minister to look into this and give answer.

డా.ఎస్. అరుణః అధ్యక్షా, రాష్ట్రంలో అందరికీ ఆరోగ్యం అనే నినాదాన్ని అమలుచేయడం కోసం ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు సెక్టారులో మెడికల్ మరియు డెంటల్ కాలేజీలను మంజూరు చేయడం చాలా ఆనందకరమైన విషయమని తెలియజేసుకుంటున్నాను. ఈరంగంలో డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్‌తోబాటు సంక్షేమ కార్యక్రమాలను కూడా ముందుకు తీసుకెడుతున్న నారా చంద్రబాబు నాయుడు గారు విద్యకు, ఆరోగ్యానికి పెద్ద పీట వేశారు. ఆ రంగంలో ముందుకు వెళుతూనే, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం అలాగే అన్ని ఆసుపత్రులలో డ్రగ్స్ లభ్యమయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

ఉ 11.40

అలాగే అన్ని హాస్పిటల్స్‌కి కూడా డ్రగ్స్ పంపిణీ చేయడం, బడ్జెట్‌ను ఇంప్రూవ్ చేయడం జరిగింది. డాక్టర్స్‌ని పోస్ట్ చేసినప్పుడు, వీరు గ్రామ ప్రాంతానికి వెళ్లలేని పరిస్థితిని చూసి, వీరు ఎంతమంది వున్నారో, ఎటువంటి పరిస్థితిలో వున్నారని చూసినప్పుడు ఇటువంటివారు రాష్ట్రంలో 50 వేల మంది వున్నారు. అందులో 10 వేల మంది గవర్నమెంటు సెక్టార్‌లో, 25 వేల మంది ప్రైవేటు సెక్టారులో, 15 వేల మంది విదేశాలకు వెళ్లిపోవడం గమనించవలసిన విషయంగా తేలింది. అటువంటి పరిస్థితులలో ప్రతి వెయ్యి,

రెండు వేల మందికి ఒక డాక్టర్ వున్నట్లుగా గమనించారు. ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్‌ను చూసినట్లయితే ప్రతి 20 వేల మందికి ఒక డాక్టర్ వున్నటువంటి పరిస్థితి వుంది. ఎట్టి పరిస్థితులలో కూడా ఈ డాక్టర్స్‌ను, డెంటిస్ట్‌లను ఇంప్రూవ్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. రాష్ట్రం కొన్ని సూచికలు పెట్టుకుంది. 2020 నాటికి ఫెర్టిలిటీ రేటును, గ్రోత్ రేటును ఒక పద్ధతిగా ఇంప్రూవ్ చేయవలసిన ఉద్దేశ్యంతో ముందుకు వెళ్లినప్పుడు ఖచ్చితంగా ఈ మెడికల్ గ్రాడ్యుయేట్స్ ఇంప్రూవ్ అవ్వవలసిన విషయం గమనించండి. వీటిని గమనించి చూసినట్లయితే గ్రాడ్యుయేట్స్ అందరూ కూడా కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్ర , ఇంకా దూరం రష్యాకి, నేపాల్‌కి వెళ్లి చదువుతున్నారు. ప్రతి సంవత్సరము కూడా 150 కోట్ల రూపాయల ఆంధ్ర రాష్ట్ర పెట్టుబడులు ఇతర దేశాలకు, రాష్ట్రాలకు వెళుతూ వుండడం గమనించి సేవాభావంతో, ట్రాన్స్‌పరెన్సీ తో ఈ రోజు ప్రైవేటు రంగంలో ఇవన్నీ పెట్టడం చాలా సంతోషకరమైన విషయం . స్తోమత కలిగినటువంటి వారిని మారుతీ కమీషన్ ద్వారా ఎంపికచేసి మెడికల్ కాలేజెస్, డెంటల్ కాలేజస్ పెట్టడం జరిగింది. ఈ విధంగా చేయడం వల్ల ప్రతి సంవత్సరము 2,700 మంది గ్రాడ్యుయేట్స్ తయారు అవుతున్నారు. డెంటిస్ట్‌లు కూడా 950 మంది తయారు అవడం చాలా సంతోషకరమైన విషయం . ఇటువంటివి అన్ని కాలేజెస్‌లో కూడా మీరు చేస్తున్నప్పుడు ఇతర రాష్ట్రాలకు వెళ్లేటటువంటి పరిస్థితి తగ్గిపోయింది. ఇతర రాష్ట్రాలలో వున్నటువంటి టీచర్స్ ఇటువైపు రావడం జరిగింది. డెంటల్ కాలేజస్ గాని, మెడికల్ కాలేజస్ గాని ఈ రోజున చాలా చక్కగా ముందుకు వెళుతున్నాయి. నేను మంత్రిగారిని ఒకటే కోరుతున్నాను. టైమ్ టు టైమ్ వీటిని మానిటర్ చేస్తూ వున్నారా? ఆ పిల్లల స్టాండర్డ్స్ మీరు గమనిస్తూ వున్నారా? వారందరూ కూడా అధిక సంఖ్యలో వసూలు చేస్తూ వున్నారు. వాటిని మీరు మానిటర్ చేస్తూ వున్నారా అని మంత్రిగారిని మీ ద్వారా అడుగుతున్నాను. అలాగే టీచింగ్ చేసేవారిలో ఎం .ఎస్.సి., అనాటమీ, ఎం .ఎస్.సి., ఫిజియాలజీ చేసినవాళ్లు రావాలంటున్నారు. టీచర్స్ కొరత చాలా వుంది. వీటితోటి వాళ్లందరినీ నింపినట్లయితే బాగుంటుందని మీద్వారా అడుగుతున్నాను. ఎనాటమీ డిసెక్షన్స్ కూడా తక్కువగా వున్నాయి. హోమియో, ఆయుర్వేద హాస్పిటల్స్ కూడా ప్రైవేటు రంగంలో రావలసిన బాధ్యత వుంది. దానిని ఎలా తీసుకుంటున్నారని మంత్రివర్యులను తమద్వారా అడుగుతున్నాను. ఈ రోజున డాక్టర్స్ కొరత, టీచర్స్ కొరత వుంది. వారి ఏజ్ ప్రమాణం కొంచెము ముందుకు తీసుకువెళ్లవలసిన అవసరం వుంది. మారుమూల పి.హెచ్ .సిలను, ప్రైవేట్ మెడికల్ కాలేజీలను ఎడాప్షన్ చేసుకోవలసిన అవసరం వుంది. దానిని ఎంతవరకు టేకప్ చేస్తున్నారని కూడా మీ ద్వారా అడుగుతున్నాను. పోస్ట్-గ్రాడ్యుయేట్స్‌ని ప్రైవేట్ సెక్టార్‌లో పెట్టవలసిన బాధ్యత వుంది. దానిని కూడా పరిశీలించి మంత్రివర్యులు ఏవిధంగా ముందుకు తీసుకువెళుతున్నారని మీద్వారా అడుగుతున్నాను. ఈ విధంగా ప్రైవేటు సెక్టార్‌లో పెట్టడం వల్ల అందరికీ ఆరోగ్యం అనేటటువంటి నినాదం నూటికి నూరు పాళ్లు ముందుకు వెళ్లేటటువంటి అవకాశం వుంది. వీటిని దృష్టిలో పెట్టుకొని తగు చర్యలు తీసుకోవాలని తెలియజేస్తున్నాను. ప్రైవేట్ మెడికల్ కాలేజస్, డెంటల్ కాలేజస్ పెట్టిన విధానం రాష్ట్రం మరియు ప్రజల ఆరోగ్యాన్ని ముందుకు తీసుకువెళ్లే విధంగా వుందని తెలియజేస్తున్నాను.

డాక్టర్ ఎమ్ . తిప్పేస్వామి (పలమనేర్)ః అధ్యక్షా, గౌరవ మంత్రిగారు సమాధానం చెబుతూ మన రాష్ట్రంలో మెడికల్ కాలేజస్ ఎక్కువగా వున్నాయని చెప్పారు. మెడికల్ సీట్లు ఎక్కువగా వున్నాయి కాని మన వాళ్లల్లో ఎక్కువమంది విద్యార్థులు కర్నాటకకు వెళ్లి చదువుకుంటున్నారు కాబట్టి మన డబ్బంతా కర్నాటకకు వెళుతుంది . కాబట్టి ప్రైవేటు సెక్టారులో మెడికల్ కాలేజస్‌ను, డెంటల్ కాలేజస్‌ను ఎస్టాబ్లిష్ చేయాలని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా మనం ఆలోచిస్తే మెడికల్ కాలేజస్‌ను ఎస్టాబ్లిష్ చేసి, మన వాళ్లు ఎక్కువ మంది మెడికల్ గ్రాడ్యుయేట్స్‌ను తయారు చేయాలి అనేది మంచిదే కాని, ఇంతకు ముందు కాంగ్రెస్ గవర్నమెంటులో 4,5 కాలేజస్ యిచ్చినప్పుడు మీరు పెద్ద గొడవ చేశారు. మరి ఇప్పుడు 25,30 ఇస్తున్నారు. I do not want to speak all these things. ముఖ్యంగా 25,30 కాలేజస్ ఇచ్చే ముందు ఇప్పుడు వున్న కాలేజస్ పరిస్థితి ఏమిటి? మనం ఎంత మందిని మెడికల్ గ్రాడ్యుయేట్స్‌ను తయారుచేస్తున్నాం? వాళ్లు ఏవిధంగా బయటకు వస్తున్నారు? ఎగ్జిస్టింగ్ మెడికల్ కాలేజస్‌లో స్టాండర్డ్స్, ఫెసిలిటీస్ బాగా వున్నాయా, లేవా? అధ్యక్షా, అండర్ గ్రాడ్యుయేట్స్‌కు గాని, పి.జిలకు గాని మనం యిచ్చే కోర్సులు దేశవ్యాప్తంగా recognize అయ్యాయా, లేదా అనేది చాలా ముఖ్యం. మన రాష్ట్రంలో వుండే చాలా మెడికల్ కాలేజస్‌లో వున్న అండర్-గ్రాడ్యుయేట్స్ కోర్సులు, పి.జి. కోర్సులు గాని మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాతో కాంకరెన్స్ కాలేదు. నిన్నగాక

మొన్న మీరు చూసే వుంటారు. కొన్ని , కొన్ని మెడికల్ కాలేజస్‌లో ఎం .సి.ఐ. వాళ్లు ఇన్‌స్పెక్షన్‌కి వస్తే బేసిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫెసిలిటీస్ లేక మనం వేరే హాస్పిటల్‌నుండి మరియు ఇతరత్రా పరికరాలు అప్పు తెచ్చుకొని , అమర్చి వాటిని రికగ్నైజ్ చేయమని అడిగితే వాళ్లు వాటన్నింటి వివరాలు పూర్తిగా తెలుసుకోవడం చాలా బాధాకరమైన విషయం . ఎం .సి.ఐ. వాళ్లు పి.జి.ఐ. కోర్సులను రికగ్నైజ్ చేయలేనటువంటి పరిస్థితి మన రాష్ట్రంలో వుంది. అటువంటి పరిస్థితులలో మన రాష్ట్రంలో వున్నటువంటి గవర్నమెంటు మెడికల్ కాలేజస్‌లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, టీచర్స్, బిల్డింగ్స్, ఎటాచ్డ్ హాస్పిటల్స్‌లో బెడ్స్ స్ట్రెంగ్త్ లేక అల్లాడుతుంటే, వున్నటువంటి వాటిని ఇంప్రూవ్ చేయకుండా , మెడికల్ అండ్ హెల్త్‌కి బడ్జెట్ రాష్ట్ర ప్రభుత్వం సరిగా యివ్వకుంటే, వాటన్నిటి గురించి మీరు కూడా ఒకసారి పూర్తిగా ఆలోచించండి. సౌత్ ఇండియాలో, మన రాష్ట్రంలో మెడికల్ అండ్ హెల్త్‌కి యిచ్చే బడ్జెట్ చాలా తక్కువగా వుంది. వేరే రాష్ట్రాల్లో 8,9 శాతం మెడికల్ బడ్జెట్ యిస్తూ వుంటే, మన రాష్ట్రంలో కేవలం 2,3 శాతం యిస్తున్నారు. ఈ విధంగా చేయడం చాలా అన్యాయం . మా కోరిక ఏమిటంటే మొత్తం మెడికల్ కాలేజస్ విత్ స్టాండర్డ్స్‌తో వుండడం తప్పు లేదు కాని సరైనటువంటి స్టాండర్డ్స్, బిల్డింగ్స్, హాస్పిటల్స్, టీచర్స్ లేకుండా ప్రైవేట్ సెక్టారులో కేవలం వ్యాపారం కోసం యిస్తూ, వాళ్లకు సంబంధించినటువంటి మనుషులను, నాయకులను, బంధువులను వుంచి ప్రైవేటు సెక్టారులో మెడికల్ కాలేజస్‌ను ఇవ్వాలంటే బిల్డింగ్స్, హాస్పిటల్స్, టీచర్స్, పారా మెడికల్, పారా క్లినికల్ మొదలైనటువంటి అన్ని సౌకర్యాలతో వుండేటటువంటి కాలేజస్‌ను రికగ్నైజ్ చేయమని, ఆ విధంగా చేస్తే స్టూడెంట్స్, అండర్–గ్రాడ్యుయేట్స్, పి.జి. స్టూడెంట్స్ మంచి స్టాండర్డ్స్‌తో బయటకు వస్తారని, అప్పుడే మనం ఈ సమాజానికి, రాష్ట్రానికి మేలు చేస్తామని తెలియజేస్తున్నాను. అంతేగాని కేవలం కొందరి సౌకర్యం కోసం, లాభం కోసం ఇవ్వవద్దని కోరుతున్నాము. అన్నిటికంటె ముఖ్యంగా ఎగ్జిస్టింగ్ మెడికల్ కాలేజస్‌లో టీచర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయమని మీ ద్వారా చెబుతున్నాను. ఈ రోజు చాలా మెడికల్ కాలేజస్‌లో టీచర్స్ లేరు. హారిజాంటల్ సీనియారిటీ అని, వర్టికల్ సీనియారిటీ అని రకరకాలైన పేర్లతో వాళ్లకు ప్రమోషన్‌లు యివ్వకుండా పారా క్లినికల్ లోగాని, ప్రీ క్లినికల్‌లో గాని టీచర్స్ లేకుండా చాలా మంది విద్యార్థులు బయటకు వస్తున్నారు. టీచర్స్‌లో, అండర్–గ్రాడ్యుయేట్స్‌లో స్టాండర్డ్స్ లేకుండా వుండడం చాలా బాధాకరమైన విషయం . దయచేసి వెంటనే టీచర్స్‌ని భర్తీ చేయండి. ఆర్థిక శాఖామాత్యులు మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంటుకి అన్ని రాష్ట్రాలలో వలె కాకుండా బడ్జెట్ పెంచి, ఈ డిపార్టుమెంట్‌ను స్ట్రెంగ్తెన్ చేయమని చెబుతున్నాము. చివరిగా నేను చెప్పేది ఏమిటంటే, అండర్–గ్రాడ్యుయేట్స్, పి.జిలు పూర్తిగా సౌకర్యాలు లేక బాధపడుతున్నారు. వాటన్నింటికి అనువైన వాతావరణం కల్పించి మంచి స్టాండర్డ్స్‌తో బయటకు వచ్చే ఏర్పాటు చేయమని కోరుతున్నాను. ప్రైవేటు మెడికల్ కాలేజస్‌కి అనుమతి యిచ్చేముందు వాటన్నింటిలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, టీచర్స్ అన్నీ వుండేటట్లుగా చూసి యివ్వమని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. రామకృష్ణా రెడ్డి (పెద్దపల్లి): అధ్యక్షా, మన రాష్ట్రంలోని మెడికల్ కాలేజస్‌లో వున్నటువంటి డాక్టర్ కోర్సులను దృ ష్టిలో పెట్టుకొని, రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని హెడ్ క్వార్టర్స్‌లో, అన్ని ప్రాంతాలలో వున్నటువంటి మెడికల్ కాలేజస్‌ని ప్రైవేటు మెడికల్ కాలేజస్‌గా కన్వర్ట్ చేయడం హర్షించదగ్గ విషయం . ఈ మెడికల్ కాలేజస్ యిచ్చేటప్పుడు దీనిలో రెండు ఉద్దేశాలు వున్నాయి.

మ. 11.50

అధ్యక్షా, ఇందులో రెండు ఉద్దేశ్యాలు వున్నాయి. ఒక జిల్లాకో, ఒక ప్రాంతానికో మెడికల్ కాలేజ్ ఇచ్చినప్పుడు ఆ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలకు, పేద వారికి వైద్య సహాయం అందలేనటువంటి బడుగు, బలహీన వర్గాలకు దీని వల్ల ఉచితంగా కొంత సహాయం అందుతుందన్న ఆలోచనతో 700 పడకల ఆస్పత్రిని మెయిన్‌టెన్ చేయవలసిన అవసరం వుంది. కాని ఈ ప్రయివేట్ మెడికల్ కాలేజీ వారు కాలేజ్ అనుమతి దొరికేవరకే అన్ని రకాలైన వసుతులు చూపించి వాళ్ల యొక్క ఎంక్వయిరీ అయిపోయిన తరువాత అక్కడ వున్నటువంటి వాటిని తొలగించి ఆ నడిపే ఆస్పత్రులలో కూడా విపరీతమైనటువంటి ఫీజులు వసూలు చేసి, కార్పొరేట్ స్థాయిలో ఫీజులు వసూలు చేసి, పేదలు ఎవరైతే దారిద్ర్యరేఖకు దిగువున వున్నటువంటి పేద ప్రజలకు

సేవ చేయాలనే సదుద్దేశం వుందో అది ఫెయిల్ అయినది. దీని మీద ప్రభుత్వానికి కొంత అజమాయిషి అవసరం . ఏ ఉద్దేశంతో మనము కాలేజీలు ఏర్పాటు చేసుకున్నామో ఆ ఉద్దేశ్యాలు నెరవేరక, ఆ ఉద్దేశ్యాలన్నీ వ్యాపార దిక్కు పోతుంటే మనమందరం పేద ప్రజలను రక్షించ లేనటువంటి పరిస్థితిలో వున్నాము. ఇది తీవ్రమైన ఆక్షేపణీయమైనటువంటి పరిస్థితి అని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తున్నాను, మంత్రి గారిని కోరుతున్నాను. ఇవాళ ప్రభుత్వం అన్నింటి మీద అజమాయిషి చేయాలి. ఈ రోజు ఎన్.ఆర్.ఐ కోటాలో 50% ఇచ్చామని అంటున్నారు. ఈ 15% ఎన్.ఆర్.ఐ కోటాలో ............

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, నేను ఇందాక 9.30 కి ఒకసారి రిమైండ్ చేశాను. మనకు డిమాండ్ గ్రూప్స్ ఇప్పటికి ఒకటే అయింది. తరువాత ముఖ్యమైన గ్రూప్స్ వీకర్‌సెక్షన్స్ గ్రూప్స్ , వెల్ఫేర్ గ్రూప్స్, అగ్రికల్చర్ గ్రూప్స్ ఈరోజు మనం కంప్లీట్ చేయాలి. బి.ఎ.సి డెసిషన్ ప్రకారంగా every day 12 noon కి గ్రూప్ డిమాండ్స్ డిస్కషన్స్ మొదలు అవ్వాలి. బట్, ఈ 304 చూస్తే చాలా మంది మాట్లాడుతున్నారు. 304 ప్రకారంగా మనకు వున్న సిస్టమ్ ప్రకారంగా ఒకరు మాట్లాడిన తరువాత మిగతా వారు క్లారిఫికేషన్స్ అడిగితే బాగుంటుంది. అంతేకాని, అందరూ స్పీచెస్ మొదలు పెడితే ఒక 304 కూడా టైంలో కంప్లీట్ చేయలేనటువంటి పరిస్థితిలో వుంటాము. ఇప్పుడు 12.00 అవుతుంది. I rquest the Hon'ble Chairman to take up the demands at 12.00 noon.

డా. ఎం .వి. మైసూరా రెడ్డి: అధ్యక్షా, నేను అయితే పదిపేను ఇరవై నిమిషాలలో ముగించేస్తాను. పెద్ద సమస్య కాదు. కాని, మీరు దానిని రెగ్యులేట్ చేయవలసింది. ఎందుకంటే మంత్రి గారు ఇప్పుడు చెబుతున్నారు. 304 మొదలు కాగానే లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టరు గారు చెప్పి వుంటే బాగుండేది. 304 లో ఎంత టైం తీసుకోవాలో, తరువాత మంత్రి గారు రిప్లై చెబుతారు, ఒకరైనా మాట్లాడుతారు, మిగతా వారు క్లారిఫికేషన్స్ అడగాలి. గంటల తరబడి చర్చలు జరుగుతూనే వున్నాయి. ఎవరు చర్చించారో , ఇంత వరకు సమయం ఎవరు వృధా చేశారో రికార్డులో పరిశీలిస్తే తెలుస్తుంది.

SRI P.ASHOK GAJAPTHI RAJU: Sir, I understand that the Leader of the Opposition gave an assurance that they would cooperate for taking up the demands at 12.00 noon. Fundamentally there are some Constitutional responsibilities for the House. Legislation, passing of budget demands are there. If we do not address ourselves to the Contitutional responsibilities it would become a problem, Sir.

డా. ఎం .వి. మైసూరా రెడ్డి: ఫస్ట్ 304 ఎవరిది, రూలింగ్ పార్టీది. ఇందులో చెప్పేది ఏముంది. ప్రభుత్వం దాంట్లో ఏ విషయాన్ని చెప్పాలనుకున్నదో నాకు అర్థం కావడం లేదు. ఏమైనా ప్రతిపక్షం నుండి 304 అంటే సరే. కాని ఫస్ట్ 304 రూలింగ్ పార్టీది.

శ్రీ వై రామకృష్ణుడు: సార్, 12.00 గంటల వరకు ఏ బిజినెస్ అయినా తీసుకోవచ్చు, 12.00 తరువాత మాత్రం డిమాండ్స్ డిస్కస్ చేయాలి అని స్పీకరు గారి డెసిషన్ చాలా క్లియర్ గా వుంది. ఆ విధంగా మినిస్టరు గారు చెప్పినట్లుగా we have to fulfil the Constitutional obligation of pasing the demands. అది చేయకుండా ఊరికే మనం ప్రొలాంగ్ చేసుకుంటే మంచిది కాదు. Several times it was discussed in the B.A.C We have come to a decision that at 12.00 noon we have to begin discussion on demands.

డా. ఎం . వి. మైసూరా రెడ్డి: అధ్యక్షా, మంత్రి గారు ఈ విషయాన్ని మొదట 304 మొదలు పెట్టినప్పుడే చెబితే బాగుండేది. మొదట 304 తొందరగా ముగించండి అంటే సరిపోయేది. 304 ను టి.డి.పి వాళ్లు ఇచ్చారు. 304 మీద చర్చ ఒక గంట సేపు కొనసాగించారు. అన్ని అయిపోయిన తరువాత ఇప్పుడు చెప్పడం ఏ విధంగా వుందంటే ......

శ్రీ వై . రామకృష్ణుడు: అధ్యక్షా, మైసూరా రెడ్డి గారు నేను ఇందాక చెప్పింది విని వుంటే ఈ విధంగా మాట్లాడేవారు కాదు. ఎందుకంటే I raised the matter at 9.30 a.m. today. Sharply at 9.25 a.m. I rose from my seat and reminded the Hon'ble Speaker about the timings. అప్పుడే రాజశేఖర రెడ్డి గారు చెప్పారు. "We will stick to the rules" అని అన్నారు. ఆ విధంగా సెకండ్ టైం నేను రిమైండర్ ఇస్తున్నాను. అందుచేత not that I have not reminded earlier.

CHAIRMAN: Mysura Reddy garu, have you any objection if second 304 is postponed to tomorrow?

డా. ఎం . వి. మైసూరా రెడ్డి: అధ్యక్షా, నేను ఎక్కువ సమయం తీసుకోనండి.

CHAIRMAN: Should we postpone it to tomorrow?

SRI P.ASHOKA GAJAPATI RAJU: Sir, the Government, Constitutionally speaking, has a collective responsibility to the House. Government will answer whenever the Speaker posts it.

CHAIRMAN: Then we shall postpone it to tomorrow and now take up the demands.

డా. ఎం . వి. మైసూరా రెడ్డి: అధ్యక్షా, మంత్రి గారు రేపు ఉంటారా, ఉండరా.

CHAIRMAN: No, no. మంత్రి గారు లేరని కాదు. They can always answer. The Minister is ready. but the point is, should we not take up the demands at 12.00 noon? Hon'ble Minister is ready to answer. As per the decision of B.A.C. we should take up the demands at 12.00 noon. Should we not go by the decsion of B.A.C. which says that we have to take up demands at 12.00 noon?

డా. ఎం . వి. మైసూరా రెడ్డి: అధ్యక్షా, నాకు మంత్రి గారు రేపు సమాధానం చెబుతారంటే అభ్యంతరం లేదు. లేకపోతే పది నిమిషాలలో నేను ముగిస్తాను. పన్నెండు గంటలకు బి.ఎ.సిలో .....

SRI Y. RAMAKRISHNUDU: Sir, Hon'ble Revenue Minister has categorically told that there is a collective responsibility. Whenever it is posted, Government will answer. What is there? If not Major Irrigation Minister, another Minister will answer it.

డా. ఎం.వి. మైసూరా రెడ్డి: అధ్యక్షా, నాకు వున్న సమాచారం ప్రకారం సంబంధిత శాఖ మంత్రి గారు రేపుండరని తెలుస్తుంది. పార్టీ తరపున మిమ్మల్ని స్పెషల్‌గా అడిగి మేము పోస్ట్ చేయించుకున్నాము. నాకు అవకాశం ఇస్తే ఈ రోజు పది నిమిషాలలో ముగించేస్తాను.

ఛైర్మన్: పది నిమిషాలలో ఎక్కడవుతుందండీ?

శ్రీ జి. రామకృష్ణా రెడ్డి: అధ్యక్షా, ఇక్కడ మాకు ఏమి అర్థమవుతుందంటే పేద వారి కొరకు చర్చ చేసుకునేటువంటి అవకాశం లేకుండా, పెంచాయతీలకు మాత్రమే పర్‌మిషన్‌లు ఇచ్చినటువంటి పరిస్థితులు ఇక్కడ నెలకొన్నాయనే విషయం మీకు అర్థం అవుతుంది. ఒక దిక్కు పేదలకు వైద్య సహాయం అందడం లేదని వారు అన్నమో రామచంద్రా అని ఏడుస్తున్నారు. వాళ్ల గురించి చర్చించి మంచి సలహాలు ఇద్దామనుకుంటే బంతి ఆట లాగా వుంది. ఈ 304 టి.డి.పి ది కాదు మా బి.జే.పిది. మైసూరా రెడ్డి గారు టి.డి.పిది అంటున్నారు. నేను మాట్లాడడానికే నుంచున్నాను. ఇప్పుడు ...........

డా. ఎం . వి. మైసూరా రెడ్డి: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కు మీరు రూలింగ్ ఇవ్వండి. 304 విధానం ఏమిటో మీరు చెప్పండి. మామూలుగా సభ్యుడు అంశాన్ని లేవనెత్తుతాడు, తరువాత మంత్రి గారు రిప్లై ఇస్తారు, ముగ్గురో, నలుగురో క్లారిఫికేషన్స్ ఇస్తారు. మీరు చర్చ షార్ట్ డిస్కషన్ పెట్టి మమ్మలని అందరినీ అడిగితే ఎట్లా అండీ? మేము పంచాయతీ చేసుకోలేదు. I was sitting quiet. When you asked me to comment I said that I would finish within ten minutes.

CHAIRMAN: I agree with you. but the point is that everybody knows the rules. But nobody follows them. Even from your own party 4, 5 people want to speak. They are getting support from others. Others also rquest for a chance to speak. How can we avoid?

DR.M.V.MYSURA REDDY: I will finish in ten minutes only.

CHAIRMAN: Ramakrishna Reddy, please come to a close.

శ్రీ జి. రామకృష్ణా రెడ్డి: అధ్యక్షా, ఇప్పుడు టీచింగ్ హాస్పిటల్స్‌లో కొన్ని సౌకర్యాలు వుండడం లేదు అనే విషయాన్ని మంత్రి గారు దృష్టికి తీసుకువస్తున్నాను. గాంధీ ఆస్పత్రిలో టీచింగ్ హాస్పిటల్స్‌లో వెంటిలేషన్ సౌకర్యం లేదు. ఏదైనా ప్రమాదమైన పరిస్థితులు వచ్చి అత్యవసరమైన వైద్య సర్వీసలను నిర్వహించాలంటే అందులో వెంటిలేషన్ లేదు. దానిని సమకూర్చడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా? అలాగే, ఇటీవల సుప్రీం కోర్టు జడ్జిమెంటు ఇచ్చిన తరువాత మైనారిటీ కాలేజీలలో, ప్రైవేట్ కాలేజీలలో ప్రవేశానికి ఒకే కామన్ విధానం ఏమైనా వుందా, లేకపోతే ఎవరికి వారే ప్రవేశం చేసుకునే అవకాశం కల్పిస్తున్నారా? ఈ విషయాలు కూడా చెప్పవలసిన అవసరం వుంది.

మ.12.00

ప్రైవేటు కాలేజీల్లో ఉద్యోగస్థులను చేర్చుకునేటప్పుడు రిజర్వేషన్సు పాటిస్తున్నారా లేదా? ఆ విధంగా పాటించకుంటె, ఏమి చర్య తీసుకుంటున్నారు . స్పష్టం చేయాలి . కొంతమంది మెడికల్ స్టూడెంట్సుకు, మెడికల్ కాలేజీల్లో వున్న ప్రొఫెసర్సు పక్షపాతంతో ఫెయిల్ చేస్తున్నారు, సతాయిస్తున్నారు . అది వాస్తవం కాదా? కొన్ని విషయాలు దృష్టికి వస్తున్నాయి . చర్య తీసుకోవలసిన అవసరం వుంది . కార్పొరేట్ హాస్పిటల్స్ వ్యాపారదోరణిలో , దోపిడి విధానంతో నడుస్తున్నాయి . పేదవారికి సహాయం చేయలేని పరిస్థుతులు వున్నాయి, వాటి మీద ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి, అజమాయిషీ చేయడానికి ఏదైనా అవకాశం వుందా? ఎంతో దోపిడి జరుగుతున్నది కార్పొరేట్ హాస్పిటలలో . దయచేసి నాకు కొంచెం టైమ్ ఇవ్వండి? కార్పొరేట్ హాస్పిటల్ ఎట్లా వుందంటె, ఒక పేషంటును స్వయంగా ఒక ఎంఎల్ఏగా తీసుకెళితే 2 లక్షల రూపాయలు డిపాజిట్ చేస్తే తప్ప వైద్యం చేయమని చెప్పడం జరిగింది . ఈ విషయం మంత్రిగారితో చెప్పడం జరిగింది . ఇవాళ ఉస్మానియా హాస్పిటల్‌లో ఆపరేషన్ తరువాత వైద్య సహాయం ఆలస్యంకావడం వల్ల ఆ పేషంటు చనిపోతే, ఆయన భార్య కూడా సూసైడ్ చేసుకుని చనిపోయింది . కార్పొరేట్ హాస్పిటల్‌లో పేదవారికి వైద్య సహాయం అందించలేని పరిస్థితి వుంటె, ఏ విధంగా చర్య తీసుకుంటారు? కార్పొరేట్ హాస్పిటల్‌లో 70 శాతం 30 శాతం ఫ్రీగా వారికి వైద్య సహాయం చేయాలనే ఆలోచన వుందా? పేదవారికి సంబంధించింది . ప్రైవేటు కాలేజీల్లో, హాస్పిటల్‌లో అజమాయిషి పెట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను . కాలేజీలలో అడ్మిషన్లను కూడా అజమాయిషి చేయాలి . పేషంటును తీసుకోవాలని తీసుకోవాలని కూడా రెకమండ్ చేస్తే, పేషంటు దగ్గర వసూలు చేసి, 25 పర్సెంటు చెక్ ద్వారా ఆ డాక్టరుకు పంపుతున్నారు . చెక్కులు పంపించి దోపిడి చేస్తున్నారు . దీని ని అరికట్టాలి . పేదలకు వైద్య సహకారం అందించవలసిన అవసరం వుంది . కాలేజీలు ఏర్పాటు చేసి, పేదలకు వైద్య సహాయం అందించడానికి మంచి ఉద్దేశ్యంతో కాలేజీలకు అనుమతి ఇచ్చారు . ఇంకా

అనుమతించాల్సిన అవసరం వుంది . ఇంకా రాష్ట్రంలో పిహెచ్సిలు వాటిలో డాక్టంర్లు లేరు . వాటిలో డాక్టర్లను చేర్చాలంటె, ఇంకా కాలేజీలను అనుమతించాలి . డిమాండు వున్నప్పుడు సప్లయి పెంచాలి . ఆ రకంగా చర్యలు తీసుకోవాలి . కాలేజీ వచ్చినప్పుడు కార్పొరేట్ హాస్పిటల్ పెడుతున్నారు .పేదవారికి సేవచేయాలని లేదా, రోజుకు 50 రూపాయలు కూలీ చేస్తే, ప్రమాదం ఏర్పడితే, హాస్పిటల్కు వస్తే చేయి పట్టి చూసి ట్రీట్మెంటు వ్రాసే పరిస్థితిలో డాక్టర్లు లేరు . వైద్యో నారాయణకు బదులుగా వైదో వ్యాపారంగా మారిపోయింది . దీనిపై ఏమి చర్యలు తీసుకుంటారు?

డా . ఎం .వి . మైసూరారెడ్డి:- అధ్యక్షా, మీరు ఫస్టు 304 ప్రొలాంగ్ చేస్తున్నారు . రెండవ 304 – 10 నిముషాల్లో ముగిస్తాను . టైమ్ లేదు అని అంటున్నారు . మంత్రిగారు వుండరు .

CHAIRMAN: Let this be closed.

డా. కోడెల శివప్రసాదరావు :- అధ్యక్షా, లక్ష్మయ్యగారు మాట్లాడుతూ ట్రాన్సుపరెన్సి పద్ధతిలో పర్మిషన్లు ఇవ్వలేదన్నారు . అయిన వారికి ఇచ్చుకున్నారన్నారు . కాబట్టి, సభాసంఘాన్ని నియమించాలని కోరారు . ఒకసారి గుర్తు చేస్తున్నాను . వారి హయాంలో డెంటల్ కాలేజీలు, వైద్య కళాశాలలు పర్మి షన్ ఇచ్చినప్పుడు ఒక పద్ధతి లేకుండా ఇవ్వడం జరిగింది . ఖీజిజీటఙ్పిట ఙ్ఖిౌఙ్ప్ ఛీౌ్ఙ్టౌెాౌ్ఛిటఙఙ వారి బంధువులకు, వారి పార్టీ వారికి సంబంధించినవి అని చెప్పి మేము అడిగితే ముఖ్యమంత్రి పదవి పోయింది, ప్రభుత్వం పడిపోయింది . అలాంటి అవకాశం ఇవ్వకుండా, ట్రాన్సుపరెంటుగా ఇచ్చాము . ఒక రిటైర్డు హైకోర్టు జడ్జి మరియు అనుభవం గల ముగ్గురిని ఒక కమిటిగా పెట్టి అప్లికేషన్లు స్క్రీన్ చేసి, ఎసెన్షియాలిటి సర్టిఫికెట్లు ఇచ్చి గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఎంసిఐ గైడ్లైన్సు ప్రకారం పర్మిషన్ ఇస్తున్నాము . ఒకసారి పర్మిషన్ ఇచ్చినవి చూస్తే, ఒ వైసి, ఎంఐఎం వారికి పర్మిషన్ వచ్చింది . బిజెపి వారికి , కాంగ్రెసు వారికి , తెలుగుదేశానికి వచ్చాయి . ఏ పార్టీకి సంబంధం లేనివారికి కూడా వచ్చింది . కమ్యూనిస్టులకు కూడా వచ్చింది . ఎన్ఆంఐలకు కూడా వచ్చింది . ఈవిధంగా డిస్క్రిమినేషన్ లేకుండా మెరిట్ బేసిస్ మీద మంజూరు చేయడం జరిగింది . వారికి కావాలంటె, లిస్టు ఇస్తాను . కావాలనుకునేవారికి ఇంకా అవకాశం వుంది . ఇప్పుడు 28 కాలేజీలకు ఎసెన్షియాలిటి సర్టిఫికెట్సు ఇస్తే 11 మాత్రమే స్టార్టు చేశారు . మిగతా వారికి ఎసెన్షియాలిటి సర్టిఫికెట్లు టైమ్ దాటిపోయిన తరువాత రద్దు చేసి, నొటిఫికేషన్ మళ్లీ ఇస్తాము . ఎవర వచ్చినా, వారికి అనుమతి ఇవ్వడానికి పరిశీలన చేస్తాము . So, the option is open. ఎవరు ముందుకు వస్తారో వారికి ఇస్తాము . ఎవరు స్టాండర్డ్సు మెయిన్టెయిన్ చేస్తె వారికి ఇస్తున్నాము . ఎస్సి, ఎస్టి వారికి కూడా స్కాలర్షిప్స్గాని, వారికి కావలసిన ఫీ కన్సెషన్గా ఇవ్వడం జరుగుతున్నదని తమద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను . శ్రీ నర్సింహయ్యగారు చెప్పారు . ఇఎన్టి స్పెషలిస్టు్సు ఎవరు కూడా లేరన్నారు . వారికి ట్రయినింగు సరిగా లేదని అన్నారు . ఆడియో మెట్రి టెక్నిషియన్స్ కూడా ఇవ్వడం జరిగింది . ఆ విధంగా చేస్తున్నాము . రూలు ఆఫ్ రిజర్వేషన్సు పాటిస్తున్నాము . హౌసు సర్జన్సుకు, పిజికి గాని స్టయిఫండు ప్లానులో వుండేది . దానిని నాన్ప్లానులో కి మార్చడం జరిగింది . గౌరవసభ్యులు ఒవైసి . గారు చెప్పారు . పిజి డిగ్రీ రికగ్నిషన్ గురించి చెప్పారు . మూడు సార్లు ఎంసిఐ అధికారులను కలువడం జరిగింది . యూనియన్ హెల్తు మినిష్టరుగారితో మాట్లాడడం దరిగింది . వెంటనే ఇవ్వకపోయినా, రెట్రాస్పెక్టివ్గా ఇవ్వడానికి అవకాశం వుంది . ప్రాబ్లమ్ లేదు . There will not be any problem for the recognition of the courses. సుప్రింకోర్టు జడ్జిమెంటు వుంది . మన రాష్ట్రానికే కాదు – అన్ని రాష్ట్రాలకు వర్తిస్తున్నది . కాబట్టి, ఎకడమిక్ ఇయర్లోగా అడ్మిషన్సు చేస్తున్నాము . సుప్రీం కోర్టు జడ్జిమెంటు ప్రకారం ఎడ్మిషన్సు విషయంలో ప్రైవేటు మేనేజ్మెంటుకు అధికారం ఇవ్వాలని డిస్కషన్ చేస్తున్నాము . మెడికల్ లీగలి అటాప్సి, డెడ్ బాడీస్ గురించి చెప్పారు . ప్రైవేటు మేనేజ్మెంటువారితో సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది . There is no problem. We have given full permission to have dead bodies. మెడికల్ లీగల్ అటాప్సి గాని, కోర్టులో లిటిగేషన్ వచ్చినప్పుడు ఎవిడెన్సు చేస్తే రిస్ట్రిక్షన్స్ వున్నాయి . వారికే మంచిది కాదు . మెడికో లీగల్ కేసులు టేకప్చేయడం , వారికి మంచిది కాదు . కాబట్టి, ఆ విధంగా దీనిమీద రెస్ట్రిక్షన్ పెట్టడం జరిగింది .

మ. 12.10

అదే విధంగా డా. అరుణ మాట్లాడారు. ఈ నాడు మెడికల్ ఎడ్యుకేషన్‌ను ప్రమోట్ చెయ్యడం అంటే కాలేజీలు పెట్టడం కాదు. విజన్-2020 దృష్టిలో పెట్టుకుని,క్వాలిటీ మెడికల్ ఎడ్యుకేషన్ ఇవ్వాలి. క్వాలిటీ మెడికల్ సర్వీసెస్ పేద ప్రజలకు ఇవ్వాలి. గ్రాస్ రూట్‌లో పేద ప్రజలకు పోవాలి కనుక దానికి తగినట్లు ఇన్‌స్టిట్యూషన్స్‌ను ప్రమోట్ చేస్తాము. తిప్పేస్వామి గారు అడిగారు. స్టాండర్డ్స్ గురించి అడిగారు. స్టాండర్డ్స్ చాలా పెరిగాయి. మెడికల్ కాలేజీలు రూరల్ ఏరియాస్‌లో పెట్టినప్పుడు, 15 వేల పడకలు ప్రజలకు అందుబాటులో ఉండడమే కాకుండా ఒక్కొక్క ప్రైవేట్ కాలేజీ కింద 300 నుండి 500 పడకల హాస్పటల్ అందుబాటులో ఉంటుంది కనుక రూరల్ ఏరియాస్‌లో మంచి ఉపయోగంగా ఉంటుంది. ఈ రకంగా మొత్తం 5 వేల పడకలు ప్రజాసేవలో అందుబాటులోకి వస్తాయి. బడ్జెట్ గురించి చెప్పారు. వారు మొదటిసారిగా ఎం.ఎల్.ఏగా వచ్చారు. గతంలో చూస్తే చాలా ఎక్కువగా కేటాయింపులు చాలా ఎక్కువగా ఉన్నాయి. This amount allotted for the medical services and medical department is very much high. ప్రైవేట్ హాస్పటల్స్,కార్పోరేట్ హాస్పటల్స్‌లో ఎక్విప్‌మెంట్ రూపంలోకానీ సైట్ ఇవ్వడంలో కానీ ప్రభుత్వం సహాయం చేస్తోంది కనుక కార్పోరేట్ హాస్పటల్స్‌లో కూడా పేదలకు సహాయం చేసి తీరాలి. వాటిని కూడా రెగ్యులేట్ చేస్తాము. ఈ విధంగా ఈ ప్రభుత్వం ఆదర్శంతో, ఒక దృక్పథంతో ఈ నాడు మెడికల్ ఎడ్యుకేషన్ విధానంలో ముందుకు పోతున్నది. ఇవన్నీ జరిగిన రోజున రాష్ట్రంలో మనది బెస్ట్ మెడికల్ ఎడ్యుకేషన్‌గా ఉంటుందని తెలియచేస్తున్నాను.

డా. కె. లక్ష్మణ్ః ఒక క్లారిఫికేషన్. ఇండియన్ మెడిసిన్‌ను ప్రమోట్ చెయ్యడానికి మెడికల్ కాలేజీలు – ఆయుర్వేదం, యునానీలకు కూడా చర్యలు తీసుకుంటామన్నారు. లాస్ట్ టైం కార్పస్ ఫండ్ ఎక్కువగా ఉంది కనుక చాలా మంది అప్లికేషన్స్ పెట్టడానికి ముందుకు రాలేదనేది మా దృష్టికి వచ్చింది. కార్పస్ ఫండ్‌ను తగ్గిస్తారా? ఈ రకంగా ఆయుర్వేదం, యునానీ మెడికల్ కాలేజీలను ప్రమోట్ చేయడానికి వీలుంటుంది. డ్రగ్ పాలసీని సెంట్రలైజ్ చెయ్యడం వల్ల హాస్పటల్స్‌లో మెడిసిన్స్ దొరకడం లేదు. గతంలో సూపరింటెండెంట్‌కు పవర్ ఉండేది. దీనిపై మంత్రిగారు చెప్పాలి.

శ్రీ నోముల నర్సింహయ్యః మా పార్టీ వారికి కాలేజీలు లేవు. ఇక ముందు తీసుకోము. నేను ఇఎన్‌టి – ఎంఎస్‌కు సంబంధించి స్పెసిఫిక్‌గా అడిగాను. దానికి సంబంధించిన ఆందోళన తగ్గడానికి, పూర్తిగా దోహదపడేట్లుగా మంత్రిగారి సమాధానం లేదు. మరొకసారి ఆలోచించండి. మంత్రిగారు డాక్టర్. వారికి ఎక్కువ విషయాలు తెలుసు. ఇండియన్ మెడిసిన్ ఉందంటున్నారు. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఈ డిగ్రీని గుర్తించిందా? గుర్తించని పరిస్థితి ఉంది. విజన్-2020 అంటున్నారు. ఎక్కడుందో ఆలోచించి చెప్పండి.

డా. కోడెల శివప్రసాద రావుః కార్పస్ ఫండ్ ఆయుర్వేదిక్, హోమియో, యునానీ కాలేజీలకు ప్రైవేటు వారు కట్టవలసిందా తగ్గించమన్నారు. తగ్గించేట్లయితే, ఏ రోజయినా ప్రాబ్లమ్స్ వస్తే, మానేజిమెంట్ ఫుల్‌ఫిల్ చెయ్యకపోతే, కార్పస్ ఫండ్‌తో పూర్తి చేసుకునే అవకాశం ఉంటుంది కనుక కార్పస్ ఫండ్ ఉంచడం వల్ల మేనేజిమెంట్ సంగతి ఎట్లా ఉన్నా, విద్యార్థులకు, ఇన్‌స్టిట్యూషన్స్‌కు మంచిది. డ్రగ్ పాలసీ గురించి అడిగారు. సెంట్రలైజ్డ్ సిస్టం మంచిది. డీసెంట్రలైజేషన్ గతంలో చేస్తే, డూప్లికేషన్ ఆఫ్ ది డ్రగ్స్ వచ్చింది. కాస్ట్ వేరియేషన్, ట్రాన్స్‌పెరెన్సీ లేకుండా పోవడం, డబ్బు మిస్‌యూజ్ కావడం జరిగింది. సెంట్రల్ డ్రగ్ పాలసీనే మంచిది. నోముల నర్సింహయ్యగారు అడిగారు. నేను కమ్యూనిస్ట్ పార్టీ అన్నాను కానీ వారి పార్టీ అనలేదు. కమ్యూనిస్ట్ వారికి ఇచ్చాము. ఇంకా ఎవరయినా వస్తే, మెరిట్ ఉంటే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. ఇఎన్‌టి డాక్టర్స్‌కు రికగ్నిషన్‌లో, సర్వీసులో ఇబ్బంది లేదు.

ఛైర్మన్ః సెకెండ్ 304 తీసుకుందాము.

శ్రీ వై. రామకృష్ణుడుః  రెండవ 304 నోటీసు మీద మైసూరా రెడ్డిగారు 5 నిమిషాలో, 10 నిమిషాలో మాట్లాడవచ్చు. మంత్రిగారు రిప్లయ్ ఇచ్చిన తరువాత క్లారిఫికేషన్‌కు మెంబర్స్‌కు రైట్ ఉంటుంది. నా పాయింట్ ఏమంటే, డిమాండ్స్ పాస్ చెయ్యాలి. బడ్జెట్ పాస్ చెయ్యకుండా ఈ డిస్కషన్స్ చేసుకుంటే ఎట్లా? మామూలుగా 12 గంటలకు బిజినెస్ కంప్లీట్ చేసుకుని, డిమాండ్స్‌పై చర్చించుకోవాలి. అది లేకుండా, మళ్లీ 304 తీసుకుంటే ఎట్లా? ఇట్లా పోతే, బి.ఎ.సి డెసిషన్‌కు వేలిడిటీ ఉండదు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః సాయంత్రం కూర్చుందాము.

CHAIRMAN ; I have consulted Hon'ble Speaker in this regard. She has told me that second 304 will also be taken today.

## 2. జాతీయ జల అభివృద్ధి ఏజెన్సీ యొక్క ద్వీపకల్ప నదులకు చెందిన కృష్ణా – శ్రీశైలం, పెన్నారు అనుసంధాన ప్రాజెక్టు, తుదిగా గంగా కావేరి అనుసంధానంగా రూపొందే సాధ్యాసాధ్యాల నివేదికలపై ప్రభుత్వం తీసుకున్న చర్య గురించి.

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః  మంత్రిగారు రిప్లయ్ రూపంగా ఇచ్చిన స్టేట్‌మెంట్ చూశాను. నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ –ఎన్‌డబ్ల్యుడిఎ, పెనున్సిలా రివర్ మీద ఫిజిబిలిటీ రిపోర్ట్ ఇచ్చిన దాని మద వారి సమాధానం చూశాను. అందులో పెనున్సిలా రివర్ డెవలప్‌మెంట్ కింద, ౢ  దీని వల్ల మన రాష్ట్రానికి న్యాయం జరుగుతుందా, అన్యాయం జరుగుతుందా అనేది ఒకసారి పరిశీలించాలి. కర్నాటక రాష్ట్రానికి కృష్ణా నదిలో బచావత్ అవార్డ్ ప్రకారం 734 టి.ఎం.సిల వాటర్ ఉంది. అందరికీ తెలుసు. కానీ ఎన్ డబ్ల్యు డి ఎ  ప్రపోజల్స్‌లో 1145 టి.ఎం.సిలకు ప్రపోజల్ ఉంది.అంటే కర్నాటక రాష్ట్రానికి 411 టి.ఎం.సి అదనంగా ప్రతిపాదించారు. కేటాయించారని అనడం లేదు. మంత్రిగారు ఏమీ లేదని అనవచ్చు. అందుకే ప్రతిపాదించారని అంటున్నాను. మహారాష్ట్రకు 585 టి.ఎం.సి బచావత్ అవార్డ్ ప్రకారం కేటాయిస్తే, ఈ ప్రపోజల్‌లో 719 టి.ఎం.సిలు పెట్టారు.  అంటే 134 టి.ఎం.సిలు అదనంగా ప్రతిపాదించారు. ఎ.పికు 800 టి.ఎం.సిలు బచావత్ అవార్డ్‌లో ఉంటే ఈ ప్రపోజల్ ప్రకారం 802 టి.ఎం.సిలు పెట్టారు. అంటే 2 టి.ఎం.సిలు మాత్రమే ప్రపోజ్ చేశారు. తమిళనాడుకు మాత్రం 200 టి.ఎం.సిలు ప్రతిపాదించారు. బచావత్ అవార్డ్ వారికి ప్రశ్నే లేదు కనుక 200 టి.ఎం.సిలు వారికి వచ్చేట్లు పెట్టారు. గోదావరి నదికి ట్రాన్స్‌ఫర్ అవుతున్న 500 టి.ఎం.సిలు – మహానది నుంచి  200 టి.ఎం.సి వచ్చినా మనకి ఏమీ లేకుండా, బాగు పడింది కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడులు. మన రాష్ట్రానికి మాత్రం ఏ మాత్రం లాభం లేదు. అందులో మంత్రిగారు చెప్పారు.  ఖీజ్బ్రాగిఈఅ
మనం ప్రపోజ్ చేసిన ప్రాజెక్టులేవీ తీసుకోలేదు. వారి సమాధానంలో చెప్పారు.ౢాగిఈఅ   అక్కడ కూడా వారు ఒప్పుకోను కూడా ఒప్పుకోలేదు. రిపోర్ట్‌లో క్లియర్‌గా ఉంది.  1993 నుంచీ  మీరు చెప్పిన అబ్జెక్షన్స్‌నుత్రోసిపుచ్చి, 2000వ సంవత్సరంలో ఈ రిపోర్ట్‌ను తయారు చేశారు.
మ.12.20

2000 సంవత్సరంలో పబ్లిష్ చేసినప్పుడు దీనివల్ల నష్టం జరుగుతుందో, లాభం జరుగుతుందో మంత్రి గారు సూటిగా సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది.  ఇందులో ప్రతిపాదనలే కదా, ఇప్పటికీ ఏమీ జరగలేదు అని మంత్రిగారు సమాధానం చెప్పవచ్చు.  కాని ప్రతిపాదన రూపంలో ఉన్నా ఏ. పి. కి న్యాయం జరిగిందా, లేదా అని విశదీకరించవలసిన అవసరం ఉంది.  నేను అడుగుతున్నాను.  ఈ ప్రతిపాదనల వల్ల న్యాయం జరిగిందా, అన్యాయం జరిగిందా?  మంత్రి గారు సూటిగా సమాధానం చెప్పాలి.  మీకంటే నా దగ్గర సమాచారం ఉంది సర్2000 సంవత్సరం వచ్చేసరికి నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ వారు రిపోర్ట్స్ పబ్లిష్ చేశారు.  ఒక్క లింక్  మీద  అదీ పెన్నార్ లింక్ గురించి చెబుతాను.  మిగతా లింకులు అన్నీ కూడా ఉన్నాయి కాని

నేను వాటి జోలికి పోవడం లేదు. నేను ఒక లింక్ గురించి మాత్రమే చెబుతాను. ఆ ప్రతిపాదనలోనే వేరియస్ ఆల్టర్నేటివ్ ప్రపోజల్స్ కృష్ణా పెన్నార్ లింక్ గురించి " various alternative proposals were studied on transfer of water to Krishna to Pennar river, with Srisailam Reservoir (Mylavaram Link Canal) as off take point. Once such a proposal was studied. This proposal was brought due to shelving of Gandikota on Pennar for various reasons.....అని వాళ్ల రిపోర్టులో చెప్పారు. నేను మంత్రి గారిని సూటిగా ప్రశ్నిస్తున్నది కూడా 1995 లో కూడా ప్రభుత్వం అబ్జెక్షన్స్ చెప్పారు. గాలేరు-నగరి, హంద్రీ-నీవా ప్రాజెక్టులకు నీళ్లు కేటాయించాలని చెప్పి 93, 94, 95 వరకు కూడా అభ్యంతరాలు తెలిపారు. అభ్యంతరాలు తెలిపినప్పుడు 1996 సంవత్సరంలో ముఖ్యమంత్రి గారు ఈ గండిపేట ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఇప్పటివరకూ కూడా బడ్జెటులో కేటాయింపులు చేస్తున్నారు. మరి ఎన్‌డబ్ల్యుడిఏ వారికి ఈ గండిపేట ప్రాజెక్టు డ్రాప్ చేశాము అని ఎవరు చెప్పారు? ఈ ప్రభుత్వం చెప్పకపోతే గండిపేట ప్రాజెక్టు డ్రాప్ చేశారని ఏ విధంగా ఆ రిపోర్టు పొందుపరచారు? నేను ఎన్‌డబ్ల్యుడిఏ రిపోర్టునే కోట్ చేస్తున్నాను. ఇప్పుడు గండికోట ప్రాజెక్టు ఉన్నదా, లేదా? మమ్ములను మభ్య పెట్టినట్లా? లేకపోతే ఎన్‌డబ్ల్యుడిఏ ప్రపోజల్‌లో శ్రీశైలం గాలేరు-నగరి ద్వారా పెన్నార్ నది తీసుకు పోయి ఉంటే ఏ.పి కి ఉపయోగపడేది. అటువంటిది లేకుండా ఈ రోజు కుందు నదిలో నీళ్లు వేసి తీసుకుపోయి ఇవ్వడం వల్ల రాయలసీమకు జరిగే న్యాయం ఏమీ లేదు. ఇప్పుడు తెలుగు గంగ ద్వారా మద్రాసుకు మంచినీళ్లు సరఫరా చేస్తున్నారు. ఈ దినం కూడా కేవలం తమిళనాడు ప్రభుత్వానికి ఎన్‌డబ్ల్యుడిఏ ద్వారా మేలు జరిగేది కాని, ఏపికి మేలు జరిగే ప్రతిపాదన కాని కనపడడం లేదు. కుందు నదిలో వేసుకుని తీసుకుపోతే ఏమి మేలు జరుగుతుంది? మద్రాసుకి సప్లయ్ చేస్తున్నారు. తెలుగు గంగ నుంచి రాయలసీమకి ఏమీ న్యాయం జరగలేదు. న్యాయం జరిగిందా, అన్యాయం జరిగిందా? న్యాయం జరిగితే ఏ విధంగా జరిగిందో మంత్రి గారు విశదీకరించాలని కోరుతున్నాను. నాకు ఇంకో విషయంలో అస్యూరెన్సు కావాలి. ఈ ప్రాజెక్టు ఉన్నదా, లేదా? ముఖ్యమంత్రి గారు చాలా నదుల అనుసంధానం గురించి ఢిల్లీకి వెళ్లారు. ఆంధ్ర ప్రభ పేపరులో ఆగస్టు 31, 2002 న మ్యుఖమంత్రి గారు ఇంటర్‌వ్యూ ఇచ్చారు. ''ముఖ్యమంత్రి గారు ఈ విధంగా అభిప్రాయపడ్డారు. ఢిల్లీ వెళ్లిన సందర్భంగా ఈ ప్రతిపాదన చేసినప్పుడు తన ఆలోచన భేషుగ్గా ఉందని ప్రధాన మంత్రి వాజ్‌పేయి గారు, ఎల్.కె. అద్వాని అభిప్రాయపడ్డారని చంద్రబాబు తెలిపారు. కరవు కాటకాలతో అల్లాడుతున్న రాష్ట్రాలకు ఈ ప్రాజెక్టుల ద్వారా ఊహించని ప్రయోజనాలు పొందుతాయని '' కూడా వారు ఇంటర్వ్యూలో చెప్పారు. ఆంధ్రప్రభ ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చేసింది. 20 సెప్టెంబరు, 2002 లో డెక్కన్ క్రానికల్‌లో వచ్చింది.

The Chief Minister Sri N. Chandrababu Naidu on Thursday reiterated that the only way to prevent recurring drought in the country and to increase the groundwater table was to link Godavari and Kaveri rivers. Inaugurating a three day workshop on " Government for Results" for the officials of Rural Development and Watershed at Dr. Marri Chenna Reddy Human Resources Development institute here..." ఆయన అక్కడ ఈ మాదిరిగా చెప్పారని ఉంది. మళ్లీ ఆంధ్రప్రభ 6.10.2002 లో ముఖ్యమంత్రి గారు ''గంగా-కావేరి నదుల అనుసంధానం గురించి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు నిన్న ప్రధాన మంత్రి గారికి విజ్ఞప్తి చేయడమే కాకుండా శనివారం దీనిపైన జరిగిన ప్రెజెంటేషన్‌కు కూడా హాజరయ్యారు. '' గంగా-కావేరీ నదులలో అనుసంధానం చేసే ప్రతిపాదన చర్చించడానికి వీలుగా అఖిలపక్ష సమావేశం ఏర్పాటులో ప్రధాన మంత్రి గారు అంగీకరించారని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు శనివారం రాత్రి పొద్దుపోయిన తరువాత విలేఖరులకు చెప్పారు.'' ఈ రిపోర్టు చూస్తే ఎక్కడా ఏ. పి కి ఎన్‌డబ్ల్యుడిఏ లో న్యాయం జరగడం లేదు. గంగా-కావేరి లింకు నుంచి ఏమీ ఉండదు. బ్రహ్మపుత్ర నుంచి గంగ, గంగ నుంచి మహానది నుంచి గోదావరి, గోదావరి నుంచి మళ్లీ ఇంత లింకు ఉంది కదా, పైన మళ్లీ ఇంకో లింకు ఏమైనా ఏర్పాటు చేస్తారేమో? ఇది కూడా ఊహలలో ఉంది. ఇప్పటికైతే ఎన్.డబ్ల్యు.డి. ఏ కి దీని వల్ల నష్టం జరుగుతుంది. నష్టం జరిగేప్పుడు ప్రభుత్వం ఒప్పుకుంటుందా? లేకపోతే కరవు సమస్య మీద ప్రజలకు ఈ స్టేట్‌మెంట్ ఇచ్చి మభ్యపెట్ట డానికి గంగా-కావేరి లింకు, నదుల అనుసంధానం అన్నారా? నిజంగా చిత్తశుద్ధితోనే చేస్తున్నారా? చిత్తశుద్ధితో చేస్తుంటే ఈ ప్రతిపాదనల వల్ల మనకు నష్టం జరుగుతుంది. రెండు వారాల క్రింద ఒక టాస్క్ ఫోర్స్ వేశారు. సురేష్ ప్రభు దీనికి చైర్మన్. ఈయన మహారాష్ట్రకు చెందిన వారు. సి. సి పటేల్ రిటైర్డ్ సెక్రటరీ, హ్యూమన్ రీసోర్సెస్, ఈయనను కో చైర్మన్‌గా రెండు వారాల క్రితం వేశారు. ఊహించిన దాని కన్నా చాలా స్పీడుగా జరిగింది. ఈ రిపోర్టు చూస్తే చాలా నష్టం జరిగేట్లుగా ఉంది. ముఖ్యమంత్రి గారిని, మంత్రి గారిని

అడుగుతున్నాను. గోదావరి జలాల డైవర్షన్ ఈ ఎన్.డబ్ల్యు.డి. ఏ ప్రకారం మహానది నుంచి గోదావరి, గోదావరి నుంచి కృష్ణా, కృష్ణా నుంచి కావేరికి పోతున్నాయి. ఇవన్ని పోయేటప్పుడు అక్కడకు వెళ్లి పరిశీలించే ముందు ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్రానికి అధిపతిగా పరిశీలించవలసి ఉంటుంది. గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్‌లో ఉంది. ఈ ట్రిబ్యునల్‌లో ఉన్నది కూడా మంత్రి గారి దృష్టికి తీసుకు వస్తాను. 7.11.1975 లో ఎనెక్జర్-3 లో గోదావరి ట్రిబ్యునల్‌లో పొందుపరచి ఫర్దర్ అవార్డ్ జులై 1980 లో ప్రెజెంటేషన్ చేశారు. ఈ డిస్ప్యూట్ క్రింద బచావత్ అవార్డులో పేజ్ 32 లో .. " Maharastra and Andhra Prdesh agreed in principle to the taking of Icchampalli Project with FRL as commonly agreed to by the interested States, i.e., Maharastra, Madhya Pradesh, Andhra Pradesh." అని చెప్పి ఆంధ్ర ప్రదేశ్, మధ్య ప్రదేశ్ ఒక అగ్రిమెంట్ కూడా చేసుకున్నారు. అప్పుడు మధ్య ప్రదేశ్‌లో పి.సి. సేధి ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఇక్కడ ఏ. పి లో జలగం వెంగళరావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన పర్యవేక్షణలో 1978 ఆగస్టు, 7 న దుష్కర్ సెక్రటరీ, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్, గవర్నమెంటాఫ్ మహారాష్ట్ర, టిక్కు, సెక్రటరీ, ఇరిగేషన్ అండ్ పవర్ డిపార్ట్‌మెంట్ , గవర్నమెంటాఫ్ మధ్య ప్రదేశ్, గోపాలక్రిష్ణన్, సెక్రటరీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇరిగేషన్ అండ్ పవర్, గవర్నమెంటాఫ్ ఏ.పి, వీరు కూడా ఒక అగ్రిమెంట్ చేసుకున్నారు. మూడు రాష్ట్రాల సెక్రటరీలు 44 వ పేజీ .. the States Water Dispute, Further Awad, Volume-1 and 2. " The States of Maharastra and Andhra Pradesh have agreed to take up Ichampally Multi Purpose, as a joint venture with an FRL as may be agreed to by the three States." The he agreement ....1980 లో కూడా చేసుకున్నారు. చేసుకున్నప్పుడు ఇటువంటి అగ్రిమెంటులో ఉండగా ఇచ్చంపల్లి ప్రాజెక్టు కావాలని తెలంగాణా ప్రజలు, రాయలసీమ ప్రజలు, ఆంధ్ర ప్రాంత ప్రజలు కూడా ఈ ప్రాజెక్టులు కోరినప్పుడు ఎన్.డబ్ల్యు.డిఏ కూడా ఈ అవార్డులో మహారాష్ట్ర వారి అభ్యంతరాలు, ఏ. పి అభ్యంతరాలు ఉన్నాయి. నాలుగు సెటిల్ ఆఫ్ అభ్యంతరాలు ఉన్నాయి.

మ.12.30

It is Godavari Dispute further award, .. " the balance water of Srisailam will be available by diversion by exchange of surplus water of Godavari river proposed to be brought to Krishna to Ichampally, Pulivendula Nagarjuna Sagar. We have already suggested vide letter No.1091/1035/250/91, WRP, dt. 22-10-93.

NDWi comments " This aspect has been replied vide letter No.NWD/108/49/Tech-1-89, dt.19-7-91.. However, it is to reiterate that the link proposal has been studied by NWDA on the presumption that that the proposed Ichampalli project plan by Government of Andhra Pradesh will be cleared from environmental angle by Minister for Environment and Forests, sooner or later and would come up in future." ....అని యిచ్చారు. యన్‌డబ్ల్యుడిఎ వారు ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ తెచ్చుకుంటామంటారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యిచ్చంపల్లి ప్రాజెక్టుకు ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ తెచ్చుకోలేదు.ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఎగ్రిమెంట్స్ వున్నాయి. మొన్న యిరిగేషన్‌కి సంబంధించి యినిషియేట్ చేసేటప్పుడు కూడా మీ దృష్టికి తీసుకువచ్చాను అధ్యక్షా. ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లౌక్యాన్ని ప్రదర్శించి , చాణక్య నీతిని ప్రదర్శించి ఇతర రాష్ట్రాల నుండి బెనెఫిట్స్ పొందండి. ఈ రాష్ట్ర శ్రేయస్సును కాపాడండని చెప్పాను. దానికి వారు ' ఇది మా నేచురల్ పర్‌స్పెక్టివ్ కాదు. మా పార్టీ అట్లా, మీ పార్టీ యిట్లా ' అంటూ మాట్లాడారు.1983 నుండి వారు ప్రభుత్వంలో వున్నారు. మరలా 1995 నుండి వున్నారు. దాదాపు 15 సంవత్సరాలు వారు ప్రభుత్వంలో వున్నారు. ఇటువంటి ఎగ్రిమెంట్స్ చేసుకున్నప్పుడు, ఎగ్రిమెంట్స్‌ను పర్స్యూ చేసి ఏదో ఒక విధంగా ప్రణాళికను రూపొందించి , ఒక రూపానికి తెచ్చి యిచ్చంపల్లి ప్రాజెక్టు నిర్మాణం చేయండని తెలంగాణా ప్రజలు కోరుతున్నారు. రాయలసీమ ప్రజలు కోరుతున్నారు. కోస్తా ఆంధ్ర ప్రజలు కోరుతున్నారు. సమగ్రతకు యిది ప్రాతిపదికగా వుంటుందని అందరం అనుకుంటున్నాము. అటువంటిది పోయి దేవాదుల ప్రాజెక్టును ఎవరికీ యిష్టం లేకపోయినా చేస్తామంటారు. డ్రిప్ యిరిగేషన్‌కు రు. 1100 కోట్లు పెడతాము, మాకు డబ్బుకు కొదవలేదు అంటారు. ఇటువంటి ప్రాజెక్టుల మీద డబ్బు పెట్టి రాష్ట్ర సమగ్రతను కాపాడుతూ, రాష్ట్రానికి ప్రయోజనం చేకూర్చండి. యన్‌డబ్ల్యుడిఎ ని మూడు క్లారిఫికేషన్స్ అడిగాము. ఒకటి – రాష్ట్రానికి మేలు

ఒనగూడుతుందా, లేదా? కరువు పీడిత ప్రాంతాలకు నీరు యివ్వడంలో 75 శాతం డిపెండబిలిటీ కాబట్టి యిస్తాము. మిగులు జలాల మీద ఆధారపడి వున్నాయి కాబట్టి ప్రొటెక్ట్ చేయము అన్నప్పుడు , మన నీటిని మద్రాసుకు తరలించడానికి ఈ ప్రతిపాదనల వల్ల ఏమి ఉపయోగం? గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జీవోయంయస్ నంబర్ 19,ఐసిఎ, యిరిగేషన్ , 2000 సంవత్సరంలో యిచ్చింది. అంతకుముందు ముఖ్యమంత్రి వెళ్లి నదుల అనుసంధానం చాలా మంచిదని కేంద్రంలో వున్న ప్రధానమంత్రితో, ఉప ప్రధానమంత్రితో మాట్లాడి, చర్చించి వచ్చిన తరువాత దీని మీద విమర్శలు మొదలయ్యాయి. అందువల్ల యిప్పుడొక టాస్క్ ఫోర్స్‌ను వేశారు, 2003లో. ఇవన్నీజరిగిన తరువాత ప్రజలను మభ్యపెట్టడానికి చెప్పారో, లేక నిజంగా ప్రాజెక్ట్ రిపోర్టులో గంగ–కావేరి లింక్ గాని, యన్‌డబ్ల్యుడిఎ రిపోర్ట్ గాని పెట్టి నిపుణులతో చర్చించారో, లేదో నాకు తెలియదు. తెలిసీ తెలియక చేతులు కాల్చుకునే విధంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రభుత్వాన్ని మేలుకొల్పి, టాస్క్ ఫోర్స్ వేయడానికి కారకులయ్యారు. ఇప్పుడు విమర్శలు వస్తున్నాయని వెంకటేశ్వర్లు గారి అధ్యక్షతన ఎక్స్‌పర్ట్ కమిటీ వేశారు. 11.2.2003 తేదీన ఈ ఎక్స్‌పర్ట్ కమిటీని వేశారు. ఇప్పుడు మేలుకున్నారు. నిజంగా గవర్నమెంట్ ఓపెన్ మైండ్‌తో వుంటే యన్‌డబ్ల్యుడిఎ రిపోర్టు మీద , ముఖ్యమంత్రి ఢిల్లీ పోయి ప్రధానమంత్రిని, ఉపప్రధానమంత్రిని కలిసే ముందు ఎందుకు ప్రతిపక్షనాయకులందరిని పిలిచి మాట్లాడలేదు? ఇతర రాజకీయ నాయకులను ఈ రాష్ట్రంలోని ఎక్స్‌పర్ట్స్‌ను పిలిచి మాట్లాడకుండా, అక్కడ వారి చేతికి తల యిచ్చి, ఇప్పుడు ఓపెన్ మైండ్‌తో వున్నామంటున్నారు. దీని మీద విమర్శలు వస్తున్నందున తప్పించుకోవడం కోసం ఓపెన్ మైండ్‌తో వున్నామని అంటున్నారు. ఇప్పటికైనా చిత్తశుద్ధి వుంటే ఈయొక్క యన్‌డబ్ల్యుడిఎ రిపోర్టు వల్ల మేలు జరగదు అని ఈ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేస్తుందా? లేదా వీటన్నింటిని స్టడీ చేయడానికి ఒక కమిటీ వేస్తారా? పూర్వం ఎపెక్స్ బాడీ స్టడీ చేసి ఒక రిపోర్టు యిచ్చారు. అది 1993 నాటి రిపోర్టు. యన్‌డబ్ల్యుడిఎకు నాలుగుసార్లు అభ్యంతరాలు పంపించిన తరువాత కూడా ఆంధ్రప్రదేశ్‌కు ఏవిధంగా కూడా న్యాయం జరగకుండా యన్‌డబ్ల్యుడిఎ రిపోర్టును తయారు చేసి 2000 సంవత్సరంలో ప్రచురించడం జరిగింది. 2000 సంవత్సరంలో ప్రచురించిన యన్‌డబ్ల్యుడిఎ రిపోర్టును చూడకుండా , గంగా – కావేరి లింక్ అంటూ ప్రజలను మభ్యపెట్టడానికిగాను యిప్పుడు టాస్స్ ఫోర్స్‌ను వేయడానికి ముఖ్యమంత్రి కారకులయ్యారు కాబట్టి , ఈ తప్పిదం నుండి తప్పించుకోవడం కోసం ముఖ్యమంత్రి రిజొల్యూషన్ చేస్తారా? యన్‌డబ్ల్యుడిఎ ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు నష్టం జరుగుతోంది కాబ ట్టి దీని ఫీజిబిలిటీ రిపోర్టును రివైజ్‌చేసి , ఆంధ్రప్రదేశ్‌కు అనుకూలంగా వుండేటట్లు ప్రతిపాదిత ప్రాజెక్టులైన గాలేరు – నగరి, హంద్రీ – నీవా, కల్వకుర్తి, నెట్టెంపాడు, వీటికి మేలు జరిగేటట్లు రిజొల్యూషన్ చేస్తారా? రిజొల్యూషన్ తెచ్చేముందు ఒక కమిటీ వేస్తారా? కేవలం ఇంజనీర్స్‌ను మాత్రమే కమిటీలో వేస్తే ప్రయోజనం లేదు. ఇంజనీర్స్‌లో కూడా చాలా రాజకీయాలు వున్నాయి. నదులకు సంబంధించి రాజకీయ నాయకుల రాజకీయాలే ఇంజనీర్స్ రాజకీయాల కంటే తక్కువ వున్నాయి. వీటి మీద కమిటీ వేస్తారా? మీ అభిప్రాయం సూటిగా చెప్పాలి.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, నదుల అనుసంధానానికి సంబంధించిన ప్రతిపాదన 1970 నుండి పరిశీలనలో వుంది. డాక్టర్ కె.యల్. రావు గారు సెంట్రల్ మినిష్టర్‌గా వున్నప్పుడు 1972లో మొట్టమొదటిసారిగా గంగా–కావేరి లింక్ గురించి ఆలోచన చేశారు. ప్రాధానంగా నదుల అనుసంధానం ద్వారా వరదలను, కరువును నివారించవచ్చునని, ఒక బేసిన్ నుండి మరొక బేసిన్‌కు వాటర్‌ను ట్రాన్స్‌ఫర్ చేసి , ఆ నీటిని దుర్భిక్ష ప్రాంతాలకు సాగునీటి కొరకు, త్రాగునీటి కొరకు అందించవచ్చునని, సర్‌ప్లస్ వాటర్ వున్న బేసిన్ నుండి తక్కువ వాటర్ వున్న బేసిన్‌కు వాటర్‌ను ట్రాన్స్‌ఫర్ చేసి , సాగునీరు, త్రాగునీరు అందించవచ్చునని ఆలోచించడం జరిగింది. గంగ నుండి పెనుగంగకు, అక్కడి నుండి గోదావరికి, గోదావరి నుండి కృష్ణకు, అక్కడి నుండి పెన్నార్‌కు, పెన్నార్ నుండి కావేరి వరకు ఏదయితే ప్రతిపాదన చేశారో, ఇది ఖర్చుతో కూడుకున్నది. దీనికి ఎకనమిక్ ఫీజిబిలిటీ లేదని, ఈ ప్రపోజల్‌ను గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్సెప్ట్ చేయలేదు అధ్యక్షా. ఆతరువాత 1977లో కెప్టెన్ దస్తూర్ గారు గార్లెండ్ కెనాల్ ప్రతిపాదన తెచ్చారు. హిమాలయన్ రివర్స్‌ను , పెనిన్‌జులన్ రివర్స్‌ను లింకప్ చేస్తూ గార్లెండ్ కెనాల్స్ ప్రతిపాదన తెచ్చారు. అది కూడా టెక్నికల్‌గా, ఎకనమిక్‌గా ఫీజిబుల్ కాదని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా తిరస్కరించడం జరిగిందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.అదేవిధంగా నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజన్సీ 1980లో నేషనల్ పెర్‌స్పెక్టివ్ ప్లాన్ అనే ఒక

కొత్త ప్రతిపాదన తెచ్చింది. ఈ ప్రతిపాదనలో రెండు కాంపొనెంట్స్ వున్నాయి. హిమాలయన్ రివర్స్ ఒక కాంపొనెంట్, పెనింజులర్ రివర్స్ మరొక కాంపొనెంట్. హిమాలయన్ రివర్ కాంపొనెంట్‌లో 14, పెనింజులర్ కాంపొనెంట్‌లో 16 లింక్స్ వున్నాయి. నేషనల్ పర్‌స్పెక్టివ్ ప్లాన్‌ను , మన రాష్ట్ర పరిస్థితులను దృష్టిలో వుంచుకొని మొదటి నుండి మనం మన అభ్యంతరాలను లేవదీస్తూ వచ్చాము. మన రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసే వున్న ప్రతిపాదనలకు సంబంధించి మనం మన ప్రొటెస్ట్‌ను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ వచ్చాము. నేషనల్ పర్‌స్పెక్టివ్ ప్లాన్‌లో వున్న రెండు కాంపొనెంట్స్ ద్వారా దేశ వ్యాప్తంగా 35 మిలియన్ హెక్టేర్ల అడిషనల్ ఆయకట్ డెవలప్ అవుతుందని వారు అంచనా వేశారు. సర్‌ఫేస్ వాటర్ ద్వారా 25 మిలియన్ హెక్టార్లు, గ్రౌండ్ వాటర్ ద్వారా 10 మిలియన్ హెక్టార్ల అడిషనల్ ఆయకట్‌ను క్రియేట్ చేయడానికి అవకాశం వుందని వారు అంచనా వేయడం జరిగింది. దాదాపు 34 వేల మెగావాట్ల విద్యుత్తును మనం ఉత్పాదన చేయడానికి అవకాశం వుంటుందని కూడా అంచనా వేయడం జరిగింది. అదేవిధంగా నేవిగేషన్‌కు లింకేజ్ కొరకు ఉపయోగపడుతుంది. ఎన్విరాన్‌మెంట్ కాపాడడానికి ఉపయోగపడుతుంది.
మ.12.40

ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్‌కు ఉపయోగపడుతుంది. ఇది అంతా సోషియో ఎకనామిక్ డెవలప్‌మెంట్‌కు కూడా ఉపయోగపడుతుంది అన్న ఆలోచనతో ఎన్‌రూట్‌లో మేజర్ రిజర్వాయర్స్ అన్నీ, డ్యామ్స్ అన్నీ కూడా కట్టుకోవాలని ఆలోచన చేశారు. దానిలో మహారాష్ట్రకు సంబంధించి ఇచ్ఛంపల్లి ప్రాజెక్టు, పోలవరం ప్రాజెక్టు రెండిటినీ కూడా ఎన్.డబ్ల్యు.డి.ఏ లో వారు ప్రతిపాదించడం జరిగింది. అయితే సబ్‌సీక్వెంట్‌గా హిమాలయన్ రివర్స్ లింకేజ్ అది ఇతర దేశాలతో కూడా ఉదాహరణకు నేపాల్, బంగ్లాదేశ్ లతో లింకేజ్ ఉంది కాబట్టి ఇంటర్నేషనల్ ఇష్యూస్ దానిలో ఇన్వాల్వ్ అయి ఉన్నాయి కాబట్టి హిమాలయన్ రివర్స్ లింకేజ్ మొట్టమొదటిగా తీసుకుంటే ఇండియాలో ఉన్న ఇతర దేశాలతో సంబంధం లేని పెనెన్సులర్ రివర్స్ లింకేజ్‌ని తీసుకోవాలని ఆలోచన చేశారు. దానిపైన ఒక ప్రపోజల్ వారు తయారు చేయడం జరిగింది. అయితే పెనన్సులర్ రివర్ కాంపొనెంట్‌కు సంబంధించి పెనన్సులర్ రివర్ లింకేజ్‌కి సంబంధించి మహానది నుంచి గోదావరి, గోదావరి నుంచి కృష్ణా, కృష్ణా నుంచి పెన్నార్, పెన్నార్ నుంచి కావేరి మార్గ మధ్యాన అనేక లింకేజెస్ పెట్టుకున్నాము. దాదాపు 16 లింకేజెస్ దీనిలో ప్రపోజ్ చేయడం జరిగింది. దీనిలో ఇంటర్ డిపెండెంట్ లింకేజెస్ కొన్ని ఉన్నాయి. ఇండిపెండెంట్ లింకేజెస్ కొన్ని ఉన్నాయి. ఇచ్ఛంపల్లి, అదే విధంగా పోలవరం డ్యామ్స్, రిజర్వాయర్స్ కూడా ఉన్నాయి. అయితే ఇక్కడ హిమాలయన్ రివర్స్ లింకేజ్ మైసూరా రెడ్డి గారు చెప్పినట్లు పెనన్సులర్ రివర్స్‌కు కలపకుండా ఎక్స్‌క్లూజివ్‌గా పెనన్సులర్ రివర్స్ లింకేజ్ తీసుకునేట్లు గోదావరిలో లభ్యం అయ్యే సర్‌ప్లస్ వాటర్ మనకు గోదావరి నుంచి కృష్ణా, కృష్ణా టు పెన్నార్, పెన్నార్ ద్వారా కావేరికి ట్రాన్స్‌ఫర్ చేసే అవకాశం ఉంది అని ఒప్పుకుంటున్నాను. అయితే దానిని మొదటి నుంచీ చెబుతూ వచ్చాము. హిమాలయన్ రివర్స్ లింకేజ్ టేకప్ చేయకుండా పెనన్సులర్ రివర్స్ లింక్ చేయడం వల్ల ఏ విధంగా కూడా ఏ.పి కి ఉపయుక్తంగా లేదని చెప్పుకుంటూ వచ్చినా ఎన్.డబ్ల్యు.డి.ఏ ఏదైతే ప్రపోజల్ తయారు చేశారో ఆ ప్రపోజల్‌కు ఎక్కడా కూడా దానిలో యాక్సెప్టెన్స్ చెప్పలేదు. రైటింగ్‌లో కాని, ఓరల్‌గా కాని ఏ రకంగా కూడా ఎన్.డబ్ల్యు.డి.ఏ తయారు చేసిన ప్రపోజల్ యాక్సెప్ట్ చేయలేదు. అయితే ఎన్.డబ్ల్యు.డి.ఏ వారు జాతీయ స్థాయిలో తెలుగు దేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కూడా దేశం యొక్క, ఇంటర్నేషనల్ వైడ్‌గా ఇరిగేషన్ సిట్యుయేషన్‌ను దృష్టిలో పెట్టుకుని, డ్రౌట్ ఏరియాస్‌ను దృష్టిలో పెట్టుకుని ఇన్ ప్రిన్సిపుల్ నదుల అనుసంధానం మాకు వ్యతిరేకత లేదని చెప్పుకుంటూ వచ్చాము తప్ప మన రాష్ట్రానికి నష్టపోయే రీతిలోమేము ఒప్పుకుంటామని ఎవరూ కూడా ఆలోచన చేయవలసిన అవసరం లేదు. ఈ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడానికి రాష్ట్రంలో ఉన్న నదీ జలాలను ఈ రాష్ట్రానికే ఉపయోగించే విధంగా రాష్ట్ర రైతాంగానికే ఉపయోగపడేలా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆలోచన. కాబట్టి రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టి జాతీయ స్థాయిలో నదుల అనుసంధానానికి ఒప్పుకున్నాము అన్నది వాస్తవం కాదు. నేషనల్ పర్‌స్పెక్టివ్ లో అనుసంధాన అవసరం ఉంది. కొన్ని రివర్స్‌లో వాటర్ ఎక్సెస్ ఉంది. కొన్ని రివర్స్‌లో వాటర్ తక్కువ ఉంది. సర్‌ప్లస్ వాటర్ అంతా వేస్ట్‌గా సముద్రంలోకి వెళుతున్నది. ఆ సముద్రంలో కలిసే వాటర్‌ను మనం డైవర్ట్ చేసినట్లయితే దుర్భిక్ష ప్రాంతాలకు తాగునీరు అందించడానికి ఇన్ ప్రిన్సిపుల్ రివర్స్ లింకేజ్ కొరకు ఒప్పుకోవడం జరిగింది. ఆ సూచన చేయడం జరిగింది. అయితే ఈనాడు

ప్రధానంగా పెనన్సులర్ రివర్స్ లింకేజ్‌కి సంబంధించిన ఎన్.డబ్ల్యు.డి.ఏ ప్రతిపాదించిన ప్రతిపాదన ఏదైతే ఉన్నదో దానిని ఇన్ ప్రిన్సిపుల్‌గా, ఇన్ టోటోగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోవడం లేదు అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ నాడు ఈ రివర్స్ లింకేజ్‌కి సంబంధించి టెక్నికల్ యాస్పెక్ట్, ఎకనామికల్ యాస్పెక్ట్ కాకుండా మన రాష్ట్ర ఇంటరెస్ట్ ఏ రకంగా ఇన్వాల్వ్ అయి ఉందో వాటిని స్టడీ చేయడానికి మనం ఎక్స్‌పర్ట్ కమిటీ ఏర్పాటు చేసుకున్నాము. జాతీయ స్థాయిలో పెనన్సులర్ రివర్స్ లింక్‌కు సంబంధించిన యాక్టివిటీని ముందుకు తీసుకు వెళ్లడానికి వారు నేషనల్ లెవల్లో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసుకున్నారు. దానికి సురేష్ ప్రభు గారిని చైర్మన్‌గా వేశారు. వారు అన్ని రాష్ట్రాలు తిరిగి రాష్ట్రాల మధ్య సమన్వయం తీసుకు రావడానికి, రాష్ట్రాల మధ్య కన్సెన్సస్ తీసుకురావడానికి ప్రయత్నం చేయబోతున్నారు. అయితే ఒకసారి జాతీయ ప్రాజెక్టులుగా టేకప్ చేసినప్పుడు అన్ని క్లియరెన్సెస్ ఎన్.డబ్ల్యు.డి.ఏ ద్వారా తీసుకునే అవకాశం ఉంది. ఇచ్చంపల్లి ప్రాజెక్టుకు సంబంధించిన క్లియరెన్స్ కూడా మేమే తీసుకుంటామని అందులో చెప్పడం జరిగింది తప్ప అది మనం చేయని పని వారు చేయబోతున్నారు అని చెప్పడం వాస్తవం కాదు. ఈ పెనన్సులర్ లింకేజ్‌కి సంబంధించి సాధ్యాసాధ్యాలను మన రాష్ట్ర ప్రయోజనాలు ఏ మేరకు దీనిలో ఇన్వాల్వ్ అయి ఉన్నాయో, లాభ నష్టాలు ఏ రకంగా ఉన్నాయో దానిని డీటెయిల్డ్‌గా స్టడీ చేయాలని చెప్పి మనం ఒక ఎక్స్‌పర్ట్ కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించి, ఈ రాష్ట్రానికి సంబంధించి నదీ జలాలు ఈ రాష్ట్రంలో వినియోగించుకోవడానికి, సంపాదించుకోవడానికి ఈ రాష్ట్రంలో ప్రతిపాదించిన ప్రాజెక్టులలో నీళ్లు ఇవ్వకుండా వేరే రాష్ట్రాలకు వేరే బేసిన్స్‌కు ఈ వాటర్ ట్రాన్స్‌ఫర్ చేసే పరిస్థితి వచ్చినప్పుడు మేము తప్పకుండా ముందు ఉండి ఈ రాష్ట్ర ప్రజలను ప్రొటెక్టు చేస్తాము అని తెలియజేస్తున్నాను. అదే విధంగా ఈ నాడు వారు చెప్పారు. టెక్నికల్ కమిటీ తోబాటు ఇతర రాజకీయ పార్టీలతో కమిటీ వేస్తారా అని అడిగారు. అధ్యక్షా, ఎన్‌డబ్ల్యుడిఏ సంబంధించిన ప్రపోజల్ పైన ఎక్స్‌పర్ట్ కమిటీ స్టడీ చేసిన తరువాత వారు రిపోర్టు ఇచ్చిన తరువాత ఆ రిపోర్టును ఈ రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలతో ఎక్స్‌పర్ట్స్‌తో ఇంజనీర్లతో అందరితో సమగ్రంగా చర్చించిన తరువాత ఈ యొక్క ప్రతిపాదన మన రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగకరంగా ఉంటుంది అని తెలిసిన తరువాతనే మీ అందరి సమ్మతితోనే ఈ రాష్ట్ర ప్రభుత్వం తన ప్రతిపాదనను గవర్నమెంటాఫ్ ఇండియాకు సమర్పించడం జరుగుతుంది. ఈరాష్ట్ర ప్రయోజనాలను దెబ్బ తీసే ఏ రకమైన ప్రతిపాదన కూడా సమ్మతించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా లేదని తెలియజేస్తున్నాను. ఇంకా ఇవన్నీ కూడా ప్రతిపాదన స్థాయిలోనే ఉన్నాయి. నిర్ణయం తీసుకోలేదు. అక్కడ గవర్నమెంటాఫ్ ఇండియా కాని, గవర్నమెంటాఫ్ ఏ.పి కాని ఏ రకమైన ఖచ్చితమైన నిర్ణయం తీసుకోలేదు. ఇవన్నీ కూడా ప్రతిపాదన రూపంలో ఉన్నాయి. ఈ ప్రతిపాదన రూపం ఎవరో ఒకరు నిర్ణయం తీసుకునే దానికి సాధ్య పడదు. అవకాశం వచ్చినప్పుడు తప్పనిసరిగా ప్రభుత్వ పరంగా అన్ని రాజకీయ పార్టీలను విశ్వాసంలోకి తీసుకుని రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తాము. ఇందులో ఎవరికీ ఏ రకమైన అనుమానాలు అపోహలు ఉండవలసిన అవసరం లేదు. ఆందోళన చెందవలసిన అవసరం అంతకన్నా లేదు. రాష్ట్ర ప్రయోజనాలను ప్రొటెక్ట్ చేసి తీరుతాము. మన రాష్ట్రానికి సంబంధించిన నదీ జలాల పైన మనకే హక్కు ఉండేలా అన్నిరకాలుగా ప్రయత్నం చేస్తాము. ఈ ప్రతిపాదనలో ఆప్షన్స్ ఉన్నాయి. దీనిపైన అప్పుడే నిర్ణయానికి, కన్‌క్లూజన్‌కు రావడం సరైనది కాదు అని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి:- నేను లేవనెత్తిన అంశాలకు సమాధానం చెప్పకుండా పై పై మెరుగు చూపుతున్నారు. ఎన్.డబ్ల్యు.డి.ఏ ప్రపోజల్ వల్ల మనకు ఉన్న ప్రతిపాదన రూపంలో అయినా 802 టిఎమ్‌సి లే వస్తున్న మాట వాస్తవం. కర్నాటక, మహారాష్ట్ర కు ఎక్కువ పోతున్న మాట వాస్తవం. ఈ పుస్తకం చదవడానికి ముగ్గురు సి.ఇ లు అవసరం లేదు. ఈ రిపోర్టు వచ్చిన తరువాత నేను ఒక గంటలో చదివాను. ఈ రిపోర్టు చదివితే ఏ. పి కి మంచి జరిగేది ఏమీ ఈ పుస్తకంలో కనిపించడం లేదు. ముగ్గురు సి.ఇ లను వేసి మూడు నెలలు చదవవలసిన అవసరం లేదు. మంత్రి గారు ఒక గంట ఈ పుస్తకం చదివితే వారే చెబుతారు. నాకు తెలుసు. ఇది ఎన్.డబ్ల్యు.డి.ఏ రిపోర్టు 2000 సంవత్సరంలోనిది. మీకు ఎక్కడ. నుంచి ఈ పుస్తకం వచ్చిందో నాకూ అక్కడి నుంచే వచ్చింది. కాకపోతే మీ దగ్గర బౌండ్ బుక్ ఉండవచ్చు. నా దగ్గర మామూలు బుక్ ఉండవచ్చు. మీకన్నా ముందు నా దగ్గరకే ఈ పుస్తకం వచ్చింది. నాకు ఈ పుస్తకం చదవడానికి అరగంట పట్టింది. ఏ. పి కి ఏమీ ఉపయోగం లేదని

ఇందులో నాకు అర్థం అవుతున్నది. మంత్రి గారిని నేను సూటిగా అడుగుతున్నాను. దీని ద్వారా ఏ. పి కి ఎన్ని టిఎమ్‌సి ల నీరు కేటాయించారు? మహారాష్ట్రకు, కర్నాటకకు ఎన్ని టిఎమ్‌సిల నీరు కేటాయించారు? అది చెబితే ఇది మంచిదా, కాదా అని తెలుస్తుంది. మంచిది కానప్పుడు సమాధానం ఇంత నీళ్లు నములుతూ చెప్పవలసిన అవసరం లేదు. గండికోట లింకేజ్ గురించి ఈ రిపోర్టు పుస్తకాలలో ఉంది అన్నారు. పేజ్ నెంబర్ రెండులో ఈ గండికోట గురించి ఎగ్జిక్యూటివ్ సమరీ అని ఉంది.

In that it was written " various alternative proposals were studied to transfer water to Krishna to Pennar river, with Srisailam Reservoir as off take point . Such proposal to Krisha, i.e. Srisailam, Pennar, i.e., Mylavaram Link Canal was studied, this proposal was dropped due to the shelving of Gandikota Reservoir."

మ. 12.50

ఎట్లా వచ్చింది అవగాహన? 1993-94 లో ఈ ప్రాజెక్టులన్నీ ఉన్నాయి. ఇవన్నీ కలవాలని చెప్పారు. 1995లో మళ్లీ చెప్పారు. NWDA వారికి ఈ ప్రాజెక్టు SHELVE చేశారని ఎవరో చెప్పారు. దానికి సమాధానం చెప్పాలి. అది ప్రతిపాదన కావచ్చు. దానిలో నష్టం ఉందా? ఎన్ని టిఎంసిల నీళ్లు వాళ్లకు, మనకు వస్తున్నాయి? ఈ గండికోట లింకు ఇట్లా ఎందుకు చేశారు?

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, ప్రస్తుతం NWDA ప్రతిపాదనలు ఏవైతే ఉన్నాయో అవే యధాతథంగా ఫైనల్ అయితే మన రాష్ట్రానికి నష్టం జరుగుతుందని అనడంలో సందేహం లేదు. కాబట్టి ఆ ప్రతిపాదనలను as it is గా మనం అంగీకరించడం లేదు. ఆ ప్రతిపాదనలను NWDA finalise చేయలేదు. ప్రతిపాదనల స్థాయిలోనే ఉన్నాయి. వాటిని స్టడీ చేయడానికి expert committee వేస్తున్నాం . రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగే ఏ ప్రతిపాదనలను అంగీకరించడానికి టిడిపి ప్రభుత్వం సిద్ధంగా లేదు.

పెరినియల్ రివర్ లింకేజిలో కృష్ణా నుంచి పెన్నాకు వాటర్ ట్రాన్స్‌ఫర్ చేసే దానిలో ఆ వాటర్‌ను గండికోట రిజర్వాయర్‌ను ప్రొద్దుటూరుకు ట్రాన్స్‌ఫర్ చేసే విధంగా ఆ లింకేజ్‌లో ఉంది. ఐతే NWDA కనక ఆ ప్రతిపాదన లేదని, మేము shelve చేశామని అంటే గండికోట రిజర్వాయరు ద్వారా వాటర్ ట్రాన్స్‌ఫర్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన పెడుతోంది. దీనిలో ఎవరికీ అనుమానం అవసరం లేదు.

తర్వాత , ఇచ్చంపల్లి ప్రాజెక్టు ద్వారా NWDA వారు రెండు వైపులా వాటర్ ట్రాన్స్‌ఫర్ పెట్టుకున్నారు, నాగార్జున సాగర్‌కు గానీ, పులిచింతలకు గానీ . ఇచ్చంపల్లి ప్రాజెక్ట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. దీనిలో ఏరకమైన మార్పులు చేయడానికి లేదు. సభలో సభ్యులందరికీ, మైసూరా రెడ్డి గారికి విజ్ఞప్తి చేసేది , రివర్ లింక్ కి సంబంధించి ఆలోచన అంతా కూడా ప్రతిపాదనల రూపంలోనే ఉంది. ఫైనల్‌గా నిర్ణయం జరగలేదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఒక టాస్క్ ఫోర్స్ వేసింది. ఎపి ప్రభుత్వం కూడా ఒక టాస్క్‌ఫోర్స్ వేసింది. వీరి నివేదికలు అందాక మన రాష్ట్రానికి సంబంధించినంత వరకూ అన్ని రాజకీయ పార్టీలతో ఎక్స్‌పర్ట్ ఇంజినీర్‌లతో మాట్లాడాకనే మన రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాలను కాపాడుకోడానికి వీలున్న ప్రతిపాదనలను మాత్రమే మనం యాక్సెప్ట్ చేయడం జరుగుతుంది. ఈ విషయంలో ఎవరికీ అనుమానం ఉండాల్సిన అవసరం లేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి :- అధ్యక్షా, ఈ ప్రతిపాదనలు మీ దృష్టికి పంపిస్తున్నాను. ప్రభుత్వం శ్రీశైలం నుంచి, పెన్నా నుంచి లింకుచేసే దానిలో గండికోట లేదు. కాబట్టే మేము లింక్ చేయలేదని రిపోర్ట్‌లో రాశారు. ప్రభుత్వం షెల్వ్ చేసిందని రిపోర్టులో రాశారు. మినిష్టరు గారు గండికోట రిపోర్టులో ఉండాలని చెబుతున్నారు. రిపోర్టు మీకు పంపిస్తున్నాను.

కుందూ నదిలో పెన్నా నదిని కలిపారు. కానీ గండికోట ద్వారా తీసుకోలేదు. గాలేరు –నగరి అంతర్భాగమైన కెనాల్‌లో తీసుకోలేదు. రిపోర్టు మీకు పంపిస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి ః– మైసూరా రెడ్డి గారికి అన్ని విషయాలు తెలుసు. రెండు విషయాలు స్పష్టంగా చెబుతున్నాను. ఒకటి NWDA ప్రతిపాదనలను యథాతథంగా ఇన్ ప్రిన్సిపల్ యాక్సెప్ట్ చేయడం లేదు. రెండవది, ఈ ప్రతిపాదనలలో కృష్ణా నుంచి, పెన్నా వాటర్ ట్రాన్స్‌ఫర్ చేయాల్సిన పరిస్థితిలో గండికోట రిజర్వాయరునే మనం రిజర్వాయరుగా పెట్టుకొంటాము. మూడవది, గండికోట రిజర్వాయరు రాష్ట్ర ప్రభుత్వం షెల్ చేయలేదు. దీనిని టేకప్ చేయాలనే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. దీనికి అనుమానం అవసరం లేదు.

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి ః– ఇప్పుడు NWDA వాళ్లు ప్రతిపాదనల రూపంలో ఇచ్చినవి బచావత్ అవార్డు కేటాయించిన దాని కంటే ఎక్కువ. NWDA ప్రతిపాదనలో 1145 టిఎమ్‌సి కర్ణాటకకు, 790 టిఎమ్‌సి మహారాష్ట్రకు , 802 ఎపికి, సుమారు 200 టిఎమ్‌సి తమిళనాడుకు ఉన్నమాట వాస్తవమా? అవునో కాదో చెప్పండి..

శ్రీ కడియం శ్రీహరి ః– అవన్నీ ప్రపోజల్స్ మాత్రమే. మనకు బచావత్ అవార్డ్ ప్రకారం కృష్ణా వాటర్ లో ఏమేరకు ఎలొకేషన్ ఉందో, గోదావరి వాటర్ ట్రిబ్యునల్‌లో రాష్ట్రానికి ఏ మేరకు హక్కులున్నాయో వాటిని ప్రొటెక్ట్ చేసుకునే విధంగా అడిషినల్‌గా మన రాష్ట్రానికి వాటర్ తెచ్చుకునే విధంగా ప్రపోజల్ ఉంటేనే మనం యాక్సెప్ట్ చేద్దాము. మిమ్మల్ని , అన్ని రాజకీయ పార్టీలను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకొని చేద్దాం . ఈ ప్రతిపాదనలన్నీ ఊహలే. ఫైనల్ షేప్ లోకి ఇంకా రాలేదు. రాష్ట్ర ప్రయోజనాల పైన మీకంటే మాకే ఎక్కువ శ్రద్ధ ఉంది. మీరు నేషనల్ ప్రాస్పెక్టివ్‌తో మాట్లాడతారు. మాది రీజినల్ పార్టీ. మాకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం . ఈ రాష్ట్రానికి సంబంధించిన నదీ జలాలపైన హక్కులను ప్రొటెక్ట్ చేసుకుంటూనే అదనంగా ఇతర బేసిన్స్ నుంచి వాటర్ వచ్చేలా ఉంటేనే ఆ ప్రతిపాదనలను యాక్సెప్ట్ చేస్తాము. ఇన్ ప్రిన్సిపుల్ ఒకటి చెబుతాను. దేశం మొత్తాన్ని దృష్టిలో ఉంచుకున్నప్పుడు నదుల అనుసంధానం అవసరం . ఒక ప్రాంతంలో వాటర్ సర్‌ప్లస్ ఉండి ఇంకో ప్రాంతంలో తక్కువగా ఉంటే అక్కడ నుంచి వాటర్ అందించడానికి ఆలోచిస్తున్నారు. దీనివల్ల దుర్భిక్షాన్ని పారద్రోలడానికి అవకాశం ఉంది. వరదలు, కరువు అరికట్టడానికి అవకాశం ఉంది. అడిషినల్‌గా ఆయకట్టు తెచ్చే అవకాశం ఉంది. అడిషినల్ పవర్ జెనరేట్ చేసే అవకాశం ఉంది. ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్ట్ అయ్యే అవకాశం ఉంది. ఇన్ని రకాలుగా అడ్వాన్టేజ్ ఉందని ఈ ప్రతిపాదనలను తెచ్చారు. వాటిలో మన రాష్ట్రానికి సంబంధించిన interest ను protect చేసుకుందాము. అన్ని రాజకీయ పార్టీలతో మాట్లాడి మన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తాము. దీనిలో తొందర పడాల్సిన అవసరం లేదు. అపోహల అవసరం అంతకన్నా లేదు.

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి ః– అధ్యక్షా, ఒక్కటే అడుగుతాను. ఎన్‌డబ్ల్యుడిఏ ప్రపోజల్సులో ఈ మాదిరి ప్రతిపాదలు ఉన్నాయా? కర్ణాటకకు 1145 టిఎంసి, ఎ.పి.కి 802 టిఎంసి వంటివి ఉన్నాయా లేవా? డొంక తిరుగుడు సమాధానం అవసరం లేదు. ఈ ప్రతిపాదనలు ఉన్నాయా లేవా? లౌక్యం ఉంటే, చాణక్య నీతి ఉంటే, ఈ రాష్ట్రాభివృద్ధికి వారే ఉద్ధారకులు అనుకుంటే చెప్పమనండి. ఈ ప్రతిపాదనలు ఉన్నాయా లేవా? ఊహాజనితం కావచ్చు. సమాధానం చెబితే బాగుంటుంది.

డా. కె. హరిబాబు :– ఈనాడు భారతదేశంలో ఉన్న జల సంపదను ప్రజల ప్రయోజనాల కోసం ఏ విధంగా ఉపయోగించుకోవాలనే అంశం మీద కాంగ్రెసు పార్టీ 304 నిబంధన కింద చర్చకు తీసుకురావడం చాలా సంతోషకరం. అయితే వారు తీసుకువెళ్లిన చర్చ యొక్క దిశ మాత్రం చాలా దురదృష్టకరం. ఈ రోజున దేశంలో అన్ని జల వనరులను ప్రజల యొక్క ప్రయోజనాల కోసం ఉపయోగించాలనే ఆలోచనతో ఎక్కడైతే వృధాగా నదీ జలాలు సముద్రం పాలవుతున్నాయో, వరదల

కారణంగా ఏ జలాలను ఉపయోగించుకోలేకపోతున్నామో వాటిని ప్రజల సంక్షేమం కోసం ఉపయోగించాలనే ఆలోచన గత 30 సంవత్సరాల నుంచి జరుగుతోంది. 1970లో కె.ఎల్.రావు గారు ప్రతిపాదించినది కార్యరూపం దాల్చలేదు. గౌ.సభ్యులు మైసూరారెడ్డి గారు చెబుతున్న ఎన్‌డబ్ల్యుడిఎ ప్రతిపాదనలు ఆచరణలోకి రాలేదు. 20 సం.లు తర్వాత మళ్లీ ఈ ఆలోచన ఒక ప్రతిపాదన పైన చర్చ జరుగుతోంది. దేశంలో నదుల అనుసంధానం జరిగితే దేశానికి ప్రయోజనం జరుగుతుందా అనే ప్రతిపాదనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించినందుకు నేను అభినందిస్తున్నాను.

అధ్యక్షా, బ్రహ్మపుత్ర నదులలో, హిమాలయ నదులలో వృధాగా పోతున్న నీటిని ఉపయోగించే ప్రాజెక్టుకు కాంగ్రెసు పార్టీ అనుకూలమా? వ్యతిరేకమా? స్పష్టం చేయాలి. గత అనేక సంవత్సరాలుగా మనం ఏ అభివృద్ధి కావాలనుకుంటున్నామో, అటువంటి ప్రతిపాదన మీద ఒక చర్చ జరుగుతున్నపుడు ఆ చర్చ యొక్క దశ, దిశలను వక్రీకరించే మార్గంలోకి మళ్లిస్తే ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇచ్చిన వాళ్లమవుతాము. ఇటువంటి బ్రహ్మాండమైన ప్రాజెక్టుకు నష్టం కలిగించడం సబబు కాదని మనవి చేస్తున్నాను.

మ 1 .00

అధ్యక్షా, నేను డిపార్ట్‌మెంట్ ఆఫ్ వాటర్ రీసోర్సెస్ వారు రూపొందించిన నివేదిక చూచాను . దాని ప్రకారం ఈ రోజున కె ఎల్ రావుగారు ప్రదిపాదించిన దానిని సవరించడం జరిగింది . సాధ్యం కాదనే ఉద్దేశ్యంతో బ్రహ్మపుత్ర, మహానది, గోదావరి, కృష్ణా, పెన్న, కావేరిలను అనుసంధానం చేసేవిధంగా ప్రాజెక్టు ఆలోచన చేసుకునే ఉద్దేశ్యంతో ప్రతిపాదన వచ్చింది . దానికి 5 లక్షల 60 వేల కోట్ల రూపాయలు అవుతుందని అంచనా చేసి, అనుసంధానంలో భాగంగా మన రాష్ట్రానికి సంబంధించి గోదావరి నదిపై ఇచ్చంపల్లి, పోలవరం ప్రాజెక్టులు, ఈ అనుసంధానం ప్రాజెక్టులో భాగంగా రూపొందించిన విషయం మన ఆలోచించాల్సిన అవసరం ఉంది . అంతర్రాష్ట్ర వివాదాలలో ఇరుక్కుపోయి మనం ముందుకు పోలేకపోతున్న ఇచ్చంపల్లి, మనకు వనరులు లేవని నిర్మాణం లోకి వెళ్లలేని పోలవరం ప్రాజెక్టులు ఈ అనుసంధానం ప్రాజెక్టుకు క్రియాత్మకంగా రూపు దాల్చి మన ముందుకు వచ్చినపుడు, మనం ముందుకు వెళ్లగలిగే అవకాశం ఉంది . మన రాష్ట్రంలో మనం చూస్తున్నాము . గోదావరిలో 740 టిఎంసి మనకు కేటాయించిన నీళ్లు ఉపయోగించుకోలేక వృధాగా సముద్రంలోకి పోతుంటే, ఉత్తరాంధ్రలో వున్న ప్రజలు వ్యవసాయానికి, త్రాగడానికి నీళ్లు లేక, పరిశ్రమలకు నీళ్లు లేక బాధపడుతుంటే, వృధాగా పోతున్న నీళ్లను ఈ విధంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కరువు కాటకాలతో బాధపడుతున్న ప్రజల అవసరాలకు ఉపయోగించుకునే ఆలోచన ఉండాలి గానీ, వేరొర అభిప్రాయం వీటిపై ప్రజలకు కలిగరచడం సబబు కాదని మనవిచేస్తున్నాను . ఈ విషయాలను ప్రజలలోకి తీసుకుని వెళ్లేప్పుడు దాని పర్యవసానాన్ని దృష్టిలో పెట్టుకుని మాట్లాడవలసిన అవసరం ఉంది . ఏ ప్రాతిపదికపై చర్చలు జరుగుతున్నాయి ? ఆలు లేదు, చూలు లేదు అల్లుడిపేరు సోమలింగం అనే పద్ధతిలో ఇవి కార్యరూపం దాల్చకుండా దీనివలన రాష్ట్రానికి నష్టం జరుగుతుందని మనం ఇక్కడ రాద్ధాంతం చేస్తే మంచి పద్ధతి కాదని మనవిచేస్తున్నాను . ఈ సభాముఖంగా ఈ ఇష్యూ మీద చర్చ లేపిన సందర్భంగా హిస్టారికల్‌గా చారిత్రాత్మక నిర్ణయం శ్రీ వాజ్‌పాయి గారి నాయకత్వంలో ప్రభుత్వంతీసుకుంది . దేశంలోని నదులను అనుసంధానం చేయడం ద్వారా కరువు కాటకాలతో కొట్టుమిట్టాడుతున్న ప్రజలకు సౌకర్యం కోసం కాలువల ద్వారా రవాణా సౌకర్యం కోసం, ఉపాధి అవకాశాలు పెంచడం కోసం, ఈ దేశాన్ని సుభిక్షం చేయడం కోసం బ్రహ్మాండమయిన అనుసంధానం ప్రాజెక్టు మీద ఈ దేశంలో చర్చలు జరిగితే దానిని ముందుకు తీసుకునిపోయి అది సానుకూలంగా కార్యరూపం దాల్చే విధంగా మనం చేయూ ఇవ్వాల్సిన అవసరం ఉంది . ఈ రాష్ట్రానికి ఏదయినా ఇబ్బంది ఉంటే మాట్లాడుకుని రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకోవలసిన అవసరం ఉంది . ఈ రాష్ట్రం నీళ్లు మరొక రాష్ట్రానికి ఇవ్వము అంటే అనుసంధానం అవసరం ఏమిటి ? ఇక్కడ వున్న నీళ్లు సముద్రం పాలవుతుంటే ఉపయోగించుకోలేక పోతున్నాము . మరొక ప్రాంతంలో ఉపయోగించుకోడానికి వీలు కలిగినప్పుడు ఈ ప్రాజెక్టుకు నష్టం కలిగినా మన రాష్ట్రం, మా జిల్లా మా బార్డరు అనే పనులు ఉంటే అర్థం లేదు . ఆ విధమైన సంకుచిత చర్చ చేయకుండా జాతి, దేశ విశిష్ట ప్రయోజనాల కోసం మనం ఆలోచించి ఈ ప్రాజెక్టు

మీద సరైన దృక్పథం ప్రజలకు ఇవ్వాలి . రాష్ట్రప్రభుత్వం అడ్డంకి కలిగించకపోయినా, అటు బంగ్లాదేశ్, ఇటు నేపాల్‌లో సమస్యలు ఉన్నాయి . అంతర్జాతీయ బోర్డర్ల నుండి ఈ నీళ్లు మన దేశంలో ప్రవహించాలి . దీనిని ఏ విధంగా పరిష్కరించాలి ? రాష్ట్రంలో గోదావరి సమస్యలు ఏ విధంగా పరిష్కారం అవుతాయనేదానిపై చర్చచేసి, ఆ దిశలో మన రాష్ట్రప్రభుత్వం దీనిని ముందుకు తీసుకుపోవాలని నేను మీద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను . ఇదే సమయంలో కాంగ్రెస్‌పార్టీ వారిని కోరుతున్నాను . నదీజలాల అనుసంధానం మీద వారి అభిప్రాయం, రాష్ట్రప్రజలు, దేశప్రజలకు స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది . ఏదయితే కేంద్రప్రభుత్వం సురేష్‌ప్రభు గారి నాయకత్వంలో టాస్క్‌ఫోర్స్ వేసి ఫిజిబిలిటీ స్టడీ చేయడం జరుగుతున్నది . అటువంటి ప్రతిపాదనకు కాంగ్రెస్‌పార్టీ వ్యతిరేకం అయతే చెప్పండి . సానుకూలం అయితే సానుకూలంగా చెప్పండి గానీ విభిన్న అభిప్రాయాల ద్వారా ప్రజలను ఇంకొక విధంగా వేరే అభిప్రాయాలు కలిగించవద్దని సవినయంగా మనవిచేస్తున్నాను .

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, ఈ చర్చకు సంబంధించి గతంలోనే ఇరిగేషన్ డిమాండ్ల మీద, ఇతర సందర్భాలలో చెప్పాము . ప్రత్యేకించి మంత్రిగారికి రిపోర్టుకు సంబంధించిన అంశాలను గౌరవ శాసనసభ్యులు మైసూరా రెడ్డిగారు చెప్పిన సందర్భంగా ఎనో విషయాలు మీ దగ్గర వున్నాయి, వాటికి నష్టం రానివ్వము అంటున్నారు . నేను ఒక విషయం అడిగేది ఏమిటంటే, సోదరుడు హరిబాబు గారు కొన్ని విషయాలు చెప్పారు . చర్చ సరైనదే, పక్కదారి పట్టిస్తున్నాము అనే విషయం చెప్పినపుడు ఒక విషయం గమనించాలి . ఆల్‌మట్టి ఎత్తు లేపినపుడు అక్కడ వున్న జాతీయపార్టీ ల స్టాండ్ ఎట్లా ఉంది ? కర్ణాటకలో మిగులు నీళ్లు ఉన్నాయి కాబట్టి మిమ్ములను తీసుకోనివ్వము అన్నారు . రాష్ట్రప్రజల ప్రయోజనాలు కాపాడడానికి అన్నారు . తనదాకా వస్తే కానీ తెలియదు . గోదావరి సర్‌ప్లస్ వాటర్ ఉంది . మనకు ఆంధ్రరాష్ట్రంలో మిగిలింది అది ఒక్కటే . దానిని వాడడానికి ఏ రకమైన ప్రతిపాదన అయినా చెబితే, మీరు ఎన్ డబ్ల్యు ఎ డి కి సంబంధించి ప్రతిపాదన ఫైనలైజేషన్ అయి తే ఇది 15 రాష్ట్రాలకు లింకప్ అయి వుందని తెలుసు . అంతకంటే ఎక్కువ రాష్ట్రాలు మధ్యలో తగలవచ్చు . అటువంటి పరిస్థితిలో ఏ రాష్ట్రం వారు వారి ప్రయోజనాలు వదులుకోరు . ఈ బూచిని చూపించి మనం చేయాల్సిన కార్యక్రమం గోదావరి, కృష్ణా లింకప్ చేయడానికి మన ప్రయత్నం ఒకవైపు చేస్తున్నారు . వేరే వైపు చూడడం వలన ప్రయోజనం ఉందా ? ముఖ్యమంత్రిగారే చర్చ చేశారు గంగా, కావేరి అని . మేము తమరిద్వారా తెలిపేది ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది, రీజనల్‌పార్టీ కి రాష్ట్రప్రభుత్వంలో అంటున్నారు . మనం వచ్చి 20 సంవత్సరాలు అయింది . ఈ కాలంలో గోదావరి సర్‌ప్లస్ వాటర్ సముద్రంలో కలుస్తునే ఉంది . దానికోసం తీసుకున్న చర్యలు లేవు . నేను ఇంతకుముందు చెప్పన మన సమస్య పరిష్కారం చేసుకోలేము గానీ కావేరి గానీ గంగకు సంబంధించి విషయం ఇవన్ని మనం తెలుసుకోవలసిన అవసరం ఉంది .

జాతీయపార్టీలు రాష్ట్రప్రయోజనాలు దృష్టిలో ఉంచుకోవాలి . జాతీయ ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకోకుండా తమిళనాడుకు నీళ్లు ఇస్తామని కర్ణాటక ఇచ్చిందా ? చివరకు సుప్రీంకోర్టు వచ్చినా రాష్ట్రప్రయోజనాల విషయంలో అక్కడ ఉన్న జాతీయపార్టీలు ఒక ఆలోచనకు వస్తున్న పరిస్థితి ఉంది . నీళ్లు ప్రొటెక్ట్ చేసుకునే విషయంలో అన్యాయం జరగడానికి వీలుందని వాళ్లు ఎన్ డబ్ల్యు డి ఏ ప్రతిపాదన ఆ రకంగా ఉండండం వలన నష్టం అని బే సిక్‌గా మనముందు కనిపిస్తుంది . జాతీయపార్టీల ప్రయోజనాలు అవసరం . జాతీయ ప్రయోజనాలు, రాష్ట్ర ప్రయోజనాలు అన్నింటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఖచ్చితమైన స్టాండ్ తీసుకోకుండా ఇది చర్చ చేద్దాము ప్రాథమిక దశలో ఉందని అంటే, నీళ్లకు సంబంధించి సమగ్ర నీటి పారుదలకు సంబంధించి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యగారు అన్ని వివరాలతో ఇచ్చారు . మీరు అనేక కోట్ల రూపాయలు అప్పుతెచ్చినా దీని విషయంలో మాట్లాడలేదు . మీరు ఎవరైనా సరే బిజెపి గానీ, కాంగ్రెస్ గానీ కర్ణాటక ఏ స్టాండ్ తీసుకుందో మీకు తెలుసు . ఈ విషయం గమనించాలని చెబుతున్నాను .

ను.1.10

ఆ ఇంటికేమో తడిక లేదు, ఈ ఇంటికేమో గది లేదు అన్నట్లుగా కాకుండా మన స్టాండ్ కూడా క్లియర్ చేయాల్సి వుంది తప్ప మరేమీ కాదు. దీని గురించి ఆలోచించమని కోరుతున్నాను. జాతీయ పార్టీలుగా కమ్యూనిస్ట్ పార్టీ కాని, బి.జె.పి. కాని, కాంగ్రెస్ పార్టీ కాని జాతీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం వుంది. కాని మన ప్రయోజనాలను ఒదులుకోవలసిన అవసరం లేదు. మనకు తౌడు లేదు కాని మందికి పంచదార పెడతామని అంటే ఎట్లవుతుంది? ఈ విషయాలను గమనించమని కోరుతున్నాను.

డా. డి.శివరామ్(కందుకూరు) : అధ్యక్షా, చాలా పిట్టకథలు విన్నాము. నేను డైరక్ట్‌గా రెండు పాయింట్స్ క్లారిఫై చేయమని అడుగుతున్నాను. ఈ నేషనల్ వాటర్ డవలప్‌మెంట్ ఏజన్సీ రిపోర్ట్ ప్రకారం చాలా డిస్టర్బింగ్‌గా వుంది. జి.ఎన్.ఎస్.ఎస్. కాని, హెచ్.ఎన్.ఎస్.ఎస్. కాని, మైసూరా రెడ్డి గారు దాని గురించిన ప్రస్థావనే చేయలేదు. ప్రకాశం జిల్లా కాని, కడప జిల్లా కాని, నెల్లూరులోని మెట్ట ప్రాంతాలకు కాని వేరేవిధమైన అవకాశమే లేదు, ఎప్పటికైనా ఒక్క వెలుగొండ ప్రాజక్ట్ వస్తే తప్ప.

మేము అందరం కోరేది, నేషనల్ నదులన్నీ అనుసంధానం చేస్తే, వెలుగొండ ప్రాజక్ట్‌కు నీరు వస్తుందని అనుకున్నాము. వెలుగొండ ప్రాజక్ట్ గురించి ఇదివరకు అడిగితే, దానికి క్లియరెన్స్ లేదు, క్లియర్ వాటర్ ఎలొకేషన్ లేదు కాబట్టి చేపట్టడం కష్టమనే అభిప్రాయం వచ్చినపుడు నేషనల్ నదులన్నీ అనుసంధానం చేసి, కావేరి గంగ నదులను కలిపినపుడు కొంత ఎక్స్‌ట్రా నీరు వచ్చి, వెలుగొండకు అవకాశం వస్తుందని ఆశించాము. కాంగ్రెస్ పార్టీ వారు మరిచిపోయారేమో, కనీసం ఆ ప్రస్థావన అయినా చేస్తారని మేము ఎదురు చూసాము.

ఇక్కడ మాకు ఇచ్చిన నివేదిక ప్రకారం కృష్ణా ఎక్సెస్ వాటర్ మాత్రం మీరు వాడుకోవచ్చు, but you cannot use Godavari water అని ఇక్కడ అర్థం అవుతోంది. నేను కాంగ్రెస్ పార్టీలాగ, భారతీయ జనతా పార్టీలాగ నేషనల్ పార్టీకి చెందిన వాడిని కాకపోయినా, మాకు కూడా కొన్ని జాతీయ భావాలు వున్న మాట నిజమే. అయినా లోకల్ అవసరాలకు పనికివచ్చే విధంగా పనిచేయనపుడు ఈ అనుసంధానం మనకు అర్థం కాని విషయమే అవుతుంది. నేను తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను, అనుసంధానం అయినందువల్ల మన రాష్ట్రానికి ఎంత ఎక్కువ వాటర్ వస్తుంది ? మనకు వున్నది ఎక్కడకీ పోదని అంటున్నారు.

కాని అనుసంధానం చేసినందువల్ల మనకు ఎక్కువ నీరు వస్తుందా లేదా ? ఎక్కువ రానపుడు ఎందుకు ఒప్పుకోవాలి ? రెండో విషయం ఏమిటంటే, ఇంకొక ప్రక్క తెలంగాణా అంటున్నారు, రాయలసీమ అంటున్నారు. కోస్తా ప్రాంతాలలో పైన మెట్ట ప్రాంతాలున్నాయి. ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో, గుంటూరు జిల్లాలో కొంత భాగం, నెల్లూరు జిల్లాలో చాలా భాగం నీటి వసతి లేని ప్రాంతాలున్నాయి. ఈ అనుసంధానం వల్ల వాటికి కూడా ఎక్కువ అవకాశం వుంటుందా ? లేకపోతే ఇంతకాలం ఎందువల్ల చేయలేదని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

అయితే ఇది ఒక బృహత్తరమైన పథకం. దీనిపట్ల వేరే విధమైన శంకలు పెట్టుకోకుండా ఒక ప్రక్క వాజ్‌పాయ్ గారు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు సపోర్ట్ చేస్తున్నందువల్ల, ఇది మంచి కార్యక్రమం కాబట్టి దానిని సపోర్ట్ చేస్తూ, చాలా తక్కువగా వర్షపాతం వుండి, వాటర్ లేని ప్రాంతమైన మా ప్రాంతాలకు ముఖ్యంగా వెలుగొండ ప్రాజక్ట్ లాంటి ప్రాజక్ట్‌లకు దీని వల్ల ఏమైనా సదుపాయం జరుగుతుందా లేకపోతే ఎందువల్ల సపోర్ట్ చేయవలసి వస్తోందనే విషయాన్ని గౌరవ మంత్రిగారు స్పష్టం చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి.గోవర్ధన రెడ్డి (మునుగోడు): సర్ ఇది చాలా ఇంపార్టెంట్ సబ్జెక్ట్, చిన్నారెడ్డి గారికి అవకాశం ఇవ్వండి.

చైర్మన్ : ఏది ఇంపార్టెంట్ కాదు ? ఆయన చెప్పకుండానే మీరు చాలా ఇంపార్టెంట్ అని ఎట్లా అనుకుంటున్నారు ? ఇట్లా అయితే, there will be no scope for fruitful discussion.

*డా. జి.చిన్నారెడ్డి (వనపర్తి): అధ్యక్షా, సంవత్సర సంవత్సరానికీ వర్షాలు తగ్గుతూ వస్తున్నాయి, దానివల్ల నదులలో నీరు కూడా తగ్గుతూ వస్తోంది. ఈనాడు మంత్రిగారు ఇచ్చిన నోట్‌లో జాతీయ దీర్ఘకాల ప్రణాళిక ప్రకారంగా దేశంలో వుండే నదులను రెండు భాగాలుగా గుర్తించడం జరిగిందని వారు చెప్పారు. హిమాలయ ప్రాంతం నుంచి వచ్చే నదులు, దాని తరువాత పెనిన్‌సులా నుంచి వచ్చే నదులు. మనకు వచ్చే ఇబ్బందులన్నీ పెనిన్‌సులా నుంచి వచ్చే నదులతోనే వుంది. హిమాలయ ప్రాంతం నుంచి వచ్చే నదుల నుంచి, వర్షాలు పడినా, పడకపోయినా మంచు కరిగి ఆ నదులలోకి నీరు వస్తోంది. ఎవరు మాట్లాడినా, నదుల అనుసంధానం అన్నపుడు గంగా, కావేరి అనే అంటున్నాము.

ఉత్తర భారత దేశంలో వుండే నదులను దక్షిణ భారత దేశంలో వుండే పెనిన్‌సులాతో కలిపే ఆలోచన చేస్తున్నాము. గంగా కావేరి నదులను దస్తూర్ గారు దేశంలో వుండే నదులతో కలిపే ఆలోచన బాగుంటుందని అన్నారు. ఉత్తర భారత దేశంలో వుండే నదులలో నూటికి నూరు శాతం నీటి వినియోగం వుండే నది కావేరి. నూటికి నూరు శాతం సముద్రంలో వృధాగా కలిసే నది బ్రహ్మపుత్ర. అటువంటి బ్రహ్మపుత్ర నది గురించి నోట్‌లో నేను ఎక్కడా చూడలేదు. బ్రహ్మపుత్ర కూడా హిమాలయాలలో పుడుతోంది. అది బంగ్లాదేశ్ బోర్డర్ ద్వారా గంగా నదిలో కలుస్తోంది. గంగానదిలో కలవలడం వల్లనే భారతదేశంలో కాని, అస్సాం వెస్ట్ బెంగాల్‌లో కాని, ఈస్ట్ బెంగాల్‌గా పిలవబడే బంగ్లాదేశ్‌లో కాని, పెద్ద ఎత్తున వరదలు వస్తున్నాయి.

హిమాలయ పర్వతాలలో బ్రహ్మపుత్ర పుట్టడం వల్ల, పుట్టిన చోటనే దానిని మళ్లించడం కష్టమనుకుంటే, ఈ రోజు మనకు న్యూక్లియర్ ఎనర్జీ వుంది. న్యూక్లియర్ ఎనర్జీ ద్వారా హిమాలయాలలో సొరంగం చేసుకుని బ్రహ్మపుత్రను మళ్లించి తీసుకొచ్చే అవకాశం వుంది. నూటికి నూరు శాతం బ్రహ్మపుత్ర నీరు వృధాగా సముద్రం పాలవుతున్నాయి కాబట్టి అటువంటి నదిని వినియోగించుకోడానికి మిగిలిన నదులతో అనుసంధానం చేయడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం వుంది.

ఇక ఆంధ్ర ప్రదేశ్ విషయానికి వస్తే, గోదావరి నదిలో సర్‌ప్లస్ వాటర్ వుంది. దిగువన వుండే కృష్ణాలో మాత్రమే చాలా తక్కువగా వాటర్ వుంది. అందుకనే ఇచ్చంపల్లి నుంచి మనకు గ్రావిటేషన్ ద్వారా గోదావరి నీటిని తీసుకొని వచ్చి, నాగార్జునసాగర్ క్రింద ప్రతిపాదిత టెయిల్ పాండ్ ఏదైతే వుందో, అందులో కనుక వేయగలిగితే, టెయిల్ పాండ్ నుంచి రివర్సబుల్ పంప్‌సెట్స్ ద్వారా, నాగార్జునసాగర్ లోకి 250 నుంచి 300 టి.ఎం.సి.ల వాటర్ పంపడానికి అవకాశం వుంటుంది. దుమ్ముగూడెం నుంచి కాని, పోలవరం నుంచి కాని ఆనకట్ట కట్టి, గ్రావిటేషన్ ద్వారా మీరు ఏదైతే పులిచింతల అంటున్నారో, అటువంటి పులిచింతల ప్రాజక్టను మైలవరం ప్రాంతంలో కట్టుకోగలిగితే, అక్కడకు గోదావరి ఎక్సెస్ వాటర్‌ను మనం మళ్లించి తీసుకురావడానికి అవకాశం వుంటుంది. మన రాష్ట్రంలో గోదావరి నీటిని కృష్ణాతో అనుసంధానం చేయవలసిన అవసరం వుంది.

బ్రహ్మపుత్ర నీటిని మాత్రం సద్వినియోగం చేసుకునే ప్రయత్నం చేయాలి. హరిబాబు గారు ఈ టాస్క్‌ఫోర్స్‌లో మెంబర్‌గా వున్నారు. కాబట్టి వారికి కూడా మనవి చేస్తున్నాను, బ్రహ్మపుత్ర నీటిని మాత్రం దేశంలో వుండే మిగతా నదులతో అనుసంధానం చేయడానికి ప్రయత్నం చేస్తే, కరువు కాటకాలను మన దేశం నుంచి పారద్రోలిన వారం అవుతామని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

* An asterisk before the name indicates confirmation by the Member.

డా. కె.రేవతీపతి (టెక్కలి): అధ్యక్షా, ఈ రోజు గంగా కావేరి నదుల అనుసంధానం గురించి మనం శాసన సభలో చర్చించుకుంటున్నాము. ఈ సువిశాలమైన భారతదేశంలో భౌగోళిక పరిస్థితుల మూలంగా కాని, వర్షాభావ పరిస్థితుల మూలంగా కాని, ప్రాంతీయ అసమానతల మూలంగా కాని కొన్ని ప్రాంతాలు తీవ్రమైన కరువుకు పదేపదే గురయ్యే పరిస్థితి అందరికీ తెలిసిన విషయమే. భారత దేశం మొత్తంలో 1/3 శాతం తీవ్రమైన కరువుకు పదేపదే గురయ్యే పరిస్థితి వుంది. మన ఆంధ్ర రాష్ట్రంలో పరిస్థితి చూసుకుంటే, గత 20 ఏళ్లల్లో 10 ఏళ్లుగా కరువు బారిన పడిన పరిస్థితిని దృష్టిలో వుంచుకుంటే, ఆంధ్ర రాష్ట్రంలో త్రాగునీరు కాని, సాగునీరు కాని, విద్యుత్ కాని, పారిశ్రామిక రంగాలకు కాని ఇప్పటికే సుమారు 2,300 టి.ఎం.సి.ల నీరు అవసరమవుతుంది. 2020 నాటికి 4,000 టి.ఎం.సి.ల నీరు అవసరమవుతుంది. కాబట్టి ఈ విషయాలన్నీ దృష్టిలో వుంచుకుని, అన్ని ప్రాంతాలకూ సమానంగా త్రాగునీరు కాని, సాగునీరు కాని అందించాలంటే, మనకు వున్న ప్రత్యామ్నాయ మార్గాలను ఆలోచించి, వున్న నీటిని సమర్ధవంతంగా ఉపయోగించుకుని, ఆ నీటిని సద్వినియోగం చేసుకోవలసిన అవసరం వుంది. ఈ నదులను అనుసంధానం చేసే ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వం చేస్తోంది కాబట్టి వారిని సపోర్ట్ చేస్తూ, మనకు వున్న హక్కులను పరిరక్షించుకుంటూ, మన రాష్ట్ర ప్రయోజనాలకు ఏ మాత్రం విఘాతం కలుగకుండా రాష్ట్ర ముఖ్యమంత్రిగారు చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

మ.1.20

ఈ సందర్భంలో నేను గౌరవ మంత్రిగారిని ఒక క్లారిఫికేషన్ అడగదలచుకున్నాను. ఈ రోజు తెలంగాణా, రాయలసీమ ప్రాంతాల విషయంలో గౌరవ సభ్యులందరూ కూడా మాట్లాడడం జరిగింది. ఏదైతే ఉత్తరాంధ్ర ప్రాంతం వుందో, అక్కడ వున్న విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలు తీవ్ర కరువు బారిన పడుతున్నాయి కాబట్టి, నదులను అనుసంధానం చేసే కార్యక్రమంలో, ఒరిస్సాలో వున్న మహానదిని విశాఖపట్నంలో వున్న శారదా నదితో అనుసంధానం చేస్తే, ఈ 3 జిల్లాలలో వున్న కరువు ప్రాంతాలే కాకుండా, గంజాం, గజపతినగరం ప్రాంతాలకు కూడా ఉపయోగపడుతుంది కాబట్టి, ఈ అనుసంధానం కార్యక్రమంలో వాటిని కూడా పొందుపరిచారా లేదా, మీరు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

## ( మేడమ్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో వున్నారు )

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : స్పీకర్ మేడమ్, ఎన్.డబ్ల్యు.డి.ఎ.,ప్రతిపాదనల ప్రకారం గోదావరి నుంచి సర్‌ప్లస్ వాటర్ 500 టి.ఎం.సి.లు డైవర్ట్ అయిపోతే, మహానది నుంచి దగ్గర దగ్గరగా 200 టి.ఎం.సి.లు వస్తున్నాయి, అవి మన ప్రాంతానికి ఉపయోగించకుండా తమిళనాడుకు తరలించబడుతున్నాయి. కాబట్టి ఈ ప్రతిపాదన వల్ల మన రాష్ట్రానికి ఏ రకంగానూ మేలు లేదు కాబట్టి ఎన్.డబ్ల్యు.డి.ఎ. ని మేము ఖచ్చితంగా వ్యతిరేకిస్తున్నాము. తరువాత గంగా కావేరి బ్రహ్మపుత్ర నదులను లింకప్ చేయాలని చెబుతున్నారు. అవి వచ్చినా కూడా ఇవే ప్రతిపాదనలు, ఇవే ప్రాజక్ట్‌లు వస్తాయి కాబట్టి, అనుసంధానం వల్ల మన రాష్ట్రానికి ఏ రకంగానైనా మేలు జరిగితే వాటిని సపోర్ట్ చేయవచ్చు, కాని ఈ రాష్ట్రానికి ప్రయోజనం లేనపుడు వాటిని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తోంది. ఇప్పుడే హరిబాబుగారు చెప్పారు, గంగా కావేరి, గోదావరి లింకప్‌లు నాకు తెలియవు కాని, ఇచ్చంపల్లి ప్రాజక్ట్ వుంది, దానికి ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ ఇస్తే మన రాష్ట్రం సుభిక్షంగా వుంటుంది. ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగర లేదు కాబట్టి ఇచ్చంపల్లి ప్రాజక్ట్‌కు కనీసం ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ తెమ్మని చెప్పండి.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, మరొకసారి నదుల అనుసంధానానికి సంబంధించిన ప్రతిపాదనలపైనా, మన ముందున్న అనేక రకాలైన ప్రతిపాదనలపైనా చర్చ జరుగుతోంది. నదుల అనుసంధానానికి సంబంధించి రాష్ట్రాల యొక్క అనుమతులు

కావాలి. అదే విధంగా దేశంలో వున్న అన్ని రాజకీయ పార్టీల యొక్క అనుమతులూ కావాలి. అన్ని రాజకీయ పార్టీలూ, అన్ని రాష్ట్రాలూ నదుల అనుసంధానానికి ఒప్పుకుంటేనే ఇది సాధ్యమవుతుంది. లేకపోతే ఇది సాధ్యమయ్యే అవకాశం లేదు.

ఇక రెండోది, ఎన్.డబ్ల్యు.డి.ఎ. ఇప్పుడు ఏదైతే ప్రతిపాదన చేసిందో, ఆ ప్రతిపాదనను మనం యాక్సెప్ట్ చేయడం లేదు. ఎన్.డబ్ల్యు.డి.ఎ. తయారు చేసిన రిపోర్ట్‌ను పబ్లిష్ చేయడానికి కూడా మేము ఒప్పుకోలేదు.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : పబ్లిష్ చేసారు.

SRI KADIUM SRIHARI: It is not published. It is only the document of NWDA. It is not the document of the Government of India. అది పబ్లిష్ చేయవద్దని మనం అబ్జెక్ట్ చేసాము. ఈనాడు ఎన్.డబ్ల్యు.డి.ఎ.లో ఉత్తర భారత దేశంలోని నదులను, దక్షిణాదిలోని నదులను అనుసంధానం చేయడానికి సంబంధించిన విషయాన్ని చూస్తే, ఉత్తరాదిలో పెరెనియల్ రివర్స్ కాబట్టి అవి దక్షిణాదికి వస్తాయనే ఆలోచనతో ఈ లింకేజ్‌కు ప్రపోజ్ చేయడం జరిగింది. ఈ లింకేజ్‌కు సంబంధించి ప్రధానంగా మన రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకునే విషయంలో ఎక్కడ కూడా కాంప్రమైజ్ అయ్యే అవకాశం లేదు. అందుకనే మనం ఒక టాస్క్‌ఫోర్స్‌ను వేసుకున్నాము. ఆ నివేదిక రాగానే అన్ని పార్టీల ప్రతినిధులు, ఎక్స్‌పర్ట్‌లు, ఇంజనీర్లతో మాట్లాడడం జరుగుతుంది. అందరి అభిప్రాయాలను తీసుకున్న తరువాతనే, అందరినీ కాన్ఫిడెన్స్‌లోకి తీసుకున్న తరువాత, మన రాష్ట్రానికి మనం ప్రతిపాదించిన ప్రతిపాదన ఉపయోగకరంగా వుంటుందని అందరూ ఒప్పుకున్న తరువాతనే మన ప్రతిపాదనను అక్కడ పెడతాము. ఒకవేళ మన ప్రతిపాదనను ఎన్.డబ్ల్యు.డి.ఎ. కాని, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కాని ఒప్పుకోకపోతే మనం దీనిని ఒప్పుకునే ప్రశక్తే లేదు. కాబట్టి దీనిపైన ఇంకా అదనంగా చర్చ చేయవలసిన అవసరం లేదు.

మీ అందరితో మాట్లాడే దీనికి ఒక రూపం ఇస్తాము, అప్పుడు మీ అందరి అభిప్రాయాలనూ తెలియజేసే అవకాశాలు వున్నాయి. అందరమూ రాష్ట్ర ప్రయోజనాలకు కట్టుబడి వున్నాము. ఒకవైపున మనం నదుల అనుసంధానం అనుకుంటున్నాము, కాని ఇక్కడ కాంగ్రెస్ పార్టీ వారు తెలంగాణా, రాయలసీమ, ఆంధ్ర అనే మాటలు అంటున్నారు. నదుల అనుసంధానానికి సంబంధించి నేషనల్ ప్రాస్పెక్టివ్ కావాలి కాని రీజినల్ ప్రాస్పెక్టివ్ కాదు. నేషనల్ ప్రాస్పెక్టివ్‌లో ఆలోచించవలసిన అవసరం వుంది, తొందరపడవలసిన అవసరం లేదు, అందరమూ కలసి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకుందాము.

మన రైతాంగానికి త్రాగునీరు, సాగునీరు అందించే విధంగా మనమందరమూ కలసికట్టుగా వుందామని గౌరవ సభ్యులకు తమద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : మేడమ్, మంత్రిగారు ఒక అస్యూరెన్స్ ఇచ్చారు. మన రాష్ట్ర ప్రయోజనాలకు ఏ మాత్రమూ భంగకరం కాకపోతేనే ముందుకు పోదామని అన్నారు. ఎందుకు మీరు అంత అతిగా స్పందించారు అనేది ప్రజలలో ఒక అనుమానం కలుగుతోంది. ఇక రెండోది, కాంగ్రెస్ పార్టీ గురించి చెబుతూ రాయలసీమ, తెలంగాణా అన్నామని అంటున్నారు. ఇక్కడ రాయలసీమ, తెలంగాణా అనేది కాదు, వాటర్ చాలా ముఖ్యమైనది. ప్రతి గ్రామంలోనూ అన్నదమ్ములైనా సరే నీటి కోసం ఎట్లా పోటీ పడతారనేది అందరికీ తెలుసు. Water is an essential commodity. వాటర్ గురించి ఎవరికుండే సమస్య వారికుంటుంది.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, నదుల అనుసంధానానికి సంబంధించి మేము ఏమీ తొందరపడడం లేదు. కావాలని ఎవరితోనూ సంప్రతించకుండా, ఆలోచించకుండా ముందుకు వెళ్లడం లేదు. అందరితో సంప్రతించి, అన్ని రాజకీయ పార్టీలతో

మాట్లాడి, అందరినీ కాన్ఫిడెన్స్‌లోకి తీసుకున్న తరువాతనే, అందరి అంగీకారం తీసుకున్న తరువాతనే మన ప్రతిపాదనను గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపిస్తాము.

## హోం శాఖామంత్రి స్టేట్‌మెంట్

## రామజన్మభూమి సమస్యపై అనంతపురం మరియు కడప పట్టణాలలోనూ మరియు కర్నూలు నగరంలోను విహెచ్‌పి నిర్వహింపదలచిన బహిరంగ సభలకు అనుమతులను రద్దు చేయడం గురించి

SRI T. DEVENDER GOUD: As a part of campaign on Rama Janmabhoomi issue, VHP unit of Paschimandhra Pranth, proposed to organise public meetings in Anantapur town, Cuddapah town and Kurnool city on 17th, 18th and 19th March 2003 respectively.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : స్టేట్‌మెంట్ తెలుగులో ఇవ్వండి.

మేడమ్ స్పీకర్ : మీరు ఇప్పటికిప్పుడు చెప్పారు కాబట్టి మంత్రిగారు ఇంగ్లీషులో ఇచ్చారు. మీరు ఒక రోజు టైమ్ ఇస్తే, తెలుగులో ఇవ్వడం జరుగుతుంది.

SRI T. DEVENDER GOUD: In Anantapur town, on 12-03-2003, SDPO Anantapur gave permission to VHP to hold meeting on 15-03-2003, SDPO Anantapur cancelled the permission for holding meeting by VHP in view of prevailing sensitive Law and Order situation. On 17-03-2003 at 11.33 am Praveen Togadia, International General Secretary, VHP was taken into preventive custody at Kodikonda Check post vide Cr.No.14/2003 u/s 151 Cr.P.C. of Chilamathur PS. On 17-03-2003 Hon'ble High Court permitted the VHP to hold the meeting at Anantapur between 5.00 pm and 8.30 pm on 17-03-2003 with a specific condition and direction that no nuisance and Law and Order problem should be created in the meeting to be held. At 3.45 pm Praveen Togadia was released on bail. Later, he participated in the public meeting held at Anantapur.

In Cuddapah town, on 10-02-2003, Commissioner, Cuddapah Municipality gave permission to use grounds of Municipal High School by the V.H.P. for conducting public meeting. Later, on 15-03-2003 he rejected the said permission as the proposed public meeting might cause disturbance for the students who are attending SSC examinations and as the prohibitory orders u/s 144 Cr.P.C. were in force in the school on the eve of SSC examination. On 17-03-2003, SDPO, Cuddapah rejected permission to hold meeting by V.H.P. in view of prevailing sensitive law and order situation.

మ.1.30

In Kurnool town, on 8-02-2003, Principal, STBC, Christian Minority College permitted the V.H.P. to utilise grounds for the meeting. On 10-3-2003, SDPO Kurnool gave permission for the meeting of V.H.P. On 11-3-2003, the Principal, STBC cancelled permission for grounds to prevent the untoward incidents and to maintain religious harmony in the city. On 16-3-2003, SDPO Kurnool cancelled permission to hold meeting in view of cancellation of permission to use the ground by the Principal and in view of prevailing sensitive Law and Order situation in Kurnool City.

On 17-3-2003, at 5.30 p.m., 50 persons trespassed into the premises of A.P.Bhavan, New Delhi, broke gate lights, sentry box, window panes, etc., damaged 2 four wheelers, 1 two wheeler and also manhandled the chowkidar. Joint Commissioner and Officer Incharge of A.P.Bhavan preferred a complaint to the SHO, Tilakmarg P.S., who took up investigation vide Cr.No. 120/2003/ U/s 452, 147, 149 IPC & Sec.3 Prevention of Damage to Public Property Act.

MADAM SPEAKER: The House is adjourned to meet again at 8.30 a.m. on Thursday, the 20th March, 2003.

(Then the House adjourned at 1.32 p.m. to meet again at 8.30 a.m. on Thursday, the 20th March, 2003.)